


2లో

## విద్య, పోషకాహారం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

పిల్లల ప్రవర్తనను తల్లిదండ్రులు గమనించాలి : కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్




# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

మంగళవారం 28 అక్టోబర్ 2025 16 పేజీలు


## పారదర్శకంగా మద్యం దుకాణాల

# టెండర్ లక్కీడ్రా



- మైనర్లకు లిక్కర్ విక్రయించవద్దు
- నిబంధనల మేరకు దుకాణాలు నిర్వహించాలి
- ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్
- ఐడీఓసీలో ఎ4 మద్యం దుకాణాల టెండర్ లక్కీడ్రా

2లో

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త : మద్యం దుకాణాల టెండర్ లక్కీ డ్రా పారదర్శకంగా నిర్వహించామని ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ స్పష్టం చేశారు. జిల్లాలో 2025 2027 సంవత్సరం వరకు కొనసాగనున్న మద్యం షాపుల టెండర్ల ఓపెన్ డ్రా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్ హాజరయ్యారు.




## గుట్టలను తోడే"ల్లు"స్తున్నారు

యదేచ్ఛగా అక్రమ మట్టి తరలింపు.. తహశీల్దార్ పర్మిషన్ ఇచ్చారంటూ ప్రగల్భాలు.. ఎలాంటి పర్మిషన్లు ఇవ్వలేదు.. చర్యలు తప్పవు....



2లో

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం గుట్టలను సంరక్షించాలని, ఖనిజ సంపదను కాపాడాలని ఆదేశాలు జారీ చేస్తున్నప్పటికీ వారి ఆదేశాలను బుట్ట దాఖలు చేస్తూ కొందరు అక్రమ మట్టి రవాణా దారులు గుట్టలను తోడే"ల్లు"స్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెద్ద మొత్తంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం లబ్దిదారులను ఎంపిక చేయడంతో అట్టి లబ్దిదారులు ఇండ్ల నిర్మాణాన్ని చేపట్టుకుంటున్నారు.

## లక్షలు పెట్టి కట్టారు..




2లో

## లక్షణంగా వదిలేశారు..

నిరుపయోగంగా మారిన శ్యామ కుంట కూరగాయల మార్కెట్..

ప్రజలకు అందుబాటులో కూరగాయల మార్కెట్ భవనం ఉన్న బైపాస్ రోడ్ లో అమ్మకాలు..

లక్షలు పెట్టి నిర్మించిన భవనాన్ని అందుబాటులోకి తీసుకురావాలని కోరుతున్న ప్రజలు

వేములవాడ టౌన్,ప్రభాతవార్త : రాజుల సొమ్ము రాళ్ళ పాలు అయినట్లుగా వేములవాడ మున్సిపల్ ఆదాయం ప్రజలకు ఉపయోగం లేకుండా పోయింది. మున్సిపల్ నిధుల నుండి లక్షల రూపాయలు ఖర్చు చేసి నిర్మించిన నూతన కూరగాయల భవనం నిరుపయో గంగా మారింది. వేములవాడ పట్టణంలో రైతులు, వ్యాపారులు కూరగాయలు అమ్ముకు నేందుకు వీలుగా అప్పటి ప్రభుత్వం మున్సిపల్ నిధుల నుండి పోలీస్ స్టేషన్ ఎదురుగా బాలికల పాఠశాల పక్కన అధునాతన సౌకర్యాలతో సుమారుగా రూ. 2.90 కోట్లు ఖర్చు చేసి నిర్మించారు.




2లో

అవినీతి నిరోధక శాఖ అధికారిపై వేటుకు సిద్ధం

అంతర్గత విచారణకు ఆదేసించిన ఉన్నత అధికారులు

సహకరించిన అనన్యులపై చర్యలకు ఆదేశాలు

వరంగల్ నగరంలో ఆ అధికారి భాధితులు ఎక్కువే

వరంగల్ క్రైం ప్రభాతవార్త : అవినీతి నిరోధక శాఖ కార్యాలయంలో అవినీతి అధికారుల బాగోతం బయట పడుతుంది. నిఘా వర్గాల విచారణలో బయట పడుతున్న భాధితులు డిజి అంతర్గత విచారణతో సహకరించిన అనన్యులపై వేటుకు రంగం సిద్ధమైనట్లు సమాచారం. అవినీతి నిరోధక శాఖలో పనిచేస్తూనే అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఓ డీఎస్పీ వ్యవహారంపై రాష్ట్రంలో పెను తూఫాన్ సృష్టిస్తుంది. రాష్ట్ర స్థాయి ఉన్నతాది కారులు అవినీతి బాగోతంపై కఠినంగా స్పందించారు.

## పారదర్శకంగా మద్యం దుకాణాల

# టెండర్ లక్కీడ్రా

**మైనర్లకు లిక్కర్ విక్రయించవద్దు**

**నిబంధనల మేరకు దుకాణాలు నిర్వహించాలి**

**ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్**

**ఐడీఓసీలో ఎ4 మద్యం దుకాణాల టెండర్ లక్కీ డ్రా**




**సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త :** మద్యం దుకాణాల టెండర్ లక్కీ డ్రా పారదర్శకంగా నిర్వహించామని ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ స్పష్టం చేశారు. జిల్లాలో 2025 2027 సంవత్సరం వరకు కొనసాగనున్న మద్యం షాపుల టెండర్ల ఓపెన్ డ్రా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 48 దుకాణాలు ఉన్నాయని, వాటిలో గౌడ్లకు9, ఎస్సీలకు5 రిజర్వేషన్ ప్రకారం కేటాయించామని వెల్లడించారు. సెప్టెంబర్ 26వ తేదీన టెండర్ నోటిఫికేషన్, అప్లికేషన్ల స్వీకరణ మొదలుపెట్టామని, దరఖాస్తులు ఈ నెల (అక్టోబర్) 23వ తేదీ వరకు స్వీకరించామని తెలిపారు. మొత్తం దరఖాస్తులు 1381 వచ్చాయని వెల్లడించారు. డిసెంబర్ 01 వ తేదీ నుంచి నూతన లైసెన్సులతో మద్యం దుకాణాలు కొనసాగనున్నాయని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం దుకాణాలు నిర్వహించాలని ఆదేశించారు. షాపులకు సంబంధించిన లైసెన్స్ ఫీజు చెల్లించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ అధికారి రాధాకృష్ణారెడ్డి, ఎక్సైజ్ సీఐలు శ్రీనివాస్, రాజేశ్వర్ రావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గుట్టలను తోడే"ల్లు"స్తున్నారు

**యదేచ్ఛగా అక్రమ మట్టి తరలింపు**

**తహశీల్దార్ పర్మిషన్ ఇచ్చారంటూ ప్రగల్భాలు**

**ఎలాంటి పర్మిషన్లు ఇవ్వలేదు.. చర్యలు తప్పవు....**

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం గుట్టలను సంరక్షించాలని, ఖనిజ సంపదను కాపాడాలని ఆదేశాలు జారీ చేస్తున్నప్పటికీ వారి ఆదేశాలను బుట్ట దాఖలు చేస్తూ కొందరు అక్రమ మట్టి రవాణా దారులు గుట్టలను తోడే"ల్లు"స్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెద్ద మొత్తంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం లబ్ధిదారులను ఎంపిక చేయడంతో అట్టి లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణాన్ని చేపట్టుకుంటున్నారు. ఇట్టి ఇండ్ల నిర్మాణం కోసం పెద్ద మొత్తంలో మొరం కావాల్సి వస్తుంది. దీని ఆసరాగా చేసుకున్న కొందరు అక్రమ దారులు అక్రమంగా గుట్టలను తవ్వుతూ డబ్బులు సంపాదించుకుంటున్నారు. ఈ గుట్టలను ఉదయం, మధ్యాహ్నం, రాత్రి తేడా లేకుండా గుట్టలను త్రవ్వేస్తున్న అధికారులకు మాత్రం పట్టడం లేదు... ఈ గుట్టలను త్రవ్వే క్రమంలో పెద్దపెద్ద టేకు చెట్లు, వృక్షాలు నేలకొరుగుతున్నాయి. ఇంత నష్టం జరుగుతున్నా అవేమీ పట్టనట్లు అధికారుల వ్యవహరిస్తుంటే, మట్టి అక్రమ రవాణా దారులు దర్జాగా పని సాగిస్తున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు సమన్వయంతో వ్యవహరించి కోరుట్ల మండలంలోని గుట్టలను సంరక్షి ంచాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు. తహశీల్దార్ పర్మిషన్ ఇచ్చారంటూ ప్రగల్భాలు..! కోరుట్ల మండలంలోని కల్లూరు గ్రామ శివారులో గల గుట్టను యదేచ్ఛగా తవ్వుతూ అట్టి మట్టిని టిప్పర్ల ద్వారా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఘటనా స్థలానికి వెళ్లి "ప్రభాతవార్త " విలేఖరి ఫోటోలు తీయగా అక్కడే ఉన్న టిప్పర్, జెసిబి డ్రైవర్లు తమకు తహసిల్దారు పర్మిషన్ ఇచ్చాడని అందుకే మేము మట్టిని తరలిస్తున్నారని తెలపడం విస్మయానికి గురిచేస్తుంది. గుట్టలను త్రవ్వేందుకు ఎలాంటి పర్మిషన్లు ఇవ్వలేదు : తహసిల్దార్ కృష్ణ చైతన్య కోరుట్ల మండలంలో గల గుట్టలను తవ్వేందుకు తాము ఎలాంటి పర్మిషన్లు ఇవ్వలేదని తహశీల్దార్ కృష్ణ చైతన్య తెలిపారు. అక్రమంగా గుట్టలను తవ్వడం గానీ, మట్టిని తరలించడం కానీ చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. మండలంలోని కల్లూరు గ్రామ శివారులో గుట్టలు తవ్వుతున్నారన్న సమాచారం మేరకు రెవెన్యూ అధికారులు వెళ్లి టిప్పర్ ను, జెసిబిని సీజ్ చేసినట్లు తెలిపారు. అక్రమ ఇసుక, మట్టి తరలింపులకు పాల్పడే వారిపై ఉక్కు పాదం మోపుతామని హెచ్చరించారు.



## లక్షలు పెట్టి కట్టారు..

# లక్షణంగా వదిలేశారు..

**నిరుపయోగంగా మారిన శ్యామ కుంట కూరగాయల మార్కెట్..**

**ప్రజలకు అందుబాటులో కూరగాయల మార్కెట్ భవనం ఉన్న బైపాస్ రోడ్ లో అమ్మకాలు..**

**లక్షలు పెట్టి నిర్మించిన భవనాన్ని అందుబాటులోకి తీసుకురావాలని కోరుతున్న ప్రజలు**



**వేములవాడ టౌన్,ప్రభాతవార్త :** రాజుల సొమ్ము రాళ్ళ పాలు అయినట్లుగా వేములవాడ మున్సిపల్ ఆదాయం ప్రజలకు ఉపయోగం లేకుండా పోయింది. మున్సిపల్ నిధుల నుండి లక్షల రూపాయలు ఖర్చు చేసి నిర్మించిన నూతన కూరగాయల భవనం నిరుపయోగంగా మారింది. వేములవాడ పట్టణంలో రైతులు, వ్యాపారులు కూరగాయలు అమ్ముకు నేందుకు వీలుగా అప్పటి ప్రభుత్వం మున్సిపల్ నిధుల నుండి పోలీస్ స్టేషన్ ఎదురుగా బాలికల పాఠశాల పక్కన అధునాతన సౌకర్యాలతో సుమారుగా రూ.2.90 కోట్లు ఖర్చు చేసి నిర్మించారు. నిర్మాణం పూర్తి అయిన తర్వాత ఎన్నికలు దగ్గర పడడంతో ఆగమేఘాల మీద అప్పటి ఎమ్మెల్యే రమేష్ బాబు, మంత్రి కేటీఆర్ తో నూతన కూరగాయల మార్కెట్ సముదాయాన్ని ప్రారంభించారు. అయితే నూతన భవనంలోకి వ్యాపారులు రాకపోవడంతో నిరుపయోగంగా మారింది. పలుమార్లు కూరగాయల వ్యాపారులతో మునిసిపల్ అధికారులు చర్చలు జరిపిన రైతులు, కూరగాయల వ్యాపారులు మాత్రం నూతన మార్కెట్లోకి రాలే దు. వ్యాపారులు, రైతులు ఎవరూ ముందుకు రాక పోవడంతో అధికా రులు ఆ విషయాన్ని పక్కన పెట్టారు. కాగా రెండో బైపాస్ రోడ్ పక్కన రైతులు తాత్కాలిక షెడ్లు వేసుకుని కొంత మంది, మరికొంత మంది రోడ్డుపైన కూరగాయల విక్రయిస్తున్నారు. రెండో బైపాస్ రోడ్డులో వేల సంఖ్యలో వాహనాలు రాకపోకలు జరుగుతాయి. రోడ్డుపైన కూరగాయలు అమ్మడంతో వాటిపైన దుమ్ము ధూళి పేరుకుపోయి కూరగాయలు కొని తీసుకుపోయిన వారికి అనారోగ్యాలు కలిగే అవకాశం ఉంది. అలాగే రోడ్డుపై భారీ వాహనాలు, ద్విచక్ర వాహనాలు వెళ్లే క్రమంలో రైతులకు, వ్యాపారులకు, కూరగాయలు కొనేందుకు వచ్చిన వారికి ప్రమాదం జరిగే అవకాశం ఉంది. లక్షలు పెట్టి నిర్మించిన నూతన కూరగాయల భవనం రెండు సంవత్సరాలుగా నిరుపయోగంగా ఉండటంతో భవనం దెబ్బతినే పరిస్థితి ఏర్పడింది. ఎవరు పట్టించుకోక పోవడంతో భవనం చుట్టూ చెత్తాచెదారం పేరుకుపోతుంది. ఇదిలా ఉండగా వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదురుగా కూడా కొందరు కూరగాయల వ్యాపారులు తమ వ్యాపారాన్ని నిర్వహించుకుంటున్నారు. అలాగే కోరుట్ల బస్టాండ్ వద్ద రోడ్డుపైనే కూరగాయలు అమ్ముతున్నారు. ఇటీవల కోరుట్ల బస్టాండ్ వద్ద ఓ వాహనం కూరగాయలు అమ్మేవారిపైకి వచ్చింది. అయితే అప్రమత్తమైన వాహన డ్రైవర్ సడెన్ బ్రేక్ వేయడంతో పెద్ద ప్రమాదం తప్పింది. రోడ్డుపైన కూరగాయలు అమ్మడం వల్ల వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందనీ వాహనదారులు అంటున్నారు. కాగా ప్రస్తుత ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కూరగాయల వ్యాపారుల అభిప్రాయాన్ని తీసుకొని రెండవ బైపాస్ రోడ్డులో దాదాపు 38 లక్షల నిధులతో షెడ్లు ఏర్పాటు చేసేందుకు పనులను ప్రారంభిం చారు. అయితే వేగంగా జరగాల్సిన పనులు ఆలస్యం కావడంతో కూరగా యల వ్యాపారుల సమస్యలు తీరడం లేదు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని మంచి వాతావరణంలో కూరగాయలను అమ్మాల్సి ఉండగా రోడ్డుపైన అమ్ముతున్న కూరగాయలను కొని ప్రజలు అనారో గ్యాల బారిన పడే అవకాశం ఉంది. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పం దించి వెంటనే నిరుపయోగంగా మారిన కూరగాయల మార్కెట్ ను ప్రజలకు ఉపయోగం అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# విద్య,పోషకాహారం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**పిల్లల ప్రవర్తనను తల్లిదండ్రులు నిరంతరం గమనించాలి**

**కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్**

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** నాణ్యమైన విద్య, పోషకాహారం అందించడమే కేంద్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ప్రజలకు పోషకాహారం ప్రాధాన్యతపై మరింత అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కళాభారతిలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణ మాసం ముగింపు వేడుకలు నిర్వహించగా బండి సంజయ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తల్లిదండ్రులు ఆరోగ్యంగా ఉండి పిల్లలు పోషకాహార లోపం బారిన పడకుండా చూసుకోవాలన్నారు. అందుకు తగ్గట్లు తీసుకునే ఆహారంలో మార్పులు చేసుకోవాలన్నారు. బాల్యంలో పోషకాహార లోపం అధిగమిస్తే చిన్నారులు శారీరకంగా మానసికంగా దృఢంగా మారుతారని పేర్కొన్నారు. ఒక్క ఆర్థిక సంవత్సరంలోనే కేంద్రం 21 వేల కోట్లు చిన్నారుల సంక్షేమానికి కేటాయించినట్లు వివరించారు. జిల్లాలో 52,000 మంది లబ్ధి పొందినట్లు పేర్కొన్నారు. చిన్నారుల సంక్షేమం, విద్య, వైద్యానికి జిల్లా కలెక్టర్ అధిక ప్రాధాన్యతనిస్తున్నారని ప్రశంసించారు. నివేదికల ప్రకారం సంబంధిత శాఖ అధికారుల పనితీరుతో రాష్ట్రంలోనే మన జిల్లా ముందువరుసలో ఉందన్నారు. అవగాహన లేకనే అనారోగ్య సమస్యలు వస్తాయని, ప్రతి ఒక్కరూ పోషకాహారం పై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఆధునిక కాలంలో ప్రతి ఒక్కరూ రోజు ఏదో ఒక టాబ్లెట్ వేసుకుంటున్నారని, ఇది తగ్గాలని ఆకాంక్షించారు. అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధికి ఎంపీ ల్యాడ్స్ నిధులు అందిస్తానని ప్రకటించారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం కేంద్ర ప్రభుత్వం నషాముక్తభారత్ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందన్నారు. డ్రగ్స్ గురించి తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. పోషణ మాసోత్సవంలో భాగంగా చేపట్టిన కార్యక్రమాలను అధికారులు వివరించారు. కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శ్రీనివాస్, డిఎంహెచ్ఓ వెంకటరమణ, సిడిపివోలు, ఐసీడీఎస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి నిరోధక శాఖలో అవినీతి

**అవినీతి నిరోధక శాఖ అధికారిపై వేటుకు సిద్ధం.. అంతర్గత విచారణకు ఆదేసించిన ఉన్నత అధికారులు.. సహకరించిన అనన్యులపై చర్యలకు ఆదేశాలు.. వరంగల్ నగరంలో ఆ అధికారి భాధితులు ఎక్కువే**

**వరంగల్ క్రైం ప్రభాతవార్త :** అవినీతి నిరోధక శాఖ కార్యాలయంలో అవినీతి అధికారుల బాగోతం బయట పడుతుంది. నిఘా వర్గాల విచారణలో బయట పడుతున్న భాధితులు డిజి అంతర్గత విచారణతో సహకరించిన అనన్యులపై వేటుకు రంగం సిద్ధమైనట్లు సమాచారం. అవినీతి నిరోధక శాఖలో పనిచేసూనే అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఓ డీఎస్పీ వ్యవహారంపై రాష్ట్రంలో పెను తూఫాన్ సృష్టిస్తుంది. రాష్ట్ర స్థాయి ఉన్నతాది కారులు అవినీతి బాగోతంపై కఠినంగా స్పందించారు. సదరు అధికారికి వరంగల్‌లో డబ్బులు సమర్పించుకున్న బాధితులు ఆధారాలు కూడా ఇవ్వ డంతో ఆ అధికారిపై వేటుపడే అవకాశం ఉందని చర్చనీయంశంగా మారింది.

## అక్రమాలు ఎలా జరిగాయి

ఇటీవల వరంగల్ జిల్లాకు చెందిన ఓ ఎమ్మార్వోపై ఆగస్టులో ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నట్టు ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. ఆ అధికారికి సహకరించిన తనిఖీల్లో కీలక పాత్ర వహించిన డీఎస్పీ స్థాయి అధికారి ఆ తర్వాత వసూళ్లకు తెరలేపారు. అరెస్టయిన ఎమ్మార్వో మొబైల్ ఫోన్లోని కాల్, వాట్సాప్ డేటాను తీసుకుని, ఆ సమాచారం ఆధారంగా ఒక్కొక్కరికి ఫోన్లు చేసి పిలిపించుకున్నారు. అరెస్టు చేసిన ఎమ్మార్వోకు బినామీగా ఉన్నట్లు మా విచారణలో తేలిందని నీపై కూడా కేసులు పెట్టి అరెస్ట్ చేస్తామని బెదిరింపులకు పాల్పడ్డాడు. అందినకాడికి డబ్బు గుంజడం మొదలుపెట్టారు. ఈ దందాలో భాగంగా, ఎమ్మార్వోతో స్నేహం ఉన్న వరంగల్ నగరానికి చెందిన రాజకీయ నాయకులను, రియల్ ఎస్టే ట్ వ్యాపారులను బెదిరించి నగదు డిమాండ్ చేశారు. భయపడిన వ్యాపార వేత్తలు అధికారి పంపిన వ్యక్తులకు లక్షలు సమర్పించుకున్నట్లు సమాచారం.

## భాధితులు ఎక్కువే

ఏసీబీ డీఎస్పీ వేధింపులతో విసిగిపోయిన బాధితులు వరంగల్ నగరంలో ఎక్కువగానే ఉన్నట్లు తెలుస్తుంది. బాధితుల్లో కొందరు వాట్సప్ ద్వారా ఏసీబీ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు చర్చ జరుగుతుంది. ఫిర్యాదు చేసిన బాధితుల నుంచి పూర్తి సమాచారంతో పాటు ఆధారాలను తీసుకున్నట్లు వినికిడి. డీఎస్పీ వసూళ్లకు సహకరించిన ఆ అధికారి బ్యాచ్ మేట్లపై అనన్యులపై కూడా చర్యలు తీసుకోనున్నట్టు సమాచారం. అవినీతి నిరోధక శాఖలో అవినీతి అధికారి బయట పడడం రాష్ట్ర రాజకీయాల్లో ఉద్యోగ విభాగాల్లో సంచలనం సృష్టిస్తోంది. నివేదిక అందిన వెంటనే ఉన్నతాధికారు లు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

# బిసిలేం బిక్షగాళ్లు కాదు... 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిందే

## బిసి జెఏసి జిల్లా చైర్మన్ దాసరి ఉష

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పార్టీ పరంగా ఇస్తామనడానికి బిసిలేం బిక్షగాళ్లు కాదని బిసి జెఏసి జిల్లా చైర్మన్ దాసరి ఉష అన్నారు. జనాభా దామాషా ప్రకారం బిసిలకు 42శాతం రిజర్వేషన్లను రాజ్యాంగ బద్ధంగా ఇవ్వాల్సిందేనని ఆమె డిమాండ్ చేశారు. సోమవారం పెద్దపల్లిలోని ఆర్కె గార్డెన్స్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. రిజర్వేషన్లు అమలయ్యే వరకు పార్టీలకు అతీతంగా జిల్లాలోని బిసిలందరిని కలుపుకపోయి, బిసి రిజర్వేషన్ కోసం పోరాటం చేస్తామన్నారు. జిల్లాలో ఉన్న ప్రతి కుల సంఘానికి ఒక్కరి చొప్పున అందరికి ప్రాతినిధ్యం కల్పించేలా జిల్లా కార్యవర్గంను ఏర్పాటు చేసుకొని బిసిసి రిజర్వేషన్లు కోసం కోట్లాడుతామన్నారు. 136 ఉప కులాలుగా ఉన్న బిసిలకు రాజ్యాంగబద్ధంగా అమలు కోసం త్వరలోనే అన్ని కులసంఘాలు, బిసి సంఘాల నేతలతో సమావేశం ఏర్పాటు చేసి ఎలా ముందుకు పోవాలనే దానిపై కార్యచరణ రూపొందించుకుంటామని తెలిపారు. ఉన్నత విద్యావంతుర్కాలైన తనను గుర్తించి పెద్దపల్లి జిల్లా బిసి చైర్మన్గా అవకాశం కల్పించిన ఆర్.కృష్ణయ్యకి ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. తనపై రాష్ట్ర బిసి జెఏసి నమ్మకంతో పెట్టిన భాద్యతను నేరవేరుస్తానని అన్నారు. అనంతరం ఆమెను పలు బిసి సంఘాలు, కులసంఘాల ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుడ్ల సమ్మయ్య, గాండ్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చంద సతీష్, సర్వాయి పాపన్న మోకు దెబ్బ సక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం శ్రీనివాస్ గౌడ్, జావత్ మైనారిటీ జిల్లా అధ్యక్షులు ఎండి అబ్దుల్ జావిద్, జడ్పిటిసి బంధం రామ్మూర్తి, కౌన్సిలర్ మహంత కష్ణ యాదవ్, మాజీ కౌన్సిలర్ లైసెట్టి బిక్షపతి, జక్కని సంజయ్ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బండ నిఖిల్ కుమార్ యాదవ్, బొల్లం భూమేష్, గాండ్ల సంఘం జిల్లా యూత్ అధ్యక్షులు, బొల్ల బత్తుల భూమయ్య తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘం పెద్దపల్లి జిల్లా కార్యదర్శి, ముదిరాజ్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మల్లికార్జున్ , తిరుపతి పూసల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి,పోసాని శ్రీనివాస్ యాదవ్ యాదవ సంఘం పెద్దపల్లి మున్సిపల్ అధ్యక్షులు, మిట్టపల్లి శ్రీనివాస్ మీసేవ సంఘం మండల అధ్యక్షులు, శ్రీనివాస్ ముదిరాజ్ ముదిరాజ్ నాయకులు, బీరం రవి మున్నూరు కాపు సంఘం ఓదెల మండల ఉపాధ్యక్షులు, పద్మశాలి సంఘం పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు బత్తుల రమేష్, కోమటిపల్లి సదానందం, మెరుగు లింగయ్య, దొడ్డి అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## నషా ముక్త్ భారత్ యాంటీ డ్రగ్స్‌పై అవగాహన

ఓదెల, ప్రభాతవార్త:



ఓదెల మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నషా ముక్త్ భారత్ యాంటీ డ్రగ్స్ అవగాహన కార్యక్రమం"ను ప్రతిష్మాత్మకంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ చకిలం అమరేందర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మత్తు పదార్థాల వల్ల కలిగే శారీరక, మానసిక, సామాజిక దుష్ప్రభావాలను వివరించారు డ్రగ్స్ కు దూరంగా ఉండి, ఆరోగ్య వంతమైన జీవితాన్ని గడపాలని అన్నారుఅలాగే విద్యార్థి కౌన్సిలర్ పైండ్ల శంకర్ విద్యార్థులతో యాంటీ డ్రగ్స్ ప్రతిజ్ఞ చేయించి, సమాజంలో మత్తు రహిత వాతావరణం కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని విద్యార్థులకు తెలిపారు యువత భవిష్యత్తు శోభాయమానంగా ఉండేందుకు ఇటువంటి అవగాహన కార్యక్రమాలు కొనసాగుతాయని ప్రిన్సిపాల్ అమరేందర్ తెలిపారు ఈ కార్యక్రమంలో లెక్చరర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

## పండించడం ఎంత ముఖ్యమో కాపాడడం అంతే ముఖ్యం :ఏవో భాస్కర్

ఓదెల,ప్రభాతవార్త:



తుపాన్ ప్రభావంతో రాబోవు 28,29 తేదీలలో పెద్దపల్లి జిల్లా లో బారి నుండి అతి బారి వర్షాలు కురిసే ప్రమాదం ఉందని ఓదెల మండల వ్యవ సాయ అధికారి బి భాస్కర్ తెలిపారు కావున ఓదెల మండల లోని రైతు సోదరులకు ముఖ్యమైన హెచ్చరికలు ఎట్టి పరిస్థితి లో వరి కోతలు ప్రస్తుతం చేపట్టావద్దు,అట్లాగే ఒక వేళ కోసిన వరి ధాన్యం వుంటే, ప్రస్తుతం బారి వర్షాల దుష్ట్యా కొనుగోలు కేంద్రాలకు తీసుకోని రావద్దని అన్నారుబారి వర్షాల నుండి ధాన్యాన్ని తడవకుండా కాపాడు కోవడానికి ముందుగా పరదాలు మొదలగునవి ప్లాన్ చేసుకోవాలి పంట పండించడం ఎంత ముఖ్యమో పంటను కాపాడుకోవడం కూడా అంతే ముఖ్యమని ఏవో భాస్కర్ తెలిపారు.

## పత్తి, మొక్కజొన్న కొనుగోళ్ల పై సూచనలు

ఏవో భాస్కర్.

ఓదెల, ప్రభాతవార్త:

ఓదెల మండలంలోని రైతు వేదికల్లో మంగళవారం వానకాలం పండించిన పత్తి, మొక్కజొన్న పంటల మద్దతు ధర కి కొనుగోళ్ల పై రైతులకు సలహాలు సూచనల కార్యక్రమం హైదరాబాద్ నుండి వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి ఐఏఎస్ మండలంలోని గుండ్లపల్లె, పోత్కపల్లి, ఓదెల రైతు వేదికల్లో దృశ్య శ్రావణ మాధ్యమం ద్వారా ప్రసారం ఉంటుంది అని మండల వ్యవసాయ అధికారి బి భాస్కర్ ఒక ప్రకటన లో తెలిపారు ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ రైతు సోదరులు అధిక సంఖ్య లో రేపటి కార్యక్రమం లో పాల్గొని పత్తి, మొక్కజొన్న పంటలు మద్దతు ధర కి అమ్ముకోవడానికి సలహాలు సూచనలు తీసుకోవాలని ఏవో భాస్కర్ అన్నారు .

## రీ క్రియేషన్ క్లబ్ నూతన ప్రధాన కార్యదర్శి సీనియర్ జర్నలిస్టుకు సన్మానం

పెద్దపల్లి, ప్రభాతవార్త:




పెద్దపల్లి రీ క్రియేషన్ క్లబ్ నూతన కార్యవర్గంకు ఇటీవల జరిగిన ఎన్నికల్లో ప్రధాన కార్యదర్శిగా విజయం సాధించిన సీనియర్ జర్నలిస్టు కొట్టె సదానందంను తోటి జర్నలిస్టులు ఘనంగా సన్మానించారు. పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గుడ్ల శ్రీనివాస్, జర్నలిస్టులు సన్మానించి అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలను సొంతం చేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొల్లూరి గోపాల్, ఉపాధ్యక్షులు బెజ్జంకి నరేష్, తిర్రి తిరూపతి గౌడ్, కోశాధికారి ఆరెల్లి మల్లేష్, కీర్తి రమేష్, కలెశెట్టి రాజు, కత్తెర్ల తిరుపతి యాదవ్, శిలారపు కిషన్, ఇజ్జగిరి వెంకటేష్, మారుపాకల అంజన్న, నల్లా రపు తిరుపతి, నాగపూరి తిరుపతి గౌడ్, సంతోష్, లచ్చన్న, తిర్రి సుధాకర్ గౌడ్, కళ్యాన్, నగునూరి శ్రీనివాస్, తోట సతీష్, కత్తెరల చందర్, మచ్చార్ల వంశీ,కొయ్యాడ తిరుపతి తదితరులున్నారు.

## వృద్ధాశ్రమానికి 50 కిలోల బియ్యం అందజేత

### -వృద్ధులకు పండ్ల పంపిణీ

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



బిజెపి సీనియర్ నాయకులు మంథనికి చెందిన రేండ్ల సనత్ కుమార్ జన్మదినం సందర్భంగా వీర్లపల్లి గ్రామంలోని ఈశ్వర కృప వృద్ధాశ్రమంకు బిజెపి నాయకులు సోమవారం 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. అనంతరం వృద్ధుల సమక్షంలో జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, వృద్ధులకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మూకిరి రాజు, ఆకుల శశికుమార్, బండి రంజిత్, ఆకుల కుమార్ గౌడ్, ఐలవేని అనిల్ కుమార్, మండ సాయి ప్రణీత్, ఈశ్వర కృప వృద్ధ ఆశ్రమ నిర్వాహకులు మాధవరెడ్డి, వెంకటయ్య గౌడ్, గంట సత్తయ్య తదితరులున్నారు.




## హన్మాజిపేట్‌లో పేకాటరాయుళ్ల అరెస్ట్

### -40 వేల నగదు స్వాధీనం

వేములవాడ టౌన్, ప్రభాతవార్త:



వేములవాడ రూరల్ మండలం హన్మాజిపేట్ గ్రామ శివారులో పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు రూరల్ ఎస్సై వెంకటరాజం తెలిపారు గ్రామానికి చెందిన రామ్ రెడ్డి, రవీందర్, శ్రీనివాస్ మరియు దేవయ్య లు హన్మాజిపేట్ గ్రామ శివారులో పేకాట ఆడుతున్నట్లు సమాచారం రావడంతో అక్కడికి వెళ్లి నలుగురు వ్యక్తుల ను అదుపులో కి తీసుకొని వారి వద్ద నుండి 40, 210/ రూపాయలు మరియు ప్లే కార్డ్స్ స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

హుజురాబాద్ పట్టణంలోని జమ్మికుంట రోడ్ లో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వేముల అక్షయ్ సాయి(18) విద్యార్థి దుర్మరణం పాలయ్యాడు. జమ్మికుంట రోడ్ లోని గెలాక్సీ సూపర్ మార్కెట్ సమీపంలో మున్సిపల్ సిబ్బంది డివైడర్ల వద్ద ట్రాక్టర్లు ఆపి చెట్లకు మట్టి పోస్తుండగా హుజురాబాద్ పట్టణంలోని కాకతీయ కాలనీకి చెందిన వేముల అక్షయ్ సాయి తన స్నేహితుడిని తీసుకొని రావడానికి రంగాపూర్ వెళ్తుండగా మరొక వాహనాన్ని తప్పించబోయి ట్రాక్టర్ ను వెనుక నుండి ఢీకొన్నాడు. తీవ్రంగా గాయపడ్డ అతడిని వెంటనే హుజురాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తీసుకొని రాగా వైద్యులు అప్పటికే అతడు మరణించాడని తెలిపారు. చదువుకునే తన కొడుకు మృతి చెందడంతో సాయి కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. కాగా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుని మృతి

### -ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న లారీ

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :

కోరుట్ల పట్టణంలోని నంది చౌరస్తా ప్రాంతంలో ఆదివారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో పట్టణానికి చెందిన యువకుడు మృతి చెందాడు. వివరాల ప్రకారం పట్టణంలోని బాలాజీ రోడ్డుకు చెందిన దామ మనోజ్ (27) మరో స్నేహితుడితో కలిసి ద్విచక్ర వాహనంపై ఆదివారం 12 గంటల సమయంలో ఇంటికి వెళుతున్నాడు. ఈ క్రమంలో నంది చౌరస్తా వద్ద ద్విచక్ర వాహనాన్ని లారీ వేగంగా వచ్చి ఢీకొనగా మనోజ్ లారీ కిందపడి ప్రాణాలు విడిచాడు. ద్విచక్ర వాహనంపై ఉన్న మరో యువకునికి స్వల్ప గాయాలయ్యాయి. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై చిరంజీవి తెలిపారు.

## పురాతన వెండి నాణాలు లభ్యం

జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి మండలం చీమలపేట గ్రామంలో పురాతన వెండి నాణాలు బయటపడ్డాయి.అదే గ్రామానికి చెందిన తొంటి రవి చేనులో ఖాళీ స్థలాన్ని ధాన్యం కొనుగోలుకు రెండు సంవత్సరాలు లీజుకి ఇవ్వగా అట్టి ఖాళీ స్థలాన్ని కొనుగోలు కేంద్రం కోసం శనివారం రోజున టాక్టర్ తో చదును చేయగా మట్టి పాత్ర పగిలి నాణేలు చెల్లాచెదురయ్యాయి. అక్కడున్నవారు గమనించి తల కొన్ని నాణేలు తీసుకెళ్లారని గ్రామస్తుల సమాచారం. సుమారుగా 50 వరకు నాణేలు లభ్యమైనట్లు గ్రామస్తులు తెలిపారు.పోలీసులకు సమాచారం తెలపడంతో చీమలపేటకు వెళ్లి వివరాలు సేకరించి,సోమవారం రోజున డిప్యూటీ తాసిల్దార్ అనిల్ కుమార్ ఆర్ఐ భవాని ప్రసాద్, పోలీస్ సిబ్బందితో నాణేలు దొరికిన స్థలాన్ని పరిశీలించి,గ్రామస్తుల వద్ద పోలీసు వారు స్వాధీనం చేసుకున్న 10 నాణాలను స్వాధీనం చేసుకున్నామని డిప్యూటీ తాసిల్దార్ అనిల్ కుమార్ తెలిపారు.నాణాల భద్రత దృశ్య మళ్లీ పంచుల సమక్షంలో పంచనామ నిర్వహించి,పోలీసు వారికి స్వాధీనం చేసామని,వాటిని కలెక్టర్ కు నివేదికను పంపిస్తున్నామని కలెక్టర్ ద్వారా ఆర్కియాలజీ డిపార్ట్మెంట్‌కు అప్పగిస్తామని తెలిపారు.వారి వెంట పోలీస్ సిబ్బంది అజీమ్,ఆర్ ఐ భవాని ప్రసాద్,గ్రామస్తులు ఉన్నారు.



# కోరుట్ల పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

## అశోక్ కుమార్ ప్రజలకు సత్వర న్యాయం, విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలి

## మహిళల భద్రతకు ప్రాధాన్యం !!

## నేరాల నియంత్రణకు కఠిన చర్యలు

**కోరుట్ల, ప్రభాతవార్త :**

పట్టణంలోని పోలీస్ స్టేషన్ను వార్షిక తనిఖీల్లో భాగంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సోమవారం తనిఖీ చేశారు. స్టేషన్‌లోని వివిధ విభాగాలు, రికార్డులు, రిజిస్టర్లు, క్రైమ్ రికార్డులు, జనరల్ డైరీ, ఆర్మ్ రూమ్, స్టోర్స్, లాకప్ రూమ్‌లను పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న కేసులను రివ్యూ చేసి, విచారణలో ఉన్న కేసుల పురోగతిపై సమీక్ష జరిపారు. స్టేషన్ పరిధిలోని శాంతిభద్రతల పరిస్థితులు, నేరాల స్థితిగతులపై సవివరంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు మరింత చేరువయ్యేలా పోలీస్ విధులు ఉండాలని, ప్రతి ఫిర్యాదుపై తక్షణం స్పందించి బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. గతంతో పోల్చుకుంటే నేరాల రేటు తగ్గుముఖం పట్టిందని, ప్రజలు పోలీసులపై విశ్వాసం ఉంచి అసాంఘిక కార్యకలాపాలు గమనించిన వెంటనే సమాచారం అందించాలి అని సూచించారు. మహిళల భద్రత, సైబర్ నేరాల నివారణ, మాదక ద్రవ్యాల వ్యసన నిర్మూలన, యువతలో చట్టం పట్ల గౌరవం పెంపొందించేందుకు తీసుకుంటున్న చర్యలను సమీక్షి ంచారు. కేసుల విచారణలో స్పీడ్ ఇన్వెస్టిగేషన్, సాక్ష్యాల సేకరణలో నిష్పక్షపాత దృక్పథం అవసరమని సూచించారు. పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బంది పనితీరు భేషుగ్గా ఉందని అభినందించారు.





రిసెప్షన్ వర్టికల్ నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుళ్లు ను పిటిషన్ మేనేజ్మెంట్లో ఎంట్రీ చేసిన డాటా ను తనిఖీ చేశారు. రిసెప్షన్ ఈస్ట్ గా ప్రతి దరఖాస్తు పై తప్పనిసరిగా పిటిషన్ మేనేజ్మెంట్ లో జనరేట్ చేసినా రిసిప్ట్ ఇవ్వాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో 5ఎ విధానాన్ని పాటిస్తూ పరిశుభ్రంగా ఉండేటట్లు అదేవిధంగా ఫైల్స్, క్రమపద్ధతిలో నిర్దేశిత ప్రదేశాల్లో ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు. సిబ్బంది తో మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ అంతా పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉండాలని సూచించారు. పోలీస్ శాఖ నూతన టెక్నాలజీ అధునాతన టెక్నాలజీ ఉపయోగిస్తున్న దాని గురించి అధికారులకు సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. సిబ్బంది కి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని, ఏమైనా ఉంటే తమ దృష్టి కి తీసుకొని రావాలని సూచించారు. తనిఖీ అనంతరం ఎస్పీ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో మొక్కలు నాటారు. పచ్చదనం, పరిశుభ్రతపై ప్రతి పోలీస్ సిబ్బంది కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ రాములు, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, కోరుట్ల, మెట్ పల్లి సిఐ సురేష్, అనిల్ కుమార్, ఎస్సైలు చిరంజీవి, రామచందర్, శ్రీధర్ రెడ్డి, నవీన్, కిరణ్ కుమార్, రాజు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.






# మేడిపల్లి మండల నూతన ఎంపీడీవోగా అంజు

**మేడిపల్లి, ప్రభాతవార్త :**

మేడిపల్లి మండల నూతన మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి (ఎంపీడీవో) గా అంజుమ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇటీవల జరిగిన గ్రూప్1 పరీక్షలో విజయం సాధించి, ఎంపీడీవోగా నియమితులైన అంజుమ, మేడిపల్లి మండల కార్యాలయంలో అధికారికంగా బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా మేడిపల్లి మండల ఇంచార్జి ఎంపీడీఓ సుష్మ, మండల పంచాయతీ అధికారిణి (ఎంపీఓ) పి. నీరజ ఆధ్వర్యంలో మండల



పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది నూతన ఎంపీడీఓ అంజుమను ఘనంగా సత్కరించారు. నూతన ఎంపీడీఓ అంజుమ మాట్లాడుతూ మండల అభివృద్ధికి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు సమర్థవంతంగా చేరేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ అబ్దుల్ ఖయ్యూమ్, జూనియర్ సహాయకులు బి. మోహన్, కార్యాలయ సిబ్బంది, వివిధ గ్రామ పంచాయతి కార్యదర్శులు పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రాల ప్రారంభం

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :**

మండలంలోని సంగెం, నాగులపేట్, గుమ్లాపూర్, వెంకటాపూర్,



మోహన్ రావు పేట్, చిన్న మెట్పల్లి, మాదాపూర్, ఐలాపూర్, ధర్మారం గ్రామాల్లో ఏర్పాటు చేసిన వారి ధాన్యం కొనుగోలు కేంద్రాలను డిఆర్డిఏ రఘువరన్ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజి రెడ్డిలు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం రైతులు పండించిన ధాన్యానికి మద్దతు ధర ఇస్తూ అండగా నిలుస్తుందని, ధాన్యం పండించిన రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించుకోవాలని కేంద్రాల్లో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం మమత, మాజీ ఎంపీటీసీలు చేపూరి కృష్ణారెడ్డి, పడాల లచ్చయ్య, మాజీ సర్పంచ్ దారిశెట్టి గణేష్, కొక్కెర గంగ మల్లయ్య, బండి తిరుపతి, దాసరి రాజేష్, ఐకెపి సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# ఉమ్మడి మేడిపల్లి ట్రస్మా కార్యవర్గం ఎన్నిక

**భీమారం, ప్రభాతవార్త :**

తెలంగాణ రికాంగనైస్డ్ స్కూల్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ మేడిపల్లి, భీమారం ఉమ్మడి మండలాల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ట్రస్మా అధ్యక్షులుగా దాసరి పరంధామ్, ఉపాధ్యక్షులుగా పల్లికొండ గణేష్, కార్యదర్శిగా ఏడ్వార్డ్ జోయేల్, సంయుక్త కార్యదర్శిగా తోగిటి జగదీశ్వర్, కోశాధికారిగా ఎదులాపురం దయాకర్, కార్యనిర్వాహక సభ్యులుగా కుందారపు మహేందర్, వర్దినేని మల్లహాల్ రావు లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు దాసరి పరంధామ్ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల అభివృద్ధికి, ఉపాధ్యాయుల సంక్షేమానికి, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ఈ నూతన కమిటీ మరింత కృషి చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన అధ్యక్షులు మరియు కార్యవర్గ సభ్యులు అందరికీ ట్రస్మా సభ్యులు అభినందనలు తెలిపారు.



# మున్సిపాలిటీలకు భారీ నిధుల మంజూరుపై పాలాభిషేకం

**కోరుట్ల, ప్రభాతవార్త :**

కోరుట్ల మున్సిపాలిటీకి యుఐడిఎఫ్ పథకంలో భాగంగా రూ.18 కోట్ల 70 లక్షల నిధులు మంజూరు చేయడం పట్ల సోమవారం కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ అధ్యక్షతన అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున కార్గే, కాంగ్రెస్ పార్టీ యువ నేత రాహుల్ గాంధీ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు ల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ కోరుట్ల మున్సిపాలిటీ లోనే 33 వార్డుల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం 18 కోట్ల 70 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగింద,ని ఇట్టి నిధులను వార్డుల అభివృద్ధి కోసం వినియోగించాలని అధికారులను కోరినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎంఏ నయీమ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అన్నం అనిల్, ఎలిశెట్టి భూమారెడ్డి, రిజ్వాన్ పాషా, జిందం లక్ష్మీ మ్నారాయణ, ఆడెపు మధు, బలిజ రాజిరెడ్డి, బద్ది మురళి, ఏఆర్ అక్బర్, లక్ష మ్ణ్, వసీం, నర్సయ్య, లక్ష మ్ణ్, వాసిద్, తెడ్డు విజయ్, రాజు, శ్రీ వెంకటేశ్వర దేవాలయ అధ్యక్షులు ఎతిరాజం నర్సయ్య, కటుకం దివాకర్, అశోక్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# ఎన్ఎంఎంఎస్ స్టడీ మెటీరియల్ పంపిణి

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పైడిమడుగు గ్రామంలో వేముల లక్షీ మ్రపతి, లక్షీ మ్రదేవి మెరిట్ అవార్డు ఫౌండేషన్ కోరుట్ల ఆధ్వర్యంలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం ద్వారా నిర్వహించే నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ (ఎన్ఎంఎంఎస్) కు సంబంధించిన స్టడీ మెటీరియల్ను విద్యార్థులకు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఎన్ఎంఎంఎస్ లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ప్రతి ఒక్కరికి 48 వేల రూపాయల స్కాలర్షిప్ అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి.ఆనంద్, ఎన్ఎంఎంఎస్ పాఠశాల ఇన్చార్జ్ ఎక్కల దేవి బాలాజీ గంగాధర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

అనుమానస్పద స్థితిలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలం లోని మల్కపేట గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. పోలీ సులు తెలిపిన వివరాల ప్రకారం.. సిరిసిల్ల పట్టణం చిన్న బోనాలకు చెందిన గోస్కుల పరుశురాములు (43) స్థానికంగా వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఆదివారం పర్శరాములు కోనరావుపేటలోని అత్తగారింటిలో ఉన్న తన భార్య పిల్లలను చూసేందుకు బైక్ పై వెళ్లాడు. ఈ క్రమంలో అతిగా మద్యం సేవించి తిరిగి చిన్న బోనాలకు వెళుతుండగా మల్కాపేట శివారులో పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడ్డాడు. పోలీసులు అతని స్థితిని చూసి బైక్ ను తీసుకొని మల్కపేటలో సిరిసిల్లకు వెళ్లే బస్సు ఎక్కించగా, మల్కాపేట బస్టాండ్ లో బస్సు దిగి వెళ్ళాడు. గ్రామంలో ఎక్కడ పడితే అక్కడ తిరుగుతూ తూలుకుంటూ వెళ్లడన్నారు . పరశురాములు ఎంతకు ఇంటికి రాకపోయేసరికి పరశురాములు తల్లి గోస్కుల కనకవ్వ మల్కపేటలో ఉండే అల్లుడైన రాజు కలిసి పరశురాములను వెతుకగా సోమవారం ఉదయం 11 గంటల సమయంలో మల్కపేట శివారులో ఉన్న బ్రిడ్జి వద్ద కాలువలో ఎవరో వ్యక్తి పడిపోయాడని అక్కడికి వెళ్లి చూసేసరికి పరుశరాములుగా గుర్తించారు. కాలువ నుండి బయటకు తీసుకొచ్చి చూడగా మృతి చెంది ఉన్నాడు. రాత్రి సమయంలో కల్వర్టు మీద పడుకొని క్రింద నీటిలో పడి ఉండటం వల్ల ఊపిరాడక చనిపోయాడా? లేక మరే ఇతర కారణాలవల్ల అయినా చనిపోయాడా? పరుశరాములు మృతిపై అనుమానాలు ఉన్నాయని, మృతిని తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రశాంత్ రెడ్డి తెలిపారు.మృతునికి భార్య జ్యోతి ఇద్దరు కుమారులు ఉన్నారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## మైనర్ బాలికపై దారుణం

–నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్ష

–బాధితురాలికి రూ.7 లక్షల పరిహారం..

కొడిమ్యాల, ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టు (శీవీదిళీవీ కేసులు)లో సోమవారం నాడు ఒక కీలక తీర్పు వెలువడింది. మైనర్ బాలికపై అత్యాచారం చేసిన నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.10,000 జరిమానా విధిస్తూ, బాధిత బాలికకు రూ.7 లక్షల పరిహారం చెల్లించాలని ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి శ్రీమతి రత్న పద్మావతి తీర్పు ఇచ్చారు. 2023లో కొడిమ్యాల పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ ఘటనలో నిందితుడు కట్కూరి అశోక్ (47) అనే వ్యక్తి మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ ఘటనపై అప్పటి ఇన్స్పెక్టర్లు కృష్ణకుమార్, కిషోర్, రమణమూర్తి గారు కేసు నమోదు చేసి నిందితుడిపై దర్యాప్తు జరిపారు. ప్రాసిక్యూషన్ తరఫున పీపీ రామకృష్ణరావు బలమైన వాదనలు వినిపించడంతో నిందితుడు దోషిగా తేలాడు.తీర్పు వెలువరించిన అనంతరం జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ ఐపీఎస్ మాట్లాడుతూ సమాజంలో మహిళలపై, బాలికలపై దాడులు చేసే వారెవరైనా శిక్ష తప్పించుకోలేరని అన్నారు. ఈ కేసులో కీలక పాత్ర పోషించిన ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్లు, పీపీ రామకృష్ణరావు, సిఎంఎస్ ఎస్ఐ శ్రీకాంత్, కోర్టు కానిస్టేబుల్ కె.వి.సాగర్, సిఎంఎస్ కానిస్టేబుళ్లు శ్రీధర్, కిరణ్‌కుమార్ లను ఎస్పీ అభినందించారు.

## లాటరీ ద్వారా పారదర్శకంగా మద్యం షాపుల కేటాయింపు

### ఖరారు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

లాటరీ పద్దతి ద్వారా పారదర్శకంగా పెద్దపల్లి జిల్లాలో మద్యం షాపులు కేటాయింపు చేయడం జరిగిందని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ తెలిపారు. సోమవారం బంధంపల్లిలోని స్వరూప గార్డెన్స్ లో నిర్వహించిన మద్యం (ఏ4) షాపుల కేటాయింపు ప్రక్రియలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లిస్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ మాట్లాడుతూ,లి జిల్లాలో ఉన్న 74 ఏ4 మద్యం షాపుల్లో ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు గౌడ కులస్థులకు 13 షాపులు, ఎస్సీలకు 8 షాపులు రిజర్వ్ చేసి సదరు షాపులను లాటరీ ద్వారా కేటాయించామని అదనపు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఉన్న 74 ఏ4 మద్యం షాపులకు 1507 దరఖాస్తులు వచ్చాయని, దరఖాస్తుదారుల సమక్షంలో పారదర్శకంగా లాటరీ పద్ధతిన మద్యం షాపుల కేటాయింపు చేశామని అన్నారు.

## పాఠశాలవ్యాన్ కింద పడి బాలుడు మృతి

**రామడుగు ప్రభాతవార్త:** రామడుగు మండల కేంద్రానికి చెందిన మామిడి రాజు దీప ల కుమారుడు సాత్విక్ ( 4) బ్రిలియంట్ స్కూల్ వ్యాన్ కిందపడి సోమవారం చనిపోయారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మామిడి సాత్విక్ బ్రిలియంట్ స్కూల్లోనే చదువుతున్నాడని అదే వ్యాన్ లో ఇంటిదగ్గర దింపి వెళ్లిపోయారని తెలిపారు. పక్క గ్రామమైన శ్రీరాముల పల్లెలో మిగతా పిల్లలను దించి తిరిగి వస్తుండగా బాలుడు ఇంట్లో నుండి బయటికి రాగా అదే వ్యాన్ కిందపడి చనిపోయాడని తెలిపారు. వీరికి ఒక్కడే కొడుకు . దీనిపై రామడుగు ఎస్సై రాజు ను వివరణ కోరగా పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని అన్నారు. ఇప్పటివరకు కూడా ఈ సంఘటనపై ఫిర్యాదు కానట్లు తెలిసింది

## కోనరావుపేట ఎంపీడీఓగా స్నిగ్ధ పదవీ బాధ్యతల స్వీకరణ

ప్రభాత వార్త కోనరావుపేట:



కోనరావుపేట మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎంపీడీఓగా స్నిగ్ధ సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు.ఇప్పటివరకు ఇంచార్జి ఎంపీడీఓగా ఉన్న గూడ శంకర్ రెడ్డి నుంచి ఆమె బాధ్యతలు తీసుకున్నారు. ఎంపీడీఓగా విధుల్లోకి చేరిన స్నిగ్ధకు కార్యాలయ సిబ్బంది సాదర స్వాగతం పలికారు.ఈ సందర్భంగా సిబ్బంది ఆమెకు పుష్పగుచ్ఛం అందజేసి శుభా కాంక్షలు తెలియజేశారు.మండల అభివృద్ధికి, పరిపాలనలో పారదర్శకతకు కృషి చేస్తానని నూతన ఎంపీడీఓ స్నిగ్ధ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఉద్యోగులు, ప్రజల సహకారంతో ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడమే తన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## తూము షట్టర్, గేర్ బాక్స్‌లను ఎత్తుకెళ్లిన దొంగలు

సారంగాపూర్ ప్రభాత వార్త:

మండలం లో ని నాగునూరు గ్రామం లో నాగులకుంట చెరువుకు గల తూము యొక్క షట్టర్, గేర్ బాక్స్, చాలన్, రాడు గుర్తుతెలియని దొంగలు ఎత్తుకెళ్లినట్లు గ్రామానికి చెందిన నరేలి మల్లేశం ఫిర్యాదు చేసినట్లు పోలీస్ అధికారులు తెలిపారు తూము యొక్క గేట్లు ఎత్తడం వలన చెరువులో ఉన్న నీరు, చేపలు అంతా వృధా అయిపోగా అక్కడే చేపల గురించి అమర్చిన సీసీ కెమెరాలు కూడా గుర్తుతెలియని దొంగలు ధ్వంసం చేసినారు అని నాగునూరు గ్రామానికి చెందిన నరేలీ మల్లేశం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గీత తెలిపారు.

## మద్యంమత్తులో దాడి చేసిన కేసులో నిందితుడికి రెండు సంవత్సరల జైలు శిక్ష

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తాటిపల్లి గ్రామానికి చెందిన మారంపెల్లి లక్ష్మణ్ కూలిపని చేసుకుంటూ జీవిస్తున్నాడు 2022 నవంబర్ 13వ తేదీన రాత్రి సమయంలో తాటిపల్లి లో గల బిసి సంఘం భవనానికి వెళ్లి అక్కడ గద్దెమీద కూర్చుని ఉండగా బెరిగిడి ప్రశాంత్ 30 , తాటిపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి మద్యం తాగిన మత్తులో అక్కడికి వచ్చి లక్ష్మణ్ ను తిడుతూ, కుడిచేతితో చెంప మీద కొట్టి, మెడ వంచి, వీపు మీద కొట్టడం బైక్ తో డీ కొట్టి కిందపడేసి గాయపరచడం జరిగినది. బాధితుడు గాయాలతో పోలీస్ స్టేషన్‌కి వచ్చి ఫిర్యాదు చేయగా, జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ లో నిందితుడు బెంగిడి ప్రశాంత్‌పై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి కోర్టులో ప్రవేశపెట్టారు సాక్షులను విచారించిన తరువాత నిందితుని పై నేరం రుజువు కావడం తో అతనికి రెండు సంవత్సరాల జైలు శిక్ష, 4200 రూపాయల జరిమాన విధిస్తూ జూనియర్ సివిల్ జడ్జ్ కమ్ జెఎంఎఫ్సి జగిత్యాల లావణ్య సోమవారం రోజున తీర్పు వెలువరించారు.

## ప్రజలు, పోలీసులు వేరు కారు...

పెద్దపల్లి డిసిపి పుల్ల కరుణాకర్

పెద్దపల్లి, ప్రభాతవార్త:



ప్రజలు, పోలీసులు వేరు కారని, ప్రజల నుంచి వచ్చిన వారే పోలీసులని పెద్దపల్లి డిసిపి పుల్ల కరుణాకర్ అన్నారు. పోలీస్ అమర వీరుల వారోత్సవాల సంద ర్భంగా సోమవారం పెద్దపల్లి అంబేద్కర్ విగ్రహం వద్ద జెండా ఊపి సైకిల్ ర్యాలీ ప్రారంభించారు. పెద్దపల్లి నుండి గోదావరిఖని వన్ టౌన్ వరకు సైకిల్ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా డిసిపి కరుణాకర్ మాట్లాడుతూ 1959 అక్టోబర్ 21న జరిగిన దాడుల్లో పోలీసులు చనిపోవడం జరిగిందని, అప్పటి నుండి పోలీసు అమరవీరులను స్మరిం చుకుంటూ ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. అదేవిధంగా యువతను ఉద్దేశించి మాట్లాడుతూ గాంజా, డ్రగ్స్, మత్తు పదార్థాలకు అల వాటు పడకుండా ఉండాలని, విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దని, సమాజంలో గౌరవ పదమైన పదవుల్లో ఉండి ఆదర్శంగా ఉండాలని పేర్కొన్నారు. ప్రజలు పోలీసులకు వెన్నంటి ఉండి సపోర్ట్ చేయాలని, ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా పోలీసులను సంప్రదించవచ్చని, అత్యవసర సమయంలో 100 డయల్‌కు కాల్ చేస్తే తక్షణమే పోలీసులు అందుబాటులో ఉండి తగిన పరిష్కారం చూపిస్తారని అన్నారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాల భాగంగా కమిషనరేట్ పరిధిలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలతోపాటు సమాజంలో నిత్యం ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలివచ్చిన లయన్స్ క్లబ్, యువతకు పెద్దపల్లి డిసిపి కరుణాకర్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎసిపి గజ్జి కృష్ణ, గోదావరిఖని ఎసిపి మడత రమేష్, సిఐ కొండపాక ప్రవీణ్ కుమార్, ఎస్ఐలు జె.లక్ష్మణరావు, లయన్స్ క్లబ్ నాయకులు కొంకటి శ్రీనివాస్, సీనియర్ న్యాయవాది సంపత్ రావు, బుద్ధి మల్లేష్ పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివి

-చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు

చందుర్తి-ప్రభాతవార్త:



పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివని చందుర్తి సీఐ, వెంకటేశ్వర్లు అన్నారు. చందుర్తి మండల కేంద్రంలో పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా సోమవారం విద్యార్థులతో కలిసి సైకిల్ ర్యాలీ నిర్వహించారు. మండల కేంద్రంలో తెలంగాణ చౌక్ నుండి అంబేద్కర్ విగ్రహం మీదుగా బస్టాండ్ వరకు సైకిల్ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ కోసం విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీస్ అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివన్నారు. వారి త్యాగం సమాజం ఎప్పటికి మారువదన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రమేష్ పోలీస్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివి

-ఎస్ఐ బి శ్రీనివాస్

రుద్రంగి ప్రభాత వార్త:



పోలీస్ అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని రుద్రంగి ఎస్ఐ బి శ్రీనివాస్ అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా పోలీస్ వారి ఆధ్వర్యంలో రుద్రంగి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా నుండి ఇందిరా చౌక్ వరకు విద్యార్థులతో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. శాంతి భద్రతల పరిరక్షణ కోసం విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీస్ అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివాని, వారి త్యాగం సమాజం ఎప్పటికి మారువడాని అన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ ప్రభాకర్, కానిస్టేబుల్ రవి, రజినీకాంత్, సంతు, రామకృష్ణ, మధు, మారుతి, శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు, వ్యాయమ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి పోటీలలో విద్యార్థుల ప్రతిభ

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలలో పాల్గొని పలు బహుమతులను కైవసం చేసుకున్నట్లు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాస్ దీక్షి తులు తెలిపారు ఈ మేరకుమాతా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణ అభియాన్ మాసం లో జిల్లా స్థాయి లో నిర్వహించిన కార్యక్రమాలలో .వ్యాసరచన పోటీ లో చాతర్ల హర్షిత్ కుమార్ 10 వ జిల్లాస్థాయి ద్వితీయ బహుమతి. కాల్వ అభిషేక్ 10వ కిచెన్ గార్డెన్ అనే అంశంపై వక్తృత్వ పోటీలో జిల్లాస్థాయిలో ద్వితీయ స్థానాలు కైవసం చేసుకున్నారు వీరికికేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అదనపు కలెక్టర్ జిల్లా స్థాయి అధికారులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు దీక్షితుల శ్రీనివాసు పాల్గొన్నారు. విద్యార్థులకు జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచినందున మండల విద్యాధికారి పి. మోహన్ పాఠశాల ఉపాధ్యాయులు లక్ష్మణ్ కుమార్ , రాజమోళి, వెంకటేశ్వర్ రావు, గంగాధర్, ఉమాదేవి, ప్రార్థన, అనిత, చంద్రశేఖర్ విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం కోవాలి

**–మెట్‌పల్లి వ్యవసాయ**

**మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్**

మెట్ పల్లి,ప్రభాతవార్త:

ప్రభుత్వ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మెటుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ అన్నారు.మండలంలోని ఆత్మకూర్,ఆత్మనగర్,ఏఎస్ఆర్ తండా,మెట్లచిట్టాపూర్,గ్రామాల్లో ప్రభుత్వ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఐకెపి ఏపీఎం గట్ల అశోక్ తో కలిసి ఏఎంసీ చైర్మన్ కూన గోవర్ధన్ సోమవారం ప్రారంభించారు.ఈసందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ మాట్లాడుతూ..రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కృషి చేస్తుందని,రైతులు దళారులను ఆశ్రయించకుండా,ప్రభుత్వ మద్దతు ధరతో,ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఉపయోగించు కోవాలని పేర్కొన్నారు.అనంతరం ఏపీఎం అశోక్ మాట్లాడుతూ..ప్రభుత్వం ఏ గ్రేడ్ వరి ధాన్యంకు రూ.2389/సాధారణ రకం



ధాన్యంకు రూ.2369/ మద్దతు ధర నిర్ణయించడం జరిగిందని,తేమ శాతం 17 ఉండాలని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలోఆర్ఐ ఉమేష్,సీసీ లు అశోక్,సూరయ్య,టీసీ శ్రీనివాస్, ఏఈఓ భూమేశ్వర్,మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబుద్దిన్ పాషా,వివోఏ లు, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా హెచ్ఎంపై కానిస్టేబుల్ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

**పిఎస్ హెచ్ఎంఏ రాష్ట్ర కార్యదర్శి నర్సయ్య**

**మెట్‌పల్లి అర్బన్,ప్రభాతవార్త :**



వనపర్తి జిల్లా, రేవల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శనివారం ఓ ప్రధానోపాధ్యాయినిపై కానిస్టేబుల్ దాడి చేసిన ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని పిఎస్ హెచ్ ఎం ఏ రాష్ట్ర కార్యదర్శి నర్సయ్య పేర్కొన్నారు.పట్టణంలో సోమవారం విలేకరుల సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి సాతాల నర్సయ్య మాట్లాడుతూ... ప్రభుత్వ ఉద్యోగం సాధించిన ఒక అభ్యర్థి విషయంలో ఆయన చదివిన పాఠశాలలో వివరాలు సేకరించడానికి ప్రత్యేక పోలీసు అధికారి శనివారం పాఠశాలకు వెళ్లారు. పోలీసు అడిగిన వివరాల మేరకు రికార్డులు పరిశీలించగా సదరు అభ్యర్థి రెండో తరగతి వరకే అక్కడ చదివాడని ప్రధానోపాధ్యాయిని తెలిపారు. ఆయన 5వ తరగతి వరకు ఇక్కడే చదివాడని, బోనాఫైడ్ ఇవ్వాలని ఆయన డిమాండు చేశాడు. అందుకు ఆమె నిరాకరించడంతో ఇద్దరి మధ్యన గొడవ ప్రారంభమై, కానిస్టేబుల్ స్టేషన్ కు వెళ్లి మహిళ, పురుష కానిస్టేబుళ్లను పాఠశాలకు తీసుకొచ్చారు. మళ్లీ వారి మధ్య గొడవ జరిగింది. ఈ తరుణంలో కానిస్టేబుల్ మహిళా హెచ్ఎంపై చేయి చేసుకున్నాడు. సామాన్య ప్రజల నుండి రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజలను రక్షి ంచవలసిన పోలీసులే విద్యనేర్పిన గురువుల పైన దాడి చేయడానికి, హేయమైన చర్యాంతిభద్రతలు కాపాడే పోలీసులే రికార్డులో లేని సర్టిఫికెట్ ఇవ్వనందుకు ఒక మహిళా హెడ్మాస్టర్ పైన అన్యాయంగా, దాడి చేయడాన్ని రాష్ట్ర ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల అసోసియేషన్ తీవ్రంగా ఖండిస్తుంది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఉన్నతాధికారులను కోరారు. తెలంగాణ పోలీస్ ఉన్నత అధికారులు, ప్రభుత్వ ఉపాధ్యాయులపై దాడిచేసిన పోలీస్ ను ఉద్యోగం నుండి శాశ్వతంగా తొలగించాలని డిమాండ్ చేశారు.

# దళితుల ఆత్మగౌరవ నిరసన ప్రదర్శనను విజయవంతం చేయండి

**-జస్టిస్ బి.ఆర్. గవాయిపై దాడి అంటే**

**రాజ్యాంగంపై జరిగినట్టే : చెట్టుపెల్లి లక్ష్మణ్**

**మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త :**

నవంబర్, 1 హైదరాబాద్ నడిబొడ్డున నిర్వహించే దళితుల ఆత్మగౌరవ నిరసన ప్రదర్శన ను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపెల్లి లక్ష్మణ్ మాదిగ అన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సోమవారం మెట్టుపల్లి పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో లక్ష్మణ్ మాట్లాడుతూ...ఆత్మగౌరవం,కంటే తమకు ఏది ముఖ్యం కాదని, దళిత జాతి ఆత్మ గౌరవానికి ఆటంకం కలిగితే ఎంతటి పోరాటానికైనా సిద్ధమని లక్ష్మణ్ స్పష్టం చేశారు. ఆత్మగౌరవ విషయంలో రాజీ పడటమంటే ప్రాణం లేని నిర్జీవంతో సమాన మని ఆయన అన్నారు.. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్. గవాయి పై జరిగిన దాడి దేశంలోని యావత్ దళిత సమాజం పై జరిగిన దాడిగా పరిగణిస్తున్నామని, ఇది దేశ ప్రజాస్వామిక విలువలపై, రాజ్యాంగ, స్ఫూర్తిపై దాడి జరిగినట్లేనని లక్ష్మణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. జస్టిస్ గవాయి పై జరిగిన దాడిని నిరసిస్తూ నవంబర్ 1న హైదరాబాద్ లో నిర్వహించే దళితుల ఆత్మగౌరవ మహా నిరసన ప్రదర్శనను దళిత ప్రజా ప్రతినిధులు, మేధావులు, ఉద్యోగులు అంబేద్కర్ వారసులు, మహిళ ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు, యావత్ దళితులందరూ, అధిక



సంఖ్యలో పాల్గొని ఆటు నిరసన ప్రదర్శనను చరిత్రలో నిలిచిపోయేలా విజయవంతం చేయాలని లక్ష్మణ్ పిలుపు నిచ్చారు. కోర్టులో విచారణ జరుగు తున్నప్పుడు చీఫ్ జస్టిస్ బి.ఆర్ గవాయి పై రాకేష్ కిషోర్ అనే అతను ఒక అడ్వకేట్ అయి ఉండి బూటును విసిరేశాడని ఇది ఎంత బాధాకరమైన విషయమని ఆవేదన వ్యక్తం చేశారు. రాకేష్ కిషోర్ అడ్వకేట్ వృత్తిని బార్ కౌన్సిల్, బార్ అసోసియేషన్ వారు వేను వెంటనే రద్దు చేయాలని, డిమాండ్ చేశారు. అలాగే అతనిపై చట్ట పరమైన కేసు లను నమోదు చేసి కఠినంగా శిక్షి ంచాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మణ్ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, నాయకులు దయ్యాల హనుమంతు, ములుగు రామచంద్రం, రాజేందర్, ఎర్రవెల్లి మోహన్, శ్రీరామ్ దామోదర్, సంతోష్ మోహన్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# కళాశాలకు విద్యార్థులను పంపండి

**-ప్రిన్సిపల్ సంపత్**

**ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :**

ఇబ్రహీంపట్నం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులను ప్రతిరోజు కళాశాలకు పంపాల్సిందిగా కోరుతూ సోమవారం జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సంపత్ గ్రామాలలో పర్యటించి కళాశాలకు గైరాజార్ అవుతున్న విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు. అధ్యాపకులు కళాశాలకు గైహాజరవుతున్న విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి వారి హాజరు శాతాన్ని, యూనిట్ టెస్టులలో సాధించిన మార్కులను వివరించి ప్రతిరోజు కళాశాలకు తమ పిల్లలను



పంపించవలసిందిగా కోరారు. 75 శాతం కంటే తక్కువగా హాజరు శాతం ఉంటే వార్షిక పరీక్షల ఫీజు చెల్లించుటకు, ప్రభుత్వం అందించే స్కాలర్షిప్ కు అర్హత సాధించడం చాలా కష్టం అని కళాశాల ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. తెలంగాణ గాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారము బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ అధికారులు అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఎఫ్ఆర్ఎస్( ఫేస్ రికగ్నైజేషన్ అటెండెన్స్ సిస్టం) అందుబాటులోకి తీసుకొచ్చారు. కాబట్టి కళాశాల విద్యా ర్థుల హాజరు శాతం మొత్తం కూడా ఎలక్ట్రానిక్ మోడ్ లో రికార్డ్ చేయబడి ఉంటుందని, కావున ప్రతి విద్యార్థి సక్రమంగా కళాశాలకు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులకు అధ్యాపకులు కోరారు.

# మెట్‌పల్లి వార్త



## మెట్‌పల్లి ఎంపీడీఓగా సురేష్

మెట్ పల్లి,ప్రభాతవార్త:



మెట్‌పల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా(ఎంపీడీఓ) మోత్కూరి సురేష్ సోమవారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు.కాగా ఇటీవల గ్రూప్1 ద్వారా నూతన ఎంపిడీలకు మంత్రి సీతక్క నియామక పత్రాలు అం దచేయగా..మెటుపల్లి ఎంపిడిఓగా సురేష్ బాధ్యతలు చేపట్టారు.ఈసందర్భంగా మండల పరిషత్ సిబ్బంది నూతన ఎంపిడిఒకు పూల బొకే తో స్వాగతం పలికి,శాలువాతో సత్కరించారు.

## తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ఏకగ్రీవం

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :




సభ్యత్వ కాంపెయిన్ ప్రధాన కార్యదర్శి బంటు సత్యస్వామి ఆధ్వర్యంలో సీనియర్ టీచర్ ఫెడరేషన్ నాయకులు సంగనభట్ల రవీం దర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల గోవర్ధన్, జిల్లా కార్య దర్శిపొట్ట రాజ నర్సయ్యలు ఇబ్రహీంపట్నం మండల కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా దాకూరి రవి స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్, ప్రధాన కార్యదర్శిగా బంటు సత్యస్వామి జెడ్పిహెచ్ఎస్ వేములకుర్తి, ఉపాధ్యక్షులుగా భూక్య రాజేందర్ ఎస్ ఏ మ్యాథ్ వేములకుర్తి, మహిళా ఉపాధ్యక్షురాలుగా కే గౌతమి ఎంపియుపిఎస్ ఫకీర్ కొండాపూర్, కార్యదర్శులుగా జి పవన్ కళ్యాణ్, ఎంపియుపిఎస్ బర్దిపూర్, టీ మోనిక ఎంపీపీ ఎస్ వేములకుర్తి, అంబటి శంకర్ జెడ్పిహెచ్ఎస్ గోదూర్, అంగరి హర్షశ్రీ ఎస్జిటి ఎంపీపీ ఎస్ వేములకుర్తి, ఆడిట్ కమిటీ కన్వీనర్ గా మిట్టపెల్లి ప్రసాద్ ఎంపియుపిఎస్ ఫకీర్ కొండాపూర్, కే మానస ఎంపిపిఎస్ వేములకుర్తి ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి గోవర్ధన్, పరిశీలకులు పొట్ట రాజ నరసయ్య ముఖ్యఅతిథి టిపిటిఎఫ్ సీనియర్ ఆర్గనైజర్ సంఘన భట్ల రవీందర్ రిటైర్డ్ గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ప్రకటించారు. గోవర్ధన్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న ఐదు డిఎలు, పిఆర్సి తక్షణమే విడుదల చేయాలని కోరారు. సంగనభట్ల రవీందర్ మాట్లాడుతూ పదవి విరమణ పొందిన ఉద్యోగుల ఉపాధ్యాయుల గ్రాచుటీ జిపిఎఫ్ ఎర్నేడ్ లీవ్ బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.

## మల్లాపూర్ ఎంపీడీవోగా శ్రీకాంత్

మల్లాపూర్,ప్రభాతవార్త:



మల్లాపూర్ నూతన ఎంపీడీవోగా అలల శ్రీకాంత్ సోమవారం బాధ్యతలు మండల పరిషత్ కార్యా లయంలో బాధ్యతలు స్వీకరించారు.ప్రభుత్వం నిర్వహించిన గ్రూప్1ద్వారా ఎంపికైన శ్రీకాంత్ శిక్షణ అనంతరం మల్లాపూర్ ఎంపీడీఓగా బాధ్యతలు చేపట్టారు. ప్రజలు తమ సమస్యలు నా దృష్టికి తీసుకురావాలని నావంతుగా ప్రజలకు సేవ చేస్తానని ఆయన అన్నారు.

## ఇబ్రహీంపట్నం ఎంపీడీవోగా గణేష్

ఇబ్రహీంపట్నం, ప్రభాత వార్త :



ఇబ్రహీంపట్నం ఎంపీడీవోగా చిప్ప గణేష్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. మండల పరిషత్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరిం చారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ ప్రజలు ఏదైనా సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకు రావాలని, వీలైనంత మటుకు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలు పరిష్కరిస్తారని అన్నారు.

# సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలి

*తంగళ్లపల్లి,(ప్రభాతవార్త.*

.సీజనల్ వ్యాధులపై ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే వారికి అవగాహన కల్పించాలని ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ సూచించారు.తంగళ్లపల్లి మండలం లోని నేరెళ్ల పీహెచ్ సీ ని ఇంచార్జి కలెక్టర్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా వైద్యులు, సిబ్బంది హాజరు రిజిస్టర్, రక్త పరీక్షలు చేసే ల్యాబ్, మందుల గది, ఇతర గదులు, ఆవరణ పరిశీలించారు. వ్యాక్సిన్లు, మందుల నిలువపై ఆరా తీశారు. ఎలాంటి సమాచారం లేకుండా విధులకు గైర్హాజరైన ఫార్మసిస్ట్, సూపర్వైజర్ కు షోకాజ్ నోటీసులు ఇవ్వాలని జిల్లా వైద్యాధికారిని ఆదేశించారు.రోజు ఆసుపత్రికి ఎందరు రోగులు వస్తున్నారని, ఎందరు గర్భిణులు వైద్య సేవలు పొందుతున్నారని ఆరా తీశారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ మాట్లాడారు. వైద్యులు, సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండాలని, మెరుగైన వైద్య



సేవలు అందించాలని సూచించారు. ప్రభుత్వ వైద్య సేవలపై అందరికీ అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. సీజనల్ వ్యాధులు, పరిసరాల పరిశుభ్రతపై వివరించాలని తెలిపారు. గర్భిణులకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు.ఇక్కడ నేరెళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# ప్యాక్స్ అక్రమాలపై జిల్లా అధికారికి ఫిర్యాదు

*ఇల్లంతకుంట, ప్రభాతవార్త*



ఇల్లంతకుంట సహకార సంఘములో జరిగిన అక్రమాలపై విచారణ జరపాలని జిల్లా సహకార అధికారికి పాలక వర్గ సభ్యులు సోమవారం ఫిర్యాదు చేశారు. ఖరీఫ్ 2021 సీజన్ నుండి ఖరీఫ్ 2024 వరకు జరిగిన వరుస ఎనిమిది సీజన్లలో సహకార సంఘానికి దాదాపు 95 లక్షల కోత విధించిదని ఆరోపించారు.కొనుగోలు కేంద్రాల నిర్వహణలో అవకతవకలు జరిగాయని పేర్కొన్నారు.లక్షల రూపాయలు స్వాహా చేసి రైతులను ముంచిన వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.దీనిపై సత్వరమే విచారణ చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా ఫిర్యాదులో పేర్కొన్నారు.గతములో కూడా జిల్లా అధికారికి ఫిర్యాదు చేసిన ఫలితం లేదన్నారు.అంతే కాకుండా సంఘములో పని చేస్తున్న ఉద్యోగుల బదిలీలు జరిగిన ఇప్పటి వరకు రిలీవ్ కాక పోవడం వెనుక మతలబు ఏమిటో తెలియదని ఆరోపించారు.దీనిపై వెంటనే స్పందించిన జిల్లా సహకార అధికారి పూర్తిస్థాయిలో విచారణ చేసి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారని సభ్యులు సూచించారు.ఈ కార్యక్రమంలో సంఘ పాలకవర్గ సభ్యులు చల్ల నవీన్ రెడ్డి,గన్నెరం వసంత నర్సయ్య,మాజీ పాలకవర్గ సభ్యులు నాయని నవీన్ కుమార్ పాల్గొన్నారు.

# పోలీసు అమరులు చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరు స్మరించుకోవాలి

*సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్తపోలీస్*

అమరుల త్యాగాలను ప్రతి ఒక్కరు స్మరించికోవాలని జిల్లా అదనపు ఎస్పీ చంద్రయ్య పిలుపునిచ్చారు.జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా సోమవారం సాయంత్రం పట్టణ పరిధిలోని అంబేద్కర్ చౌరస్తా నుండి బతుకమ్మ ఘాట్ వరకు సైకిల్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ చంద్రయ్య మాట్లాడుతూవిధి నిర్వహణలో ప్రాణాలను అర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని, సమాజంలో శాంతి భద్రతల స్థాపనకు పోలీసులు చేస్తున్న కృషి గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. అలాగే పోలీస్ శాఖ, ప్రజల మధ్య సత్సంబంధాలను బలోపేతం



చేయడంలో ఇలాంటి అవగాహన కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. సైకిల్ ర్యాలీలో పోలీస్ అధికారులు, సిబ్బంది, యువత, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్లు కృష్ణ, మొగిలి, శ్రీనివాస్, వీరప్రసాద్, వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, మధుకర్,ఆర్.ఐలు మధుకర్, రమేష్ ,యాదగిరి,ఎస్.ఐలు, ఆర్.ఎస్.ఐలు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు, యువత తదితరులు పాల్గొన్నారు.

# మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం ఇవ్వాలి

*.తంగళ్లపల్లి,(ప్రభాతవార్త.*



.విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం ఇవ్వాలని ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ ఆదేశించారు. తంగళ్లపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం(కేజీబీవీ)ను ఇంచార్జి కలెక్టర్ సోమవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ముందుగా స్టోర్ రూమ్ లో ఆహార సామగ్రి, కోడి గుడ్లు, కూరగాయలు పరిశీలించారు. కోడి గుడ్లపై స్టాంప్ ఉండేలా చూసుకోవాలని ఇంచార్జి కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులతోపాటు కింద కూర్చుని మెనూ ప్రకారం చికెన్, మటన్, కోడి గుడ్లు ఇస్తున్నారా అని ఆరా తీశారు. పోషకాహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని వివరించారు. పర్యావరణ, భవిష్యత్ ప్రణాళికలు, అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా విద్యాలయం ఆవరణలో 9 వ తరగతి విద్యార్థులకు బయో సైన్సులోని ఫోటో సింథసిస్ పై వివరించారు. విద్యార్థులందరూ చదువు పై శ్రద్ధ పెట్టాలని, ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని పేర్కొన్నారు. తాము అనుకున్న ఉద్యోగాలు, ఉన్నత స్థానాలకు ఎదగాలని పిలుపు ఇచ్చారు. ఆర్థికంగా స్థిరపడాలని ఆకాంక్షి ంచారు.విద్యాలయం ఆవరణ నిత్యం పరిశుభ్రంగా ఉండాలని, ఏమైనా ఇబ్బందులు ఉంటే దృష్టికి తీసుకురావాలని సూచించారు.విద్యాలయంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. ఆయా సమస్యలను పరిష్కరించాలని డీఈవోను ఇంచార్జి కలెక్టర్ ఆదేశించారు.సందర్భనలో కేజీబీవీ ఎస్ఓ శ్యామల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రామచంద్రపూర్ లో దొంగల బీభత్సం

*తంగళ్లపల్లి,(ప్రభాతవార్త..*



తంగళ్లపల్లి మండలం రామచంద్రపూర్ గ్రామంలో దొంగలు బీభత్సం సృష్టించారు.సిరిసిల్ల సిద్దిపేట వెళ్లే ప్రధాన రహదారి పక్కన గల ఇట్టిరెడ్డి రాజిరెడ్డి ఇంట్లో 40 గ్రాముల బంగారం,నగదు ఎత్తుకెళ్లినట్లు సమాచారం.ఇంట్లో ఎవరు లేని సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది.సంఘటన స్థలానికి ఎస్సై ఉపేంద్ర చారి చేరుకొని పరిశీలించారు.దొంగల ఆచూకీ కోసం చుట్టుపక్కల ఉన్న సీసీ కెమెరాలు పోలీసులు పరిశీలిస్తున్నారు..

# పాడి పశువుల పెంపకములో జాగ్రత్త వహించాలి

*ఇల్లంతకుంట, ప్రభాతవార్త*



పాడి పశువుల పెంపకములో రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా పశు వైద్య అధికారి రవీందర్ రెడ్డి సూచించారు.మండల కేంద్రముతో పాటు ఆయా గ్రామాల్లో సోమవారం ఏర్పాటు చేసిన పశు వైద్య శిబిరములో ఆయన పాల్గొన్నారు.పశువులకు గాలికుంటూ,జబ్బవాపు లాంటి వ్యాధులు సంభవించినప్పుడు వెంటనే చికిత్స చేయించాలని తెలిపారు.వ్యవసాయముతో పాటు పాడి పశువుల పెంపకం చాలా లాభదాయకమన్నారు. పాల ఉత్పత్తి వల్ల రైతుకు రోజు ఆదాయం లభిస్తుందన్నారు.రోజు రోజుకు పశువుల పెంపకం తగ్గిపోతుందని,పెంపకం వల్ల అనేక లాభాలు ఉంటాయని సూచించారు.ఈ కార్యక్రమంలో వైద్యులు పూర్ణ చంద్రిక, ఇందిర,సిబ్బంది జంగిటి రమేష్,రైతులు పాల్గొన్నారు.

# రైతులు అప్రమత్తంగా ఉండాలి

*ఇల్లంతకుంట, ప్రభాతవార్త*

మొంతా తుఫాన్ ప్రభావం ఉన్న దృష్ట్యా రైతులు మూడు రోజుల పాటు వరి కోతలు నిలిపి వేయాలని స్థానిక తహసీల్దార్ ఫారూక్ సూచించారు.సోమవారం కలెక్టర్ మరియు అడిషనల్ కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన టెలి కాన్ఫరెన్స్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.జిల్లా అధికారుల ఆదేశాల మేరకు రైతులు అధికారుల సూచనలు, సలహాలు పాటించాలని సూచించారు.తొందర పడి వరి కోతలు చేపడితే ధాన్యం ఆరబోయడం కష్టమని పేర్కొన్నారు.తుఫాన్ ప్రభావం తెలంగాణ పై ఉందని రాజన్న సిరిసిల్ల జిల్లాలో వర్షాలు పడే అవకాశం ఉందన్నారు.టెలి కాన్ఫరెన్స్ లో మండల వ్యవసాయ అధికారి సురేష్ రెడ్డి,వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

# నేత్రదానంతో ఇద్దరు అంధులకు వెలుగులు ప్రసాదించవచ్చు..

**సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి**

నేత్రదానంతో ఇద్దరు అంధులకు వెలుగులు ప్రసాదించవచ్చని సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి అన్నారు. గాంధీ నగర్ ఎండి2 క్వార్టర్లో నివసించే కాకి సీతారత్నం (77) మరణించగా కుటుంబ సభ్యులు సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేత్రదానం చేశారు. సోమవారం సీతారత్నం సంస్మరణ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి మృతురాలి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. బంధు మిత్రులకు నేత్ర, అవయవ, శరీర దానాలపై అవగాహన కల్పించారు. అనంతరం నేత్ర దాత కుటుంబ సభ్యులు భర్త సత్యనారాయణ, కొడుకు రాంబాబు, కూతుర్లు వెంకటలక్ష్మి , సుజాత అభినందన జ్ఞాపిక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కమాన్పూర్ క్లెన్స్ క్లబ్ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, గంధం సాంబ శివ నాయుడు, సదాశయ ఫౌండేషన్ కోశాధికారి చంద్రప్రకాష్, బాధ్యులు రాజ మహేందర్ రెడ్డి, ముఖ్య సలహాదారులు నూక రమేష్, కార్యదర్శి భీష్మాచారి, ప్రచార కార్యదర్శి కే.ఎస్.వాసు,




సలహాదారులు లగిశెట్టి చంద్రమౌళి, మారెల్లి రాజిరెడ్డి, పెద్దపెల్లి జిల్లా మహిళా అధ్యక్షురాలు వెల్లి కవిత, కాలనీ పట్టణ అధ్యక్షులు అనంతరాములు కమాన్పూర్ క్లెన్స్ క్లబ్ కార్యదర్శి నల్లవెల్లి శంకర్, కోశాధికారి డాక్టర్ విజయకుమార్, అభినందించారు. సీతారత్నం అకాల మరణం పట్ల ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

# ప్రజావాణి అర్జీలను వెంటనే పరిష్కరించాలి

### -అర్జీదారుల సమస్యలపై వినతులు స్వీకరించిన జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బి.ఎస్ లత

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

ప్రజావాణి అర్జీలపై సమగ్ర విచారణ జరిపి సమస్యలను పరిష్కరించాలని అధికారులను జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్ లత అదేశించారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను ఆర్డీఓలతో తో కలిసి అదనపు కలెక్టర్ బి.ఎస్ లత స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు ప్రాంతాలనుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా



నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 32 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల, మెట్ పల్లి, కోరుట్ల ఆర్డీఓలు మధు సూధన్, శ్రీనివాస్,జీవాకర్ రెడ్డి , శిక్షణ డిప్యూటీ కలెక్టర్ కన్నం హరిణి,వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు

### -పల్లె దావఖానాలను సద్వినియోగం చేసుకోవాలి

### -ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



పల్లె దావఖానాలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లాసారంగాపూర్ మండలానికి చెందిన 12 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన 2 లక్షల 46వేల రూపాయల విలువగల చెక్కులను జగిత్యాల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సోమవారం జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ పంపిణీ చేశారు.ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలోనే అత్యధికంగా జగిత్యాల నియోజకవర్గానికి 14 పల్లె దవాఖాన లు మంజూరు అయ్యాయని పేర్కొన్నారుమెడికల్ కాలేజీకి గత ప్రభుత్వం లోని పాత బకాయిలు 20 కోట్లు మంజూరు చేయటం జరిగింది అన్నారు జగిత్యాల కు 203 కోట్ల తో నూతన ఆసుపత్రి మంజూరు చేయటం జరిగింది అన్నారు.ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ప్రభుత్వం కృషి చేస్తుంది అన్నారు.ప్రజలు పల్లె దవాఖాన సేవలు ఉపయోగించుకోవాలి అన్నారు.రోగం వచ్చాక చికిత్స కన్నా రాకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది అన్నారు ముఖ్యమంత్రి తో కలిసి జగిత్యాల అభివృద్ధికి పని చేస్తున్న అన్నారు.అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం అన్నారు.ఉచిత బస్,ఉచిత కరెంట్,సన్న బియ్యం రైతు భరోసా రుణ మాఫీ ఇలా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు.సీఎం సహాయ నిధి చెక్కులుతెలంగాణ రాష్ట్రంలో ప్రతి నెల 1000 కోట్లు ఖర్చు చేస్తున్నాం అన్నారు.ఈ కార్యక్రమంలో కే డి సి సి జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రామచందర్ రావు మాజీ జడ్పీటీసీ మనోహర్ రెడ్డి గుర్రాల రాజేందర్ రెడ్డిమాజీ వైస్ ఎంపీపీ సొల్లు సురేందర్ పాక్స్ చైర్మన్ నరసింహా రెడ్డి మండల నాయకులు డిల్లీ రామారావు రవీందర్ రావు శేఖర్ గౌడ్ నారాయణ రావు మద్దెల ఆనంద్ ఆకుల తిరుపతి తిరుపతి మల్లేశం సంతోష్ మల్లేష్ మ్యకల శేఖర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి జగిత్యాల అభివృద్ధి కి కృషి చేస్తా

### -జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**సారంగాపూర్ ప్రభాత వార్త:**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలిసి జగిత్యాల అభివృద్ధి కి కృషి చేస్తానని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు సోమవారం సారంగాపూర్ మండలానికి చెందిన 12 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన 2 లక్షల 46వేల రూపాయల విలువగల చెక్కులను జగిత్యాల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జగిత్యాల శాసన సభ్యులు డా సంజయ్ కుమార్ పంపిణి చేశారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే అత్యధికంగా జగిత్యాల నియోజక వర్గానికి 14 పల్లె దవాఖాన లు మంజూరు అయ్యాయి అని అన్నారుమెడికల్ కాలేజీకి గత ప్రభుత్వం లోని పాత బకాయిలు 20 కోట్లు మంజూరు చేయటం జరిగిందన్నారు జగిత్యాల కు 203 కోట్ల తో నూతన ఆసుపత్రి మంజూరు చేయటం జరిగిందన్నారు ..ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ప్రభుత్వం కృషి చేస్తుందన్నారుప్రజలు పల్లె దవాఖాన సేవలు ఉపయోగించుకోవాలన్నారురోగం వచ్చాక చికిత్స కన్నా రాకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారుముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలిసి జగిత్యాల అభివృద్ధికి పని చేస్తానని అన్నారుఅర్హులైన అందరికీ ఇందిరమ్మ



ఇండ్లు మంజూరు చేస్తాంమన్నారు..ఉచిత బస్,ఉచిత కరెంట్,సన్న బియ్యం రైతు భరోసా రుణ మాఫీ ఇలా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు.సీఎం సహాయ నిధి చెక్కులుతెలంగాణ రాష్ట్రంలో ప్రతి నెల 1000 కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారుఈ కార్యక్రమంలో రీదీదిది జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రామచందర్ రావు, మాజీ జడ్పీటీసీ మనోహర్ రెడ్డి, నాయకులు గుర్రాల రాజేందర్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ సొల్లు సురేందర్, పాక్స్ చైర్మన్ నరసింహా రెడ్డి, మండల నాయకులు డిల్లీ రామారావు రవీందర్ రావు, శేఖర్ గౌడ్ నారాయణ రావు, మద్దెల ఆనంద్,ఆకుల తిరుపతి, తిరుపతి మల్లేశం సంతోష్ మల్లేష్ మ్యకల శేఖర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**కొడిమ్యాల, ప్రభాతవార్త:**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని సెర్ప్ (ఐకెపి) ఆధ్వర్యంలో నిర్వహించే తిప్పాయపల్లి, అప్పారావుపేట, డబ్బు తిమ్మాయపల్లి, రాం సాగర్, హిమ్మత్రావుపేట, చింతలపల్లి, కోనాపూర్, సూరంపేట, గంగా రాం తండా గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం రోజున మల్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జీవన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు న్యాయమైన మద్దతు ధర అందేలా అధికారులు, కమిటీ సభ్యులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ధాన్యం తడిగా లేకుండా, తగిన ప్రమాణాలతో ఉండేలా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిలువేరి నారాయణ గౌడ్, కేడీసీసీబీ మాజీ డైరెక్టర్ మల్లికార్జున్ రెడ్డి, టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ గోగూరి మహిపాల్ రెడ్డి, ప్యాక్స్, ఏయంసీ డైరెక్టర్లు, ఏపీఎం ధ్యావ మల్లేశం, ఆర్ఐ కరుణాకర్, సీసీలు శ్రీనివాస్, వీరకుమార్, స్వరూప, కమలాకుమారి, వీఓఏలు, గ్రామ సంఘాల అధ్యక్షులు, ఏఈఓలు, కమిటీ సభ్యులు, సిఆర్పీలు, బుక్ కీపర్లు, మహిళా సంఘ సభ్యులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.






## తెలంగాణ మోడర్న్ కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగాఆరె తిరుపతి

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**



తెలంగాణ మోడర్న్ కబడ్డీ అసోసియేషన్ జనరల్ బాడీ మీటింగ్ జగిత్యాల అర్బన్ మండలం తిప్పన్నపేట లోని సూర్య గ్లోబల్ పాఠశాల లో సోమవారం నిర్వహించారు .ఈ కార్యక్రమంలో 33 జిల్లా ల అధ్యక్ష కార్యదర్శి లు పాల్గొన్నారు.ఈ సమావేశంలో జగిత్యాల జిల్లా,జగిత్యాల రూరల్ మండలం, పోరండ్ల గ్రామానికి చెందిన ఆరె తిరుపతి ని తెలంగాణ మోడర్న్ కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గాఎకగ్రీవంగా ఎన్నుకునట్లు ఆల్ ఇండియా మోడర్న్ కబడ్డీ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఫౌండర్ కుంభం రాంరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ మోడర్న్ కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆరె తిరుపతి మాట్లాడుతూ తెలంగాణ లో మోడర్న్ కబడ్డీ అసోసియేషన్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానన్నారు.తన ఎకగ్రీవ ఎన్నికకు కృషి చేసిన 33 జిల్లాల అధ్యక్ష కార్య దర్శిలకు, మోడర్న్ కబడ్డీ అల్ ఇండియా ప్రెసిడెంట్ ఫౌండర్ కుంభం రాం రెడ్డికి,రాజు,రాజారావు ,తాడెం రవి కుమార్ కి ప్రత్యేక ధన్య వాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ పేట ప్రధాన కార్యదర్శి నాగరాజు గౌడ్ ,జగిత్యాల పేట అధ్యక్షు కార్యదర్శిలు రాజమల్లయ్య రాజేష్ ,జగిత్యాల జిల్లా సెక్రెటరీ తూము చక్రధర్ రావు ఖమ్మం జిల్లా స్ జి ఫ్ సెక్రటరీ రామారావు సూర్య గ్లోబల్ ప్రిన్సిపాల్ బోయింపెల్లి శ్రీధర్ రావు , తెలంగాణ మోడర్న్ కబడ్డీ రిఫ్రి బోర్డు చేర్మెన్ అన్నపురెడ్డి కృష్ణ మరియు 33 జిల్లాల అధ్యక్ష కార్యదర్శి లు కమిటీ మేంబర్స్ పి ఈ టీ.టీ పి డి లు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకులను పరామర్శించిన దావ వసంతా సురేష్

**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:**



జగిత్యాల మండలం రూరల్ చల్గల్ గ్రామ బిఆర్ఎస్ నాయకులు ఎల్లా రాజన్న వెల్దుర్తి గ్రామానికి చెందిన బుర్ర సాగర్ అనారోగ్యంతో బాధపడుతూ హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా సోమవారం రోజున జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు వెంట వెల్దుర్తి మాజీ సర్పంచ్ బుర్ర ప్రవీణ్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే

**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:**

జగిత్యాల మండలం రూరల్ వెల్దుర్తి గ్రామానికి చెందిన నాయకులు మేనేని శ్రీనివాస్ రావు తండ్రి లక్ష్మణ్ రావు అనారోగ్యం తో మరణించగా వారి కుటుంబ సభ్యులను జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు వెంట గ్రామస్తులు తదితరులున్నారు.



## మహనీయుల విగ్రహాలను ఆవిష్కరించాలి..

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

తిమ్మాపూర్ మండల కేంద్రంలో నె లకోల్పిన మహనీయుల విగ్రహాలకు వేసిన ముసుగులు తోలగించి వెంటనే ఆవిష్కరించాలని రాజకీయ పార్టీలు, దళిత, అంబేడ్కర్ సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు..సోమవారం స్థానిక అంబేద్కర్ మండల భవనంలో అన్ని రాజకీయ ప్రజా సంఘాలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాయకులు ఎల్కపెల్లి సంపత్, మాతంగి శంకర్, మేడి అంజయ్యలు మాట్లాడారు.. గత కొన్ని సంవత్సరాలుగా మహనీయుల విగ్రహాలకు ముసుగులు వేసి ఆవిష్కరణ చేయకుండా అవమానిస్తున్నారని ఆరోపించారు. రాజ్యాంగం ద్వారా ఎస్సీ రిజర్వేషన్ పై గెలిచిన ఇద్దరు



ఎమ్మెల్యేలు మహనీయుల విగ్రహాలను ఆవిష్కరించక పోవడం అన్యాయం అని అన్నారు. గత 7 నేలల క్రితం రాజకీయ పార్టీలు, దళిత, ప్రజా సంఘాలతో జేఏసీ ఏర్పాటుచేసి 18 రోజులు రిలే నిరాహారదీక్షలు చేపట్టాగా ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, మంత్రి పోన్నం ప్రభాకర్ గార్లు నేల రోజుల సమయంలో విగ్రహాలను ఆవిష్కరిస్తామని దీక్షలు విరమింపజేశారని అన్నారు అప్పటి నుండి ఇప్పటివరకూ విగ్రహాలను ఆవిష్కరించి కోల్పోవడం సరైంది కాదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే గారు విగ్రహాలను వేంటనే గౌరవంగా ఆవిష్కరించాలి కోరారు లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు ఉదృతం చేస్తామని అన్నారు.. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు సూగుర్తి జగదీశ్వర చారి, కనకం రాములు, మాతంగి అశోక్, రెడ్డిగానీ రాజు, అలువాల శంకర్, బోర్ర రవి, కన్నం లక్ష్మన్, ఎల్కపెల్లి సూర్య, పారునంది జలపతి, కామేర వేంకటేష్, మాతంగి హరీష్, నగునూరి వంశీ, సిరిసిల్ల నర్సయ్య, నగునూరి శ్రీనివాస్, సిరిసిల్ల అంజయ్య, బోర్ర అజిత్, ఉప్పులేటి శంకర్, ఎల్కపెల్లి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు..

## హాస్టల్ ల్లో సీ సీ కెమెరాలు ఏర్పాటు చేయాలి...

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

మండలంలోని ప్రైవేట్ హాస్టల్స్ యాజమాన్యంతో ఎల్ యం డి పోలీస్ స్టేషన్ అవరణలో సోమవారం తిమ్మాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సదన్ కుమార్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ సదన్ కుమార్ మాట్లాడుతూ ప్రతి హాస్టల్ లో సీ సీ కెమెరాలు ఏర్పాటు చేయాలని హాస్టల్ యజమానులకు సూచించారు. గంజాయి కి సంబంధించి హాస్టల్లో ఉండే విద్యార్థులు ఎవరైనా సేవిస్తున్నట్లు అనుమానం ఉంటే పోలీసులకి తెలియజేయాలని చెప్పడం జరిగింది. రాత్రి సమయంలో 10 గంటల తర్వాత ఎవరిని అనవసరంగా బయటకు పంపకూడదని, ప్రతి హాస్టల్లో రిజిస్టర్ మెయింటైన్ చేయటం తో పాటుగా, ప్రతి హాస్టల్ కనీసం ఐదు కెమెరాలు పెట్టాల్సిందిగా సూచించడం జరిగింది. దానికి గాను హాస్టల్ నిర్వాహకులు సీసీ కెమెరాలు పెట్టడానికి ముందుకు రావడం జరిగింది.కార్యక్రమం లో ఎస్ ఐ శ్రీకాంత్, హాస్టల్ యాజమాన్యం పాల్గొన్నారు.



## పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా ప్రత్యేక ప్రార్థనలు

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా సోమవారం కరీంనగర్‌లోని సీఎస్ఐ వెస్లీ క్యాథడ్రల్ చర్చిలో పీస్ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నగర పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ముందుగా పాస్టరేట్ సెక్రటరీ జీవీ సంజయ్ స్వాగతం పలికారు. అనంతరం చైర్మన్ పాల్ కొమ్మలు పోలీస్ బృందానికి మరియు అమరులైన కుటుంబాలకు



ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా అమరవీరుల త్యాగాలు మరువలేనివని కొనియాడారు. గత 15 సంవత్సరాలుగా పోలీస్ అమరవీరుల సంస్మరణ ప్రార్థనలు ఇక్కడ జరుపుకుంటున్నట్లు ఆయన తెలిపారు.అనంతరం పీస్ కమిటీ సభ్యుడు తిమోతి జయరాజ్ మాట్లాడుతూ, కరీంనగర్ జిల్లా శాంతియుతమైన వాతావరణంలో ముందు ఉందని, పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఆధ్వర్యంలో చక్కటి వాతావరణం నెలకొందని అన్నారు.ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ, అక్టోబర్ 21న దేశవ్యాప్తంగా పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం జరుపుకుంటామని తెలిపారు. ఎంతో మంది ప్రాణ త్యాగాల ఫలితమే ఈ రోజు దేశం ప్రశాంతంగా ఉందని ఆయన కొనియాడారు. వందల సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ చర్చిలో అమరవీరుల సంస్మరణ, పోలీస్ కుటుంబాల కోసం ప్రార్థనలు జరుపుకోవడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేస్తూ, కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ, ఏసీపీలు వెంకటస్వామి, విజయ్ కుమార్, ఇన్స్పెక్టర్లు రామచందర్ రావు, సృజన్ రెడ్డి, జాన్ రెడ్డి, శ్రీలత, సబ్ ఇన్స్పెక్టర్ సురేందర్ లతో పాటు పీస్ కమిటీ సభ్యులు గఫార్, జనార్దన్ రెడ్డి, నికోలస్, సత్యానందం, సురేష్ చంద్రరావు, పాస్టర్లు దయాకర్, గిద్యోను, సాలమోన్ , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కారుణ్య నియామకాల పత్రాలు అందజేసిన సీపీ గౌష్ ఆలం

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు కుటుంబ సభ్యులకు సోమవారం సిపి గౌస్ ఆలం కారుణ్య నియామకం కింద పత్రాలు అందజేశారు. కమిషనరేట్ కేంద్రంలోని తన చాంబర్లో నలుగురు అభ్యర్థులకు కారుణ్య నియామక పత్రాలను అందజేశారు.వీరి తండ్రులు సర్వీస్‌లో ఉండగా మరణించినందున, వారి కుటుంబాలను ఆదుకునేందుకు "కారుణ్య నియామక పథకం" క్రింద వీరు నియామకానికి అర్హులయ్యారు. వీరందరూ సీపీఓ (కరీంనగర్ పోలీస్ ఆఫీస్) లో జూనియర్ అసిస్టెంట్‌లుగా నియమితులయ్యారు.నియామక పత్రాలు అందుకున్న వారిలోవి. అఖిల (జూనియర్ అసిస్టెంట్)ఎం. అరుణ్ కుమార్ (జూనియర్ అసిస్టెంట్)ఎం. రిషి కుమార్ (జూనియర్ అసిస్టెంట్)మహమ్మద్ సకీబ్ ఉద్దీన్ (జూనియర్ అసిస్టెంట్) లు ఉన్నారు. నూతనంగా విధుల్లో చేరబోతున్న వీరందరూ చిత్తశుద్ధితో పనిచేసి పోలీస్ శాఖకు మంచి పేరు తేవాలని ఆయన ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమంలో సీపీ వెంట అడిషనల్ డీసీపీ వెంకటరమణ గారు పాల్గొన్నారు.






## సీసీఎస్ పోలీసుస్టేషన్ నూతన కార్యాలయం ప్రారంభం

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

సెంట్రల్ క్రైమ్ స్టేషన్ (సీసీఎస్) పోలీసుస్టేషన్ కార్యాలయం యొక్క నూతన భవనాన్ని సిపి గౌస్ ఆలం సోమవారం అధికారికంగా ప్రారంభించారు.ఇంతకుముందు కరీంనగర్ టూ టౌన్ పోలీసుస్టేషన్ భవనం పైన పనిచేసిన సీసీఎస్ పోలీసుస్టేషన్‌ను, కరీంనగర్ రూరల్ ఏసీపీ కార్యాలయ కాంపౌండ్‌లో నిర్మించిన నూతన భవనంలోకి తరలించారు. ఈ



సందర్భంగా సీపీ గౌష్ ఆలం పూజా కార్యక్రమాలు నిర్వహించి, నూతన కార్యాలయాన్ని లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా సీపీ గౌష్ ఆలం మాట్లాడుతూ, నూతన భవనం ద్వారా సీసీఎస్ పోలీసు స్టేషన్ సిబ్బందికి మెరుగైన వాతావరణం లభిస్తుందని, వారు మరింత సమర్థవంతంగా సేవలు అందించగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. సీసీఎస్ పోలీసుస్టేషన్ సేవలు పోలీస్ వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తాయని, ముఖ్యంగా నేరస్థులను పట్టుకోవడంలో వారి సహకారం ఎంతో ముఖ్యమని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.నూతన భవనంలోకి సీసీఎస్ కార్యాలయం సేవలను సీపీ అధికారికంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు వెంకటరమణ, భీం రావు, ఏసీపీలు శ్రీనివాస్, వెంకటస్వామి, విజయకుమార్, యాదగిరిస్వామి, వేణుగోపాల్ లతో పాటు సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ ప్రకాష్ తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధర

**మార్కెట్ చైర్మన్ ఓదెల యాదవ్, సొసైటీ చైర్మన్ గోవిందరెడ్డి..**

మానకొండూర్, ప్రభాతవార్త:

ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధర లభిస్తుందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మానకొండూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మద్రి ఓదెలు యాదవ్, మానకొండూరు సొసైటీ చైర్మన్ నల్ల గోవిందరెడ్డి అన్నారు. సోమవారం మానకొండూర్ సొసైటీ ఆధ్వర్యంలో ముంజంపల్లి, అన్నారం, గంగిపల్లి, మానకొండూరు మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను మార్కెట్ చైర్మన్ మద్రి ఓదెలు, సొసైటీ చైర్మన్ నల్ల గోవిందరెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు కష్టపడి పండించిన పంటను దళారులకు విక్రయించి మోసపోవద్దన్నారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో సన్నారకం వడ్లకు క్వింటాల్ రు. 500 రూపాయల బోనస్ ను ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ల పెల్లి సంపత్ గౌడ్, మానకొండూరు సొసైటీ వైస్ చైర్మన్ పంజాల శ్రీనివాస్ గౌడ్, డైరెక్టర్లు రామిడి శ్రీనివాస్ రెడ్డి, మాడ తిరుపతిరెడ్డి, మందల మహిపాల్ రెడ్డి, తిరుపతి గౌడ్, చలిగంటి ఓదెలు, సహదేవ్, మీస సత్యనారాయణ, దేవయ్య, కాంగ్రెస్ నాయకులు,పాల్గొన్నారు.



## ప్రతి పౌరుడు యునిఫాంలేని ఒక పోలీసే.. ఎసిపి మాధవి

### ఓపెన్ హౌస్‌లో ఆకట్టుకున్న ఆయుదాల పనితీరు..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

సమాజంలో ప్రతి పౌరుడు యునిఫాంలేని ఒక పోలీసేనని, ప్రతి పౌరునికి సమాజంలో హక్కులతో పాటు బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వర్తించాలని హుజురాబాద్ అసిస్టెంట్ పోలీస్ కమీషనర్ వి మాధవి అన్నారు. సోమవారం కరీంనగర్ జిల్లా హుజురాబాద్‌లో పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా హుజురాబాద్ సబ్ డివిజన్‌కు సంబంధించని ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని పోలీస్ అధికారులు పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎసిపి మాదవి హజరై అశేశంగా హజరైన విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ చట్టాన్ని గౌరవించే ప్రతి పౌరున్ని పోలీస్ యంత్రాంగం ఫ్రెండ్లీ పోలీస్‌గా గౌరవిస్తుందని చట్టాన్ని చేతిలోకి తీసుకుని, వ్యతిరేకమైన కార్యక్రమాలకు పాల్పడితే చట్టం తనపని తాను చేసుకుని పోతుందని మాదవి అన్నారు. పోలీసులు, పోలీస్ స్టేషన్‌లో భద్రపర్చి విది నిర్వహణలో ఉపయోగించే వివిధ రకాల ఆయుదాల గురించి ఆమె వివరించారు. స్టేషన్‌లో పోలీసులు లాండ్ ఆర్డర్ కోసం చట్టానికి లోబడి నిర్వహించే వివిధ రకాల పరికరాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. వివిధ రకాల క్రైంలకు సంబందించిన అంశాలపై అవగాహన వారిలో కల్పించారు. ముఖ్యంగా ఈ రోజుల్లో సైబర్ నేరాలకు సంబందించిన అవగాహనను విద్యార్థులు పునికిపుచ్చుకుని తల్లిదండ్రులకు వివరించాలని ఎసిపి మాదవి విజ్ఞప్తి చేసారు. వారోత్సవాలలో భాగంగా మంగళవారం ఉదయం 6గంటలకు సైకిల్ ర్యాలీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, హుజురాబాద్ పోలీస్ స్టేషన్ నుండి రాజపల్లి మీదుగా హుజురాబాద్ చౌరస్తా వరకు ర్యాలీ ఉంటుందన్నారు. ఈ నెల 30న హుజురాబాద్ సబ్ డివిజన్ పరిధిలోని హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, సైదాపూర్, శంకరపట్నం పరిధిలో పెద్ద ఎత్తున రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామని ఎసిపి తెలిపారు. హుజురాబాద్ సబ్ డివిజన్ పరిధిలోని ప్రజలంతా పాల్గోని రక్తదానం చేయాలని ఎసిపి మాదవి ప్రజలకు విజ్ఞప్తి చేసారు. ఈ మహారక్తదాన శిబిరానికి ముఖ్య అతిథిగా కరీంనగర్ సిపి గౌస్ అలం హజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్లూరి విజయ్‌కుమార్, మున్సిపల్ కమీషనర్ కెంసారపు సమ్మయ్య, హుజురాబాద్ సిఐ కర్ణాకర్, రూరల్ సిఐ పులి వెంకట్, జమ్మికుంట సిఐ రామకృష్ణ, రూరల్ సిఐ లక్ష్మినారయణ, ఎస్సైలు యూనస్ అహ్మద్ అలీ, రాధాకృష్ణలతో పాటు పోలీస్ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## హుజూరాబాద్ వార్త



## రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులను చదువుకు దూరం చేస్తుంది.. విద్యార్థి సంఘం నాయకులు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు గడుస్తున్నప్పటికి విద్యార్థులకు చెల్లించవల్సిన ఫీజు రియంబర్స్‌మెంట్ చెల్లించకుండా కాలయాపన చేస్తుందని, ఉన్నత చదువులు అభ్యసించాలనుకునే విద్యార్థులను చదువుకు దూరం చేస్తుందని విద్యార్థి సంఘం నాయకులు రాష్ట్ర ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. సోమవారం జమ్మికుంట పట్టణంలోని పలు కళాశాలలోని విద్యార్థులతో కలిసి ఈ నెల 29న నిర్వహించతలపెట్టిన హలో విద్యార్థి చలో కలెక్టరేట్ కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో ఆప్కారీ శాఖకు మంత్రి నియమించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, విద్యాశాఖకు ఎందుకు మంత్రిని కేటాయించకుండా విద్య వ్యవస్థను భ్రష్టుపట్టిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేసారు. అసెంబ్లీ సాక్షిగా 500కోట్లు విడుదల చేస్తానని చెప్పి దసరా, దీపావళి పండుగ సందర్భంగా 1300కోట్లు విడుదల చేస్తానని మళ్లి మాట తప్పి విద్యార్థులకు తీరని అన్యాయం చేస్తున్నారన్నారు. గతంలో రెండు సార్లు డిగ్రీ, పిజీ కళాశాల యాజమాన్యాలు బంద్‌కు పిలుపునివ్వడం జరిగిందని, భవిష్యత్తులో ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయకపోతే వచ్చే నెల 3వ తేదిన మళ్లి బంద్ పిలుపున్విడంతో పాటు ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు కొమ్ము నరేష్, హరీష్, ఆవుల తిరుపతి, జవ్వాజి అనిల్, వొల్లాల శ్రీకాంత్, నాగరాజు, యండి రహమాన్‌లతో పాటు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.




## జమ్మికుంటలో.. పిఏసిఎస్ ఆధ్వర్యంలో వరిదాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన చైర్మన్ సంపత్

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త;;;

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధేశాల మేరకు హుజురాబాద్ సబ్ డివిజన్ పరిధిలో ప్రాథమిక వ్యవసాయ సహాకార సంఘాలు, ఐకెపి కేంద్రాల ఆధ్వర్యంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. అందులో భాగంగానే సోమవారం జమ్మికుంట వ్యవసాయ పాత మార్కెట్ ఆవరణలో జమ్మికుంట వ్యవసాయ ప్రాథమిక సహాకార సంఘం ఆధ్వర్యంలో సోసైటి చైర్మన్ పొనగంటి సంపత్ వరిదాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ సంపత్ మాట్లాడుతూ మిల్లర్లు ప్రభుత్వ నిబంధనలకు లోబడి రైతులను ఇబ్బంది పెట్టకుండా తీసుకువచ్చిన ధాన్యాన్ని మిల్లుల్లో దింపుకోవాలని చైర్మన్ సంపత్ విజ్ఞప్తి చేసారు. ధాన్యంలో తేమ శాతం 17కు మించకుండా ఉండాలని ఆయన రైతులకు విజ్ఞప్తి చేసారు. వరిధాన్యాన్ని మూడు, నాలుగు రోజుల పాటు బాగా ఎండబెట్టి తాలు, మట్టి లేకుండా శుద్ది చేసి, మార్కెట్‌కు తీసుకువస్తే ప్రభుత్వ మద్దతు ధరకు గ్రేడ్ ఏ రకానికి క్వింటాల్‌కు 2389 రూపాయలు, గ్రేడ్ బి రకానికి 2369 రూపాయలు ధర చెల్లించడం జరుగుతుందన్నారు. మార్కెట్‌కు వచ్చిన రైతులకు సకాలంలో తూకం వేసి, ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేయగానే ధాన్యం అమ్ముకున్న ప్రతి రైతుకు 24గంటల్లోనే వారికి సంబంధించిన బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సన్నరకం వడ్లకు 500 రూపాయల బోనస్ వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని సంపత్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. రైతులు వారి అవసరాల నిమిత్తం ఎక్కడ కూడా బ్రోకర్లకు, క్యాన్‌వాసింగ్ ఏజెంట్లకు కళ్లాల వద్ద అగ్గువ, సగ్గువ అమ్ముకోవద్దని, నేరుగా మార్కెట్‌కు వచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని సంపత్ రైతులను విజ్ఞప్తి చేసారు. ఈ కొనుగోలు కేంద్రం కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం, వైస్ చైర్మన్ ఎర్ర సతీష్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు, ఎవో ఖాదర్ హుస్సేన్, సోసైటి డెరెక్టర్లు, పొనగంటి రాము, మార్కెట్ కార్యదర్శి మల్లేష్, సీఈవో రవీందర్,



## శివాలయం సాక్షిగా.. సర్కారు డ్రైనేజీని కబ్జా చేసి, ప్రైవేట్ ఆసుపత్రి నిర్మాణం..

### చేతులు మారిన లక్షల రూపాయలు..

### డ్రైనేజీపై మెట్ల నిర్మాణం..

### చోద్యం చూస్తున్న మున్సిపల్ అధికారులు..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

నాడు రాజుల సొమ్ము రాళ్ల పాలు.. నేడు జనం సొమ్ము అధికారుల పాలు.. అన్నట్లుగా సాక్షాత్తు శివాలయం ఎదురుగా 40ఫీట్ల రహదారి ఉండవల్సింది పోయి, 35ఫీట్లకు కుదించి, 5ఫీట్ల రహదారిని ఆక్రమించుకుని, అందులో డ్రైనేజీపై ఆసుపత్రి పై అంతస్తులకు వెళ్లడానికి మెట్ల నిర్మాణం చేసిన ఓ ప్రైవేట్ ఆసుపత్రి యాజమాన్యం తీరుపై పట్టణ ప్రజలు ముక్కున వేలుసుకుంటున్నారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. కరీంనగర్ జిల్లా వ్యాపారకేంద్రమైన జమ్మికుంట పట్టణంలో సుమారు 80సంవత్సరాల క్రితం శ్రీ విశ్వేశ్వర (శివాలయం) ఎదురుగా నిర్మాణం అవుతున్న ఓ ప్రైవేట్ ఆసుపత్రి ఏకంగా పట్టణంలోని కొంతమంది రాజకీయ నేతల సహాకారంతో మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి లోపాయికారి ఒప్పందంతో 5ఫీట్ల రహదారిపైకి వచ్చి 25సంవత్సరాలుగా ఉన్న డ్రైనేజీని సైతం మూసివేసి, దానిపై మెట్ల నిర్మాణం చేయడంతో నేరుగా వెళ్లవల్సిన డ్రైనేజీ నీరు, సెప్టింక్ ట్యాంకుల నీరు శివాలయం గేటు ముందు చెరువు లాగా మారడంతో ఆ కంపు వాసనకు గుడి వచ్చే భక్తులు తల్లడిల్లిపోతున్నారు. ఇంత జరుగుతున్న అధికార, ప్రతిపక్ష రాజకీయ పార్టీల నేతలు 40ఫీట్ల ప్రభుత్వ రహదారిలో 5ఫీట్ల ఆక్రమించిన సంఘటనపై పట్టణంలో అందరూ చోద్యం చూస్తున్నారు. దీనిపై జమ్మికుంట పట్టణ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పలువురు మున్సిపల్ కార్యాలయానికి వెళ్లి ఫిర్యాదు చేసిన, టౌన్ ప్లానింగ్ అధికారులు చూసి చూడనట్టు వ్యవహరించడంతో వారి వ్యవహార శైలిపై అందరికి అనుమానాలు రేకెత్తుతున్నాయి. కార్తికమాసం కావడం, శివాలయానికి నిత్యం వందలాదిగా భక్తులు రావడం గుడి ముందు చెరువును తలపించేలా నీరు దుర్గందం వెదజల్లుతుండడంతో భక్తులు మున్సిపాలిటీపై దుమ్మెత్తి పోస్తున్నారు. ఆసుపత్రి యాజమాన్యం చుట్టూ 8మాసాలుగా రేకులతో ప్రహారీ నిర్మించి, దారిన పోయే వారికి కనపడకుండా లోలోపల మెట్ల నిర్మాణం చేయడం, డ్రైనేజీ మూసివేసి దాని పక్కన మరో చిన్న కాల్వలాగా చేయడాన్ని ప్రజలు తప్పుపడుతున్నారు. తక్షణమే జమ్మికుంట మున్సిపల్ కమీషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులు నిబంధనలకు విరుద్దంగా నిర్మాణం జరుగుతున్న ప్రభుత్వ ఆసుపత్రిని మున్సిపాలిటీకి సమర్పించిన ప్లాన్ ప్రకారంగా ఉందో, లేదో నిజానిర్ధారణ చేసుకుని చర్యలు తీసుకోవాలని, అంతవరకు నిర్మాణ పనులు ఆపివేయాలని పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.





### ఆసుపత్రికి ఎన్ని అంతస్తుల వరకు పర్మిషన్ ఉంది..? ప్రజల సూటిప్రశ్న

మున్సిపల్ శాఖ నిబంధనలను ఉల్లఘించి తాను కొనుగోలు చేసిన భూమి రిజిస్ట్రేషన్‌కు మించి, మరింత భూమిని ఆక్రమించి ఇష్టారాజ్యంగా బహుళ అంతస్తులతో నిర్మిస్తున్న ప్రైవేట్ ఆసుపత్రి యజమాన్యానికి ప్రభుత్వ పరంగా ఎన్ని అంతస్తుల వరకు నిర్మించడానికి పర్మిషన్ ఉంది..? ఆ భూ యజమాని కొనుగోలు చేసిన భూమి ఎంత..? మున్సిపాలిటీ పాత డ్రైనేజీని ఎందుకు ధ్వంసం చేసారు..? ఎవరి ఆధేశాలతో మెట్లు నిర్మించారు అంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ అక్రమ నిర్మాణంపై కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి, రాష్ట్ర ముఖ్యమంత్రి సిఎంవో కార్యాలయానికి ఫిర్యాదు చేయనున్నట్లు పలువురు ప్రభాతవార్తకు తెలిపారు.

### ఆసుపత్రి వైద్యుడు దేవేందర్ రెడ్డి వివరణ..

జమ్మికుంట పట్టణంలో మున్సిపాలిటీ రహదారిని 5ఫీట్ల మేర అక్రమించి, లోలోపట చీకటి అక్రమ నిర్మాణాలపై, మెట్ల నిర్మాణాలపై వాత్సల్య పిల్లల ఆసుపత్రి వైద్యుడు దేవేందర్ రెడ్డిని సోమవారం ప్రబాతవార్త డ్రైనేజీ కబ్జాపై వివరణ కోరగా, 5ఫీట్ల మేర అక్రమించలేదని, పొరపాటున డ్రైనేజీపై నిర్మాణం కొంచం ముందుకు వచ్చిందని, ఆమెట్ల నిర్మాణాన్ని కూల్చివేస్తానని చుట్టూ రహదారి ఉన్న రేకుల ప్రహారీని తొలగిస్తానని, నిబంధనల మేరకు నిర్మాణం చేసుకుంటానని వైద్యుడు దేవేందర్ రెడ్డి ప్రభాతవార్తకు తెలిపారు.



# సుందరీకరణతో... అభివృద్ధి మోత

**-రూ. 700 కోట్లతో శరవేగంగా అభివృద్ధి పనులు**

**-కాలుష్య రహిత నగరంగా తీర్చిదిద్దుతా**

**-అక్కా చెల్లెళ్ల రుణం తీర్చుకుంటా**

**-రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్**

గోదావరిఖని ,ప్రభాతవార్త:

నగర సుందరికరణతోనే ....అభివృద్ధి మోత మోగనుందనిరామగుండం ఎమ్మెల్యే మక్కాన్సిం గ్ రాజ్ ఠాకూర్ తెలిపారు.సోమవారం గోదావరిఖనిలోనీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి రామగుండం నియోజకవర్గ అభివృద్ధి కోసం ఇప్పటివరకు వందల కోట్ల రూపాయల నిధులు మంజూరు అయ్యాయని, అదేవిధంగా డి ఎం ఎఫ్ టి, సి ఎస్ ఆర్ , అర్బన్ డెవలప్మెంట్ నుండి విడుదలైన నిధులతో నగరంలో అభివృద్ధి పనులు యుద్ధ ప్రాతిపదికన కొనసాగుతున్నాయని చెప్పారు.నియోజకవర్గం లోని బసంత్ నగర్ ఏరియా బుగ్గ రామస్వామి దేవాలయ ప్రాంతం నుండి గోలివాడ వరకు, అలాగే బ్రాహ్మణ పల్లి, ధర్మారం క్రాస్ రోడ్ నుండి వేమునూరు వరకు, రామగుండం పట్టణం దాకా ప్రధాన బి టి రహదారులు, అంతర్గత రోడ్ల నిర్మాణం పనులకు ఆర్ అండ్ బి నుండి మరో రూ. 50 కోట్ల రూపాయలు మంజూరైనట్లు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ వివరించారు.రూ. 10 కోట్లతో సర్వీస్ రోడ్లు, ఐలాండ్స్ నిర్మాణం పనులు చేపట్టనున్నామని, పెద్దంపేట్ వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం కు క్లియరెన్స్ వచ్చిందన్నారు. రూ. 20 కోట్ల రూపాయలతో రామగుండం పట్టణ అభివృద్ధి, రూ.18 కోట్ల తో మజీద్ టర్నింగ్ నుండి లింగాపూర్ వరకు



రోడ్డు నిర్మాణం, రూ.7.50 కోట్లతో గోదావరిఖనిలోని జూనియర్ కాలేజీ పునర్నిర్మాణం చేపట్టనున్నట్లు వెల్లడించారు.సింగరేణి సంస్థ నుండి మొదటి విడుదల రూ.15 కోట్లతో గోదావరిఖని పట్టణంలో 224 షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేస్తున్నామని, రెండో విడతగా మరో 15 కోట్లతో 156 షాపుల నిర్మాణం , నాలుగు కోట్ల రూపాయలతో గోదావరిఖనిలోని గోదావరి నది పక్కన ఉన్న సమ్మక్క సారలమ్మ జాతర ప్రాంగణ అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు మక్కన్ సింగ్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహంకాళి స్వామి, బొంతల రాజేష్, తిప్పారపు శ్రీనివాస్, గట్ల రమేష్, కాల్వ లింగస్వామి, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.ఆర్ ఎఫ్ సి ఎల్ బాధితులకు న్యాయం చేస్తా..రామగుండం ఎరువుల కర్మాగారంలో ఉద్యోగాల కోసం కోట్ల రూపాయలను గత ప్రభుత్వంలోని నేతలకు అప్పగించి మోసపోయిన బాధితులు తనను కలిస్తే.. న్యాయం చేస్తానని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ భరోసా ఇచ్చారు.ఆర్ ఎఫ్ సి ఎల్ బాధితులకు న్యాయం చేయడానికి తాను ఎప్పుడు కూడా సిద్ధంగా ఉన్నానని పేర్కొన్నారు. భారత రాష్ట్ర సమితి నేతల అవినీతి మోసాలను.. కుటుంబంపై స్వయంగా కల్వకుంట్ల కవిత ఆరోపణలు చేస్తుందని గుర్తు చేశారు.

# వెల్ఫేర్ బోర్డ్ ద్వారానే బెనిఫిట్స్ అందించాలి

గోదావరిఖని, ప్రభాతవార్త:



భవన నిర్మాణ కార్మికులకు వెల్ఫేర్ బోర్డ్ ద్వారానే బెనిఫిట్స్ అందించాలని సిఐటియు అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల కుమారస్వామి డిమాండ్ చేశారు. అంతర్గాం మండలంలోని బ్రాహ్మణపల్లిలో భవన నిర్మాణ కార్మికుల సమావేశం మండల అధ్యక్షులు దొంతుల పోషం అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు వెల్ఫేర్ బోర్డు నిధులు అప్పచెప్పడం అంటేనే కార్మికుల సొమ్ము దోచుకోవడానికి మార్గం ఏర్పాటు చేసుకోవడం అన్నారు. ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్పిన రూ.364 కోట్లను తిరిగి వెల్ఫేర్ బోర్డులో జయా చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం గ్రామ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్ష కార్యదర్శులుగా కండ్లె సునీత, కండ్లే శంకర్, కోశాధికారిగా శనిగరపు నాగలక్ష్మి , ఉపాధ్యక్షులుగా హరీష్, సహాయ కార్యదర్శిగా శ్రీనివాస్, కమిటీ సభ్యులుగా భారతి, ధర్మేందర్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు తుంగపిండి మల్లేష్, సిఐటియు మండల కన్వీనర్ అడారి నర్సింగరావు తదితరు లున్నారు.

## ఓపెన్ హౌస్‌లో కృష్ణవేణి విద్యార్థులు

గోదావరిఖని, ప్రభాతవార్త:



పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా సోమవారం రామగుండం కమిషనరేట్‌లో నిర్వహించిన ఓపెన్ హౌస్ కార్యక్రమంలో గోదావరిఖని అడ్డగుంటపల్లి కృష్ణవేణి హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీసులు ప్రదర్శించిన ఆత్మరక్షణ పద్ధతులు, డాగ్ స్క్వాడ్ ప్రదర్శనలు విద్యార్థులను ఆకట్టుకున్నాయని ప్రధానోపాధ్యాయులు తెలిపారు. షీ టీం యొక్క ప్రాముఖ్యతను వివరించారని, పోలీసు శాఖకు సంబంధించి ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా విద్యార్థులకు తెలియజేశారన్నారు. పోలీసుల సహకారంతో విద్యార్థులు ఓపెన్ హౌస్ ద్వారా స్వయంగా పాల్గొనడంతో పూర్తి అంశాలపై అవగాహన పొందారని తెలిపారు.

## వైన్స్ లో చోరీ

**పెగడపల్లి, ప్రభాతవార్త:** మండలంలోని శ్రీ రాజ రాజేశ్వర వైన్స్ లో చోరీ జరిగినట్లు ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం రాత్రి సమయంలో గుర్తుతెలియని దొంగలు వైన్స్ లోకి ప్రవేశించి కౌంటర్లో ఉన్న రూ . 19వేలు , సీసీ కెమెరాలు సంబం ధిం చిన హార్డ్ డిస్క్ ను దొంగలించారని వైన్స్ క్యాషియర్ దాది సత్యనారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

### నషా ముక్త్ భారత్

## యాంటీ డ్రగ్స్‌పై అవగాహన

ఓదెల, ప్రభాతవార్త:



ఓదెల మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో "నషా ముక్త్ భారత్ యాంటీ డ్రగ్స్ అవగాహన కార్యక్రమం" ను ప్రతిష్టాత్మకంగా సందర్భంగా ప్రిన్సిపాల్ చకిలం అమరేందర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మత్తు పదార్థాల వల్ల కలిగే శారీరక, మానసిక, సామాజిక దుష్ప్రభావాలను వివరించారు డ్రగ్స్‌కు దూరంగా ఉండి, ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలని అన్నారుఅలాగే విద్యార్థి కౌన్సిలర్ పైండ్ల శంకర్ విద్యార్థులతో యాంటీ డ్రగ్స్ ప్రతిజ్ఞ చేయించి, సమాజంలో మత్తు రహిత వాతావరణం కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని విద్యార్థులకు తెలిపారు యువత భవిష్యత్తు శోభాయమానంగా ఉండేందుకు ఇటువంటి అవగాహన కార్యక్రమాలు కొనసాగుతాయని ప్రిన్సిపాల్ అమరేందర్ తెలిపారు ఈ కార్యక్రమంలో లెక్చరర్లు విద్యార్థులు పాల్గొన్నారు

# పెద్దపల్లి వార్త

## అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

**-అదనపు కలెక్టర్ డి.వేణు**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండిరగ్‌లో ఉంచకుండా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణులి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణులి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఆర్జీ 1లో విజిలెన్స్ వారోత్సవాలు ప్రారంభం

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 1 ఏరియాలో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు సోమవారం ప్రారంభం అయ్యాయి. జీఎం కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జీఎం డి.లలిత్ కుమార్ హాజరయ్యారు. ఈ నెల 27 నుంచి నవంబర్ 2 వరకు 'విజిలెన్స్: మన అందరి ఉమ్మడి బాధ్యత' అనే నినాదంతో విజిలెన్స్ వారోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సింగరేణి సంస్థలో అవినీతి అనే మాటకు తావు లేకుండా ప్రతి ఒక్కరూ నిజాయితీతో పనులు చేయాలని తెలిపారు. అనంతరం సీనియర్ పర్సనల్ ఆఫీసర్ హనుమంత రావు విజిలెన్స్ అవగాహన ప్రతిజ్ఞ చేయించారు. అదేవిధంగా జీడికె 1, 3, జీడికె 2, 2ఎ, జీడికె 11, జీడికె ఓసిపి 5, సిఎస్‌పి, ఏరియా ఆసుపత్రి, అన్ని డిపార్ట్‌మెంట్‌లలో ఈ వారోత్సవాలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఓటూ జీఎం చంద్రశేఖర్, ఏజెంట్ చిలుక శ్రీనివాస్, ఏరియా రక్షణ అధికారి సాయి ప్రసాద్, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, అధికారుల ప్రతినిధి శ్రావణ్ కుమార్, ఏఐటియుసి జీఎం ఆఫీస్ ప్రతినిధి రాజు, అధికారులు, ధనలక్ష్మి భాయి, మోహన్ రావు, భీమా, లక్ష్మీరాజు, ఫిరోజ్ ఖాన్, హన్మంతరావు, రాజన్న, సెక్యూరిటీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ తదితరులున్నారు.

## ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించిన రామగుండం ఎమ్మెల్యే

గోదావరిఖని, ప్రభాతవార్త:

గోదావరిఖనిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణం కోసం ప్రతిపాదిత స్థలాన్ని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సౌక ర్యార్థం ఆధునిక సదుపాయాలతో జూనియర్ కళాశాల నిర్మాణం చేపడు తామని అన్నారు. త్వరితగతిన పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,మున్సిపల్, సింగరేణి అధికా రులున్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే మద్దతు ధర

## మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్

చొప్పదండి ప్రభాతవార్త:

ప్రతి రైతు ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలలోని ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర ఉండాలని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్ ఆత్మ చైర్మన్ గుర్రం రాజేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాసరెడ్డి అన్నారు ఈ మేరకు మండల పరిధిలోని కోనేరుపల్లి కాట్నపల్లి సంబయపల్లె గుమ్లాపూర్ చిట్యాల పల్లి దేశాయిపేట మంగళపల్లి చాకుంట గ్రామాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు ప్రతి రైతుకు సన్నాలకు 500 బోనసులు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు రైతులు దీనిని వినియోగించుకోవాలని కోరారు రాష్ట్ర ప్రభుత్వం అన్నదాతలకు అండగా నిలుస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ త్రిపాల్ సింగ్ ఏపిఎం ఎం సంపత్ చొప్పదండి పట్టణ శాఖ అధ్యక్షులు



నిజానపురం చందుకాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల గంగయ్య గౌడ్ జిల్లా అధికార ప్రతినిధి కొట్టే అశోక్ మాజీ ఎంపీపీ వల్లాల కృష్ణారి మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు మునిగాల విజయ చందు గౌడ్ కిసాన్ జిల్లా శాఖ అధ్యక్షులు పురం రాజేశం మావురం రాములు కట్టెకుల లక్ష్మణ్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, కడారి శంకర్ గుర్రం రమేష్ గౌడ్ పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## అనాధ బాలునికి ఆర్థిక చేయూత


చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని రాగంపేట గ్రామానికి చెందిన దీకొండ సాద్విల్ తల్లిదండ్రులను కోల్పోయి అనాధగా మారడంతో పలువురు ఆర్థిక చేయూతను అందించి మానవత్వాన్ని చాటుకున్నారు ఈ మేరకు దీకొండ రాజేశం కూతురు దీకొండ త్రిష సాయి 2000 గతంలో రాగంపేట కార్యదర్శిగా విధులను నిర్వర్తించిన శ్రీకాంత్ 2000 నగదును అందించి మానవత్వాన్ని చాటుకున్నారు ఈ కార్యక్రమంలో ప్రముఖ ఉద్యమ కవి గాయకులు సంస్కృతిక సేవ జిల్లా ఉపాధ్యక్షులు గసికంటి కుమార్ దీకొండ వెంకటయ్య ఎంఆర్పిఎస్ యువత అధ్యక్షులు దీకొండ కుమారస్వామి అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు రమణ సాయి మాజీ వార్డు సభ్యులు దీకొండ ప్రభాకర్ దీకొండ మారుతి కుటికల అంజలి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కొండగట్టు అంజన్న ఆలయంలో కార్తీక దీపోత్సవం

మల్యాల , ప్రభాతవార్త:



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో దేవాదాయశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు కార్తీక మాసం ప్రారంభం సం దర్భంగా సోమవారం రాత్రి దీపోత్సవాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేద పండితుల ఆధ్వర్యంలో ఆలయంలో ఓం ఆకారంలోఅనేక దీపాలతో అలంకరణ జరిపి శ్రీ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు, కార్యక్రమంలో ఆలయ అధికారులు అర్చకులు పాల్గొన్నారు.

## తుఫాన్ వలన నష్టపోకుండా రైతులు జాగ్రత్త పడాలి

తాసిల్దార్ వరలక్షి ్మ

ప్రభాతవార్త కోనరావుపేట:



కోనరావుపేట మండల రైతులు రాగల రెండు మూడు రోజులు మెంటా తుఫాన్ ప్రభావం వలన అధిక వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం రెండు మూడు రోజులు హార్వెస్టింగ్ నిలుపుదల చేయగలరని తాసిల్దార్ వరలక్ష్మి సోమవారం తెలిపారు ప్యాక్ /ఐకెపి వద్ద కొనుగోలు కేంద్రాలలో ధాన్యం తడవకుండా టార్పాలిన్ కప్పి తగు జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని ఆమె అన్నారు

## సిజెఐపై దాడికి నిరసనగా చలో హైదరాబాద్ విజయవంతం చేయాలి

మల్యాల, ప్రభాతవార్త:



అత్యంత ఉన్నత స్థానం కలిగిన సుప్రీంకోర్టు సిజెఐ గవాయి మీద జరిగిన దాడి యావత్తు దళిత సమాజం పై జరిగినట్లేదని , ఇందుకు ని రసనగా నవంబర్ 1న తలపెట్టిన చలో హైదరాబాద్ నిరసన ప్రదర్శన,ర్యాలీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జగిత్యాల జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్ కోరారు, సోమవారం మల్యాల మండల కేంద్రంలో మండల ఎమ్మార్పీఎస్ కన్వీనర్ ముప్పారపు రామస్వామి ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సిజెఐ గావాయి మీద దాడిని ఆయన ఖండించారు, అత్యున్నతమైన స్థానంలో ఉన్న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై జరిగిన సంఘటనకు తలపెట్టిన నిరసన ప్రదర్శన ర్యాలీ కార్యక్రమానికి భారీ ఎత్తున తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు, కార్యక్రమంలో కో కన్వీనర్ ముప్పారపు అశోక్, బెజ్జంకి బుజ్జన్న, బి.ఎస్.పి నాయకులు బల్కాం మల్లేశం యాదవ్ , సుంకపాక టైటాస్, గజ్జల రాజు, చిర్ర రాజా నరసయ్య, కొల్లూరి నాంపల్లి, ఆర్ ఎల్ ఏ శారద, చిర్ర లక్షి ్మ పాల్గొన్నారు.

## విద్యార్థిని అభినందించిన దొంతి సారపు సంపత్

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని రుక్మాపూర్ ఆదర్శ పాఠశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్న రాగంపేట గ్రామానికి చెందిన తొర్తీ బానుప్రసాద్ ఇటీవల జరిగిన అండర్ 17 వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్అద్వర్యంలో నిర్వహించిన పోటీల్లో జిల్లాలో ప్రథమ స్థానంలో గెలుపొంది రాష్ట్ర స్థాయికి ఎంపికైననందున జిల్లా బీజేపీ కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు దొంతిసారపు సంపత్ శాలువా కప్పి అభినందించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ నిమ్మల సుధాకర్ పీడీ ఆశ్మాత్ సుల్తానా ఉపాధ్యయులు పాల్గొన్నారు

## చొప్పదండి వార్త

### ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

మల్యాల,ప్రభాతవార్త:



మల్యాల మండలంలోని తక్కల్లపల్లి సింగిల్ విండో ఆధ్వర్యంలో తక్కలపల్లి, కొంపల్లి, మ్యాడ పల్లి ,మానాల గ్రామాలలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం మల్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించారు, ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, రైతుల కోసం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం విక్రయించి సద్వినియోగం చేసుకోవాలని కోరారు, కార్యక్రమంలో తకలపల్లి విండో చైర్మన్ తోట్ల చంద్రశేఖర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు ఆనందరెడ్డి, మ్యాక లక్ష్మణ్, నరసింహారెడ్డి ,మంజుల, రంగు తిరుపతి, మరాటి సత్తయ్య, మిల్కూరి గంగారెడ్డి, చంద్రయ్య, ముదుగంటి రాజు, దిండు ప్రవీణ్, మరాఠీ బుచ్చిరెడ్డి, గంగారెడ్డి ,శంకర్ గౌడ్, అరుణ్ ,శ్రవణ్, సంజీవ్, విండో సీఈవో మనోజ్ కుమార్ పాల్గొన్నారు.

## మల్యాల మండల పంచాయతీ అధికారిగా శ్రీకాంత్

మల్యాల, ప్రభాతవార్త:



మల్యాల మండల పంచాయతీ అధికారిగా మల్యాల మేజర్ గ్రామ పంచాయతీ ఈవోగా విధులు నిర్వహిస్తున్న సంగ్నే శ్రీకాంత్ కు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు వెలుబడ్డాయి, ఈ మేరకు శ్రీకాంత్ సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఇదిలా ఉండగా మల్యాల మండల పంచాయతీ అధికారిగా పనిచేసిన ఎం ,ప్రవీణ్ ఫారెన్ సర్వీస్ లో భాగంగా హౌసింగ్ డిపార్ట్మెంట్ కు బదిలీ కావడంతో, ఆయన స్థానంలో శ్రీకాంత్ కు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి,కాగా బాధ్యతలు స్వీకరించిన శ్రీకాంత్ ను ఎంపీడీవో స్వాతి, మండల ఇంజనీరింగ్ ఏ ఈ ఇబ్రహీం, తో పాటు పలువురు పంచాయతీ కార్యదర్శులు మండల పరిషత్ అధికారులు అభినందించారు.

## కురిక్యాల ఘటనపై ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సీరియస్

### జిల్లా కలెక్టర్ పమేల సత్పతి, కమిషనర్ గౌస్ ఆలంతో ఫోన్లో మాట్లాడిన ఎమ్మెల్యే

గంగాధర,ప్రభాత వార్త:



గంగాధర మండల కురిక్యాల ప్రభుత్వ పాఠశాలలో యాకూబ్ పాషా అనే అటెండర్ విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన సంఘటనపై ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సీరియస్ అయ్యారు. జరిగిన సంఘటనపై ఆరా తీశారు. అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాలలో ఏడాది కాలంగా విద్యార్థునులపై వేధింపులు జరుగుతున్నా అధికారుల నిరక్ష ్యంగా వహించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, కమిషనర్ గౌస్ ఆలం తో ఫోన్లో మాట్లాడి ఆకృత్యానికి పాల్పడిన అటెండర్ యాకూబ్ పాషా ను విధుల నుండి తొలగించాలని కోరారు. సంఘటనతో ప్రత్యక్షంగా పరోక్షంగా సంబంధం ఉన్న ప్రతి ఒక్కరిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. బాధిత విద్యార్థులకు అండగా ఉంటామని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం భరోసా కల్పించారు.

# దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు

**-మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు**

**-వేములవాడ అర్బన్ మండలం మారుపాకలో**

**వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం**

వేములవాడ టౌన్, ప్రభాతవార్త:



దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు అన్నారు.వేములవాడ అర్బన్ మండలం మారుపాక గ్రామంలో ఐకెపి సంబంధించిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపూ రాకేష్, డైరెక్టర్లలతో కలిసి ప్రారంభించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పారదర్శకంగా కొనుగోలు జరపాలని రైతులను ఇబ్బంది పెడితే వెంటనే సమాచార ఇవ్వాలని అన్నారు. దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని, చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఎవరు కూడా ఆందోళన చెందవలసిన అవసరం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికారపు రాకేష్ ,అర్బన్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు పిల్లి కనకయ్య, డైరెక్టర్లు కత్తి కనకయ్య, ద్దైత కుమార్, విద్యాసాగర్, మాజీ సర్పంచ్ ముడికే చంద్రశేఖర్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ముడిగి నరేష్ నాయకులు ఎర్రం రాజు, గుగ్గిళ్ళ సత్తయ్య, పండుగ ప్రదీప్, రాములు చంద్రయ్య, మధు, దేవరాజ్, మూదం శ్రీనివాస్, బోనాల రమేష్, దూబ్బల మల్లేశం, తాడే శీను,బొమ్మ తిరుపతి మరియు మహిళా సంఘ నాయకులు, రైతులు .గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# కార్తీక సోమవారం సందర్భంగా శ్రీ భీమేశ్వర ఆలయంలో భక్తుల రద్దీ

వేములవాడ, ప్రభాతవార్త:



కార్తీక మాసం తొలి సోమవారం సందర్భంగా వేములవాడ శ్రీ భీమేశ్వరాలయంలో భక్తుల రద్దీ నెలకొంది. రాజన్న ఆలయంలో ఆర్జిత సేవలు నిలిపివేయడంతో శ్రీ భీమేశ్వరాలయంలో పెద్ద ఎత్తున భక్తులు కోడె మొక్కులు, అభిషేక పూజలు నిర్వహించారువివిధ ప్రాంతాల నుండి ఆదివారం సాయంత్రం నుండి పెద్ద ఎత్తున భక్తులు వేములవాడ రాజన్న దర్శనానికి తరలివచ్చారు.ఉదయం శ్రీ స్వామివారికి వేలాదిమంది భక్తులు మొక్కులు చెల్లించుకొని తరించారు.ఈ సందర్భంగా గండా దీపం, నిత్య కళ్యాణం, చండీ హోమం, సత్యనారాయణ వ్రతాలు, లింగార్చనలు వంటి పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. భక్తులు ఉసిరిచెట్టు కింద కార్తీక దీపాలు వెలిగించి, భక్తి శ్రద్ధలతో దీపారాధనలు చేశారు.ప్రతి కార్తీక సోమవారం శ్రీ స్వామివారికి మరియు అనుబంధ పరివార దేవతలకు ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు, లింగార్చనలు ఆలయ అర్చకులు మరియు వేదపండితులచే వైదికంగా నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు.భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దర్శనం చేసుకునేలా ఏర్పాటు చేసినట్లు ఆలయ ఈవో రమాదేవి తెలిపారు. ఉదయం ఆలయంలో తనిఖీ నిర్వహించిన ఈవో భీమేశ్వరాలయంలో భక్తుల కోసం ఏర్పాటుచేసిన వివిధ సౌకర్యాల గూర్చి భక్తుల అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు.

# అమర పోలీసు వీరుల త్యాగాలను అందరూ స్మరించుకోవాలి

**-వేములవాడ రూరల్ సీఐ శ్రీనివాస్**

**-వేములవాడ రూరల్ పోలీస్‌ల ఆధ్వర్యంలో విద్యార్థుల సైకిల్ ర్యాలీ**

వేములవాడ టౌన్, ప్రభాతవార్త:





పోలీస్ అమరవీరుల త్యాగాలు వెలకట్టలేని వని వేములవాడ రూరల్ సిఐ శ్రీనివాస్ అన్నారు పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా వేములవాడ రూరల్ మండలం హనుమాజీపేట గ్రామంలో విద్యార్థులతో సైకిల్ ర్యాలీ నిర్వహించారుఈ సందర్భంగా రూరల్ సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ కోసం అహర్నిశలు ప్రజా రక్షణ కోసం విధి నిర్వహణ ృలో అసువులు బాసిన పోలీస్ లను స్మరించుకోవటం మన బాధ్యత అని అన్నారు. అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని, సమాజం ఎప్పటికి వారి త్యాగాలు మరువబోదు అని అన్నారు.పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమాల్లో భాగంగా హన్మాజిపేట గ్రామం లో సైకిల్ ర్యాలీ నిర్వహించడం జరిగిందని రూరల్ ఎస్ ఐ వెంకట్రాజం తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, విద్యార్థులు మరియు వేములవాడ రూరల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**-ఏఎంసీ చైర్మన్ చేలుకల తిరుపతి**

రుద్రంగి ప్రభాత వార్త:



రైతులు కష్టపడి పండించిన వరి ధాన్యం, ఎక్కువ ధర ఇస్తామని నమ్మబలికే దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని రుద్ర0గి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి అన్నారు. వీరుని తండా లో ఫ్యాక్స్ చైర్మన్ ఏలేటి చిన్న రెడ్డి తో కలిసి రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చేలకల తిరుపతి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ చేలకల తిరుపతి, ఫ్యాక్స్ చైర్మన్ ఏలేటి చిన్నారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తోందని అన్నారు. రైతు బంధు, రైతు బీమా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కౌలు రైతులకు భరోసా వంటి పథకాలు దేశంలో మరెక్కడా లేవని , రైతులకు ఇబ్బంది కలగకుండా నేటి నుండే కొనుగోలు కేంద్రాల్ని ప్రారంభించామని, రైతులు వరి ధాన్యాన్ని నేరుగా కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు. రైతులు కల్లాల వద్దనే ధాన్యాన్ని ఎండబెట్టుకొని తేమ శాతం 17 దాటకుండా చూసుకోవాలని, ధాన్యం కొనుగోలులో తూనికల తారుమారు, రేట్ల విషయంలో అవకతవకలు జరుగుతే వెంటనే వ్యవసాయ అధికారుల దృష్టికి తీసుకువస్తే స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, మానాల మోహన్ రెడ్డి సహకారంతో పరిష్కరిస్తామని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చేలకల తిరుపతి, మానాల ఫాక్స్ చైర్మన్ ఏలేటి చిన్నారెడ్డి, ఐకెపి సెంటర్ ఇంచార్జ్ జ్యోతి, సిసి అశోక్, రైతులు మహిళలు అధికారులు పాల్గొన్నారు.

## వేములవాడ వార్త

# వారాల దేవయ్య కు నంది అవార్డు ప్రధానం చేసిన స్వాతి ఆర్ట్ క్రియేషన్స్

వేములవాడ టౌన్, ప్రభాతవార్త:



వేములవాడకు చెందిన కళాకారుడు వరాల దేవయ్య కు కళారంగానికి చేస్తున్న సేవలు గాను నంది అవార్డు స్వీకరించారు హైదరాబాద్ కు చెందిన స్వాతి ఆర్ట్ క్రియేషన్స్ ఆధ్వర్యంలో సినిమా,దూరదర్శన్, యూ ట్యూబ్ కళాకారులకు అవార్డులను ప్రధానం చేశారు. ఇందులో వేములవాడకు చెందిన వారాల దేవయ్య నటనకు గాను బంగారు నంది అవార్డు అందుకున్నారు. దర్శక నిర్మాత రేలంగి నరసింహారావు. సినీ దర్శకులు పసుపునురి శ్రీనివాస్, ప్రొడ్యూసర్ రామ్ సత్యనారాయణ, మరియు స్వాతి ఆర్ట్స్ అధినేత కేవై గిరిరాజు లు వారాల దేవయ్య ను సత్కరించి బంగారు నంది అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా దేవయ్య మాట్లాడుతూ ఎంతో మంది పేద సినీ టీవీ కళాకారులకు అవార్డులు ఇచ్చి ప్రోత్సహిస్తున్నందుకు గాను సంస్థ అధినేత కేవై గిరిరాజు కు కృతజ్ఞతలు తెలిపారు.

# రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**-రుద్రంగి మార్కెట్ కమిటీ చైర్మన్ చెలకల తిరుపతి**

చందుర్తి అక్టోబర్ 27 ప్రభాతవార్త:



రైతులు దళారులకు దాన్యం విక్రయించి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని రుద్రంగి మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి అన్నారు. చందుర్తి మండలంలో ఐకెపి ఆధ్వర్యంలో ఎన్గల్, మర్రిగడ్డ, జోగాపూర్, కిష్టంపేట సింగిల్ విండో ఆధ్వర్యంలో బండపల్లి, రామ్ రావు పల్లి గ్రామాలలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి స్థానిక నాయకులతో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆరుకాలం కష్టపడి పండించిన పంటలను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంంటి రామస్వామి మాజీ జెడ్పిటిసి నాగం కుమార్ సింగిల్ విండో మాజీ చైర్మన్ ముకుంద రెడ్డి ఏఎంసి డైరెక్టర్లు ఇందూరి మదు, ఏనుగుల లచ్చిరెడ్డి కరీం, సాయి నాయకులు పొద్దుపొడుపు లింగారెడ్డి, దూది శ్రీనివాసరెడ్డి, సంతపురి బాలు, లింగంపల్లి బాబు ఏపీఎం పవన్ కుమార్ సీఈఓ శ్రీ వర్ధన్ వ్యవసాయ విస్తీర్ణధికారి రమ్య,రైతులు పాల్గొన్నారు.

# ప్రకృతి వైద్యం, ఆయుర్వేదం పూర్వ వైద్య సంప్రదాయం

### డాక్టర్.శరణ్య యాదవ్

రామగిరి ప్రభాతవార్త:

సెంటినరీ కాలనీలోని నేచర్ క్యూర్ హెల్త్ కేర్ సెంటర్‌లో రెండు రోజుల పాటు డాక్టర్ శరణ్య ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ సహకారంతో ఉచిత నాచు రోపతి - ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి విశేష స్పందన లభించిందిఈ శిబిరంలో 150 మందికి ఉచితంగా చికిత్సలు చేసి, మందులు అందించారు. ప్రకృతి వైద్య నిపుణుడు డాక్టర్ శ్రీనివాస్ నేతృత్వంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో తమ ఆహ్వానాన్ని మన్నించి పేద ప్రజలకు ఉచితంగా వైద్యం చేసిన డాక్టర్ శరణ్య యాదవ్, డాక్టర్ శ్రీనివాస్ మరియు వారి వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపి, సన్మానం చేశారు. డాక్టర్ శరణ్య యాదవ్, డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రకృతి వైద్యం, ఆయుర్వేదం మన భారతీయ సంప్రదాయం అన్నారు. ఈ వైద్య పద్ధతులు మన వేదాలు, పురాణాల్లో కూడా చెప్పబడ్డాయనీ గుర్తు చేశారు. ప్రాచీన గ్రంథాల్లో కూడా సహజ చికిత్సల గురించి వివరంగా ఉందనీ, మానవ శరీరం పంచభూతాలతో భూమి, నీరు,



అగ్ని, గాలి, ఆకాశం తయారైందనీ, ఇవి సమతుల్యం లో ఉన్నప్పుడు మనం ఆరోగ్యంగా ఉంటామన్నారు. అసమతుల్యం అయితేనే రోగాలు వస్తాయి కాబట్టి ప్రకృతి వైద్యం ఆ సమతుల్యతను తిరిగి తీసుకురావడమే లక్ష్యంగా పని చేస్తుందనారు. ఇలాంటి సహజ చికిత్సలతో శస్త్రచికిత్స అవసరం లేకుండా దీర్ఘకాలిక వ్యాధులను కూడా నయం చేయవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అధ్యక్షులు మేకల మారుతి యాదవ్, మాజి జెడ్పిటిసి గంట రమణారెడ్డి, ఎల్ సి ఎఫ్ కోఆర్డినేటర్ శ్రీనివాస్, బర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## తన కొడుకు మృతికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలి

### -తమ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలి

### -మృతుడి తల్లి రాజేశ్వరి ఆవేదన

మంథని ప్రభాతవార్త:



తన కుమారుడు శీలం రాజకుమార్ మృతికి కారణమైన వారిపైన కఠిన చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని తల్లి శీలం రాజేశ్వరి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తన కొడుకు మృతికి కారణమైన వారి పేర్ల పై సైతం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన ఇప్పటివరకు వారి పైన ఎలాంటి కేసులు నమోదు కాలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. తన కొడుకుపై అక్రమంగా కేసు బనాయించి పోలీసులు చితకబాదారని మానసికంగా కృంగిపోయిన తన కొడుకు ఆత్మహత్య చేసుకుని అనుభవించి కన్నుమూశాడని తల్లి వెల్లడించింది తన కొడుకు పై అక్రమ కేసు బనాయించి శునకానందం పొందిన నాయకులపై తాము ఫిర్యాదు చేస్తే పోలీసులు పట్టించుకోవడంలేదని ఆమె విమర్శించారు తన కొడుకు ఆత్మహత్య ప్రయత్నం అనంతరం కొన్ని నెలలు హాస్పిటల్లో లక్షలు పెట్టినప్పటికీ తన కొడుకు బతకలేదని ఇప్పుడు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని తమను ఆదుకోవాలని పేర్కొన్నారు తన కొడుకు మృతికి కారణమైన నాయకులను కొత్త శ్రీనివాస్, గుండా పాపారావు, మూల పురుషోత్తం రెడ్డి లపైన ఇప్పటికైనా చర్యలు తీసుకొని తమకు పూర్తిస్థాయిలో న్యాయం చేయాలని ఆమె పోలీసులను వేడుకుంది.

## జన్మదినం రోజు సేవా కార్యక్రమాలు అభినందనీయం

రామగిరి ప్రభాతవార్త:



యువపారిశ్రామిక వేత్త, మంథని నియోజకవర్గ కల్చరల్ వాస్తవ్యులు బీజేపీ సీనియర్ నాయకులు రేండ్ల సనత్ కుమార్ జన్మదిన వేడుకలు మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వీర్లపల్లి గ్రామంలో ని ఈశ్వర కృప వృద్ధాశ్రమం లో వృద్ధుల సమక్షంలో కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేయడంతో పాటు 50కిలోల బియ్యాన్ని వృద్ధాశ్రమానికి అందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రామగిరి మండల మాజీ ప్రధాన కార్యదర్శి బండి రంజిత్ కుమార్, 8వ కాలనీ మండల అధ్యక్షులు ఆకుల శశి కుమార్ ,జిల్లా సీనియర్ నాయకులు మూకిరి రాజు, ఆకుల కుమార్ గౌడ్, ఐలవేని అనిల్ కుమార్, మంద సాయి ప్రణీత్, ఈశ్వర కృప వృద్ధ ఆశ్రమ నిర్వాహకులు మాధవరెడ్డి, వెంకటయ్య గౌడ్, గంట సత్తయ్య, ఆశ్రమ సిబ్బంది పాల్గొన్నారు.

## డిపార్ట్మెంటల్ స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం

రామగిరి ప్రభాతవార్త:



రామగుండం 3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని వర్క్ పీపుల్ స్పోర్ట్స్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం నందు ఏరియాలో పనిచేస్తున్న సింగరేణి ఉద్యోగులకు క్రికెట్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను ఏరియా పర్యావరణ అధికారి పి.రాజారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగులకు వివిధ క్రీడలలో పోటీలను నిర్వహిస్తుందన్నారు. కావున నిత్యం ఉద్యోగులు సాధన చేస్తూ, నైపుణ్యం సాధిస్తూ ముందుకెళ్లాలన్నారు. అంతేకాకుండా రీజినల్, కంపెనీ, కోల్ ఇండియా స్థాయిలలో నిర్వహించు పోటీలలో నైపుణ్యాన్ని ప్రదర్శించి ఏరియా పేరు నిలబెట్టాలని కోరారు. కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు గంగాధర్, శర్వాన్, డివైపిఎం వి.సునీల్ ప్రసాద్, గౌరవ కార్యదర్శి సాయిస్వరూప్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ జవ్వాజి అంజయ్య, తోపాటు ఇతర క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## వానరాన్ని మింగేసిన కొండ చిలువ

### -కేసనపల్లిలో వింత ఘటన

### -కొండ చిలువపై దాడి చేసి చంపిన కోతుల గుంపు

ముత్తారం, ప్రభాతవార్త, అక్టోబర్ 27:



కోతిని కొండ చిలువ మింగగా, ఆ కొండ చిలువను కోతుల గుంపు దాడి చేసి చం పిన ఘటన ముత్తారం మండలంలోని కేశ నపల్లి గ్రామంలో సోమవారం జరిగింది. గ్రామంలోని ఓ ఇంట్లోకి కొండ చిలువ ప్రవేశించింది. దాదాపు 7 అడుగులు ఉన్న ఈ కొండ చిలువ అక్కడే ఉన్న కోతిని నోట కరుచుకొని మింగుతుండగా, అది చూసిన కోతుల గుంపు వింత శబ్దాలతో అరుస్తూ కొండ చిలువపై దాడి చేశాయి. సహచర కోతిని విడిపించేందుకు ఎంత ప్రయత్నిం చిన చివరకు ఆ కొండ చిలువ కోతిని పూర్తిగా మింగేసింది. దీంతో ఆ కోతుల మంద అంతా కొండ చిలువపై దాడి చేసి చంపేశాయి. ఈ వింత ఘటనను అక్కడి వారు చూసి ఆశ్చర్యం వ్యక్తం చ

## ఓపెన్ హౌస్‌లో పాల్గొన్న గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు

గోదావరిఖని, ప్రభాతవార్త:



పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా రామగుండం కమిషనరేట్‌లో సోమవారం నిర్వహించిన ఓపెన్ హౌస్‌లో గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ఎన్‌సిసి క్యాడెట్స్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీసులు షీ టీమ్ స్టాల్, ట్రాఫిక్ కంట్రోల్ స్టాల్, హోమ్ వోట్ స్టాల్, సైబర్ క్రైమ్ సెక్యూరిటీ స్టాల్, బందోబస్త్ స్టాల్, డ్రగ్ ఎవేర్నెస్ స్టాల్, ఫింగర్ ప్రింట్ స్టాల్, డాగ్ ట్రైనింగ్ స్టాల్ వారికి వివరించారు.

## నేడు పోలీసుల సైకిల్ ర్యాలీ

### -ముత్తారం ఎస్ఐ ఎన్.రవికుమార్

ముత్తారం, ప్రభాతవార్త:

పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా నేడు ముత్తారం మండలంలో పోలీసు ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ జరుగనుందని ముత్తారం ఎస్ఐ ఎన్.రవికుమార్ తెలిపారు. మంగళవారం ఉదయం కాల్వశ్రీరాంపూర్ నుంచి బేగంపేట వయా ఇదులాపూర్ మీదుగా ముత్తారం మండలంలోని పోతారం, సర్వారం, లక్కారం, మచ్చుపేటల గుండా సైకిల్ ర్యాలీ కొనసాగుతుందని తెలిపారు. ఆసక్తి కలిగిన ముత్తారం మండల యువత ఇదులపూర్ క్రాస్ రోడ్డు వద్దకు ఉదయం 08:00 గంటలకు వచ్చి సైకిల్ ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## మంథనిలో ప్రవేట్ ఆసుపత్రిలను తనిఖీ చేసిన జిల్లా వైద్య అధికారి

మంథనిరూరల్ ప్రభాతవార్త:



మంథని పట్టణంలోని ప్రైవేటు ఆసుపత్రులను సోమవారం జిల్లా వైద్యాధికారి డాక్టర్ వి.వాణిశ్రీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మంథని పట్టణములో వివిధ ప్రైవేటు ఆస్పత్రులను, క్లినికల్ ల్యాబ్ లను ఈ సందర్భంగా ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రైవేట్ ఆసుపత్రులకు రిజిస్ట్రేషన్ ఉన్నదా టారిఫ్ బోర్డు ధరల పట్టిక ప్రదర్శించరా లేదా ఇతర నిబంధనలు పాటించు చున్నారా అనే వివరాలు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంథనిలో రెండు హాస్పిటల్ లకు రిజిస్ట్రేషన్ లేనట్టు గుర్తించామని, ఒక హాస్పిటల్ అడ్రస్ మారింది అని, రిజిస్ట్రేషన్ లో అడ్రస్ మార్పు చేసుకోలేదని గుర్తించి వారికి నోటీస్ లు జారీ చేశామని అని అన్నారు. ప్రైవేట్ ఆసుపత్రులు విధిగా తెలంగాణ క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్2010 మరియు రూల్స్ 2022 ప్రకారం తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి అని అన్నారు. లేనిచో వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంట ప్రోగ్రాం అధికారి డాక్టర్ రాములు వైద్య అధికారి డా. లక్ష్మీ భవానీ డిప్యూటీ మాస్ మీడియా అధికారి ఎస్.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# మాజీమంత్రి కొప్పుల అరెస్టు అప్రజాస్వామికం

గొల్లపల్లి, ప్రభాతవార్త :

అభివృద్ధిపై చర్చకు సిద్ధమా అని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ విసిరిన సవాల్ స్వీకరించి అంబేద్కర్ విగ్రహం వద్దకు వచ్చిన మాజీ మంత్రి కొప్పులను అరెస్టు చేయడం అప్రజాస్వామికమని కాంగ్రెస్ పార్టీ అసమర్థ పాలనకు అద్దం పడుతుందని బిఆర్ఎస్ పార్టీ నాయకులు అన్నారు. హైదరాబాదులో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ను అరెస్టు చేయడంతో గొల్లపల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు అనంతరం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశం లో మాజీ ఎంపీపీ నక్క శంకరయ్య మాట్లాడుతూ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సవాల్ విసరడంతో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అంబేద్కర్ విగ్రహం వద్దకు వచ్చారని చర్చకు రాకుండా తప్పించుకుని కొప్పులను అరెస్టు చేపించటం ఎంతవరకు సమంజసం అన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాల్సిన మంత్రులు కమిషన్ల కోసం కొట్టుకునే స్థాయికి వచ్చిందని ప్రజలు అన్ని గమనిస్తున్నారని జూబ్లీహిల్స్ ఎన్నికల్లో మీకు తగిన గుణపాఠం చెప్తారా అన్నారు.మాజీ ఎంపీపీ నక్క శంకరయ్య,బిఆర్ఎస్ పార్టీ మండల కోఆర్డినేటర్ బోయపోతు గంగాధర్, మాజీ ఏ ఎం సి వైస్ చైర్మన్ కనుకుట్ల లింగారెడ్డి, గొల్లపల్లి మాజీ ఉప సర్పంచ్ మారం రాజశేఖర్, మాజీ సర్పంచులు నల్ల శ్యామ్,మాజీ ఎంపీటీసీ గోలి లక్ష్మీ గంగారెడ్డి,గొస్కుల రాజన్న,గోవిందుల లావణ్య జల్పతి, బొల్లం గంగరాజం,మండల బిసి సెల్ అధ్యక్షులు బలభక్తుల కిషన్,మండల యూత్ అధ్యక్షులు చెవుల రవీందర్, ఉపాధ్యక్షులు కూన రాజేందర్,కార్మిక శాఖ అధ్యక్షులు సామల వీరస్వామి, నాయకులు కనుకుట్ల లింగారెడ్డి, బి ఆర్ ఎస్ వి మండల అధ్యక్షులు ఆవారి చందు,నాయకులు కోమల్ల జలందర్, కలకోట సత్యం, ఎరవేని కన్ను, పుట్టపాక సత్యం, సిద్దెంకి మల్లారెడ్డి, తాండ్ర కిరణ్,దావుల రాకేష్ తదితరులు పాల్గొన్నారు



## బుగ్గారం మండల ఎంపీడీవోగా సుమంత్

బుగ్గారం ప్రభాతవార్త:



బుగ్గారం మండల ఎంపీడీవోగా ఎం సుమంత్ సోమవారం బాధ్య తలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయంలోని మండల సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ అఫ్జల్ మియా, కార్యదర్శులు అక్బర్ సతీష్, అమీర్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకులు అరెస్ట్

పెగడపల్లి, ప్రభాతవార్త:



ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులకు చర్చకు రావాలని మాజీ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు సవాల్ విసిరిన సందర్భంగా సోమవారం హైదరాబాదులోని అంబేద్కర్ విగ్రహం దగ్గరికి మాజీ మంత్రి ఈశ్వర్ వెళ్తుండగా మార్గమధ్యలో ఈశ్వర్, బిఆర్ఎస్ నాయకులను పోలీసులు అరెస్టు చేసి ఆయా పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మార్గ మధ్యలో పోలీసులు అరెస్ట్ చేయడానికి తీవ్రంగా ఖండించారు.బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లోకమల్లారెడ్డి, నాయకులు ఐరుగురాల ఆనందం, గాజుల గంగాధర్, మడిగ ల తిరుపతి, కాసెట్టి వీరేశం, ఉప్పులంచ లక్ష్మణ్, రాజు అంజనేయులు తదితరులు ఉన్నారు.

## పెగడపల్లి ఎంపీడీవోగా ప్రేమ్ సాగర్ బాధ్యతలు స్వీకరణ

పెగడపల్లి, ప్రభాతవార్త:



పెగడపల్లి ఎంపీడీవోగా ప్రేమ్ సాగర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. పెగడపల్లిలో పనిచేసిన ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి కరీంనగర్ బదిలీ కాగా ఆయన స్థానంలో గ్రూప్ వన్ ఫలితాల్లో ఎంపీడీవో గా నియమితులైన ప్రేమ్ సాగర్ బాధ్యతలు స్వీకరించారు. ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన ప్రేమ్ సాగర్ కు ఆఫీస్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

## వైభవంగా అమ్మవారికి మనసారే .. మనసారా

ధర్మపురి, ప్రభాతవార్త:



శ్రీ శైవ క్షేత్ర వనిత శక్తి మండల శాఖ ఆధ్వర్యంలో ధర్మపురి క్షేత్రంలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయంలో మన అమ్మకు మనసారే.. మనసారా కార్యక్రమాన్ని సోమవారం వైభవంగా నిర్వహించారు. మొదటగా మహిళలు చీర, సారే, ఒడిబియ్యంతో అమ్మవారి నామ సంకీర్తనలతో ఊరేగింపు నిర్వహిస్తూ, శ్రీ వేణుగోపాలస్వామి ఆలయానికి చేరుకున్నారు. అనంతరం సంకల్ప పూజలు నిర్వహించి, అమ్మవారికి చీర, సారే, ఒడి బియ్యం సమర్పించారు. లోక కళ్యాణం కోసం ప్రతినెల ఒక ఆలయంలో ఇట్టి కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు సదరు మహిళా భక్తులు తెలిపారు.

## రామలింగేశ్వర స్వామి ఆలయంలో రుద్రాభిషేకం

ధర్మపురి, ప్రభాతవార్త:



కార్తీకమాసం సందర్భంగా ధర్మపురి క్షేత్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం సాయంత్రం స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించారు. అర్చకులు,వేద పండితులు స్వామివారికి పూజలు నిర్వహించి చిన అనంతరం దేవస్థానం ఆవరణ చుట్టూ దీపాలను వెలిగించి అనంత దీపోత్సవ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ జక్కు రవీందర్, పాలక మండలి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## కొప్పుల ఈశ్వర్ అరెస్టులపై బిఆర్ఎస్ నాయకుల నిరసన



బుగ్గారం ప్రభాతవార్త:మాజీ సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అరెస్టుపై బిఆర్ఎస్ నాయకులు మండల కేంద్రంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు గాలిపెల్లి మహేష్ పాత్రికే యులతో మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ విసిరిన సవాలను స్వీకరించి సోమవారం హైదరా బాదులో ట్యాంక్ బండ్ వద్ద అంబేద్కర్ విగ్రహం ముందు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో చేరుకొని కాంగ్రెస్ పార్టీ దౌర్జన్యాలను దొంగ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేస్తున్న మోసాలను నిలదీస్తున్న సందర్భంలో అక్రమంగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ను అరెస్టుకు సరికాదని నిరసన వ్యక్తం చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గాలిపెల్లి మహేష్, మండల బిఆర్ఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ధర్మపురి వార్త

## సేవింగ్ ఖాతా బీమా చెక్కు అందజేత

గొల్లపల్లి, ప్రభాతవార్త :



యూనియన్ బ్యాంక్ లో సేవింగ్ ఖాత కలిగి బీమా సదుపాయం పొందిన వారు ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులకు సోమవారం యూనియన్ బ్యాంకులో బీమా చెక్కులను మేనేజర్ అవినాష్ అందజేశారు. మండలంలోని ఇస్రాజ్పల్లి గ్రామానికి చెందిన ముత్తె లచ్చయ్య, బొమ్మెన రాజలింగు యూనియన్ బ్యాంకు లో సేవింగ్ ఖాతా కలిగి జేజేబివై బీమా సదుపాయం పొందారు వారు ఇటీవల మృతిచెందగా వారి కుటుంబ సభ్యులకు రెండు లక్షల రూపాయల చొప్పున బీమా చెక్కులను యూనియన్ బ్యాంకు మేనేజర్ అవినాష్ చేతుల మీదుగా అందజేశారు. అదే గ్రామానికి చెందిన వడ్లకొండ రాజయ్య పి ఎం ఎస్ బి వై భీమా పొందారు ప్రమాదంలో ఒక కాలు పూర్తిగా తొలగించి అంగవైకల్యం పొందగా లక్ష రూపాయల బీమా చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా మేనేజర్ అవినాష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అతి తక్కువ ప్రీమియంతో అందించే బీమా పథకాలను బ్యాంకు ఖాతా కలిగిన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ మేనేజర్ అవినాష్,ఫీల్డ్ ఆఫీసర్ ఆయుష్,అసిస్టెంట్ మేనేజర్ జస్వంత్,క్యాషియర్ లాస్య,ఎఫ్ ఎల్ సి మధుసూదన్,సిఎఫ్ఎల్ రమేష్,వెంకటేష్,బిసి బత్తుల శ్రీనివాస్,రాజేశం, మున్నీబాయ్ పాల్గొన్నారు.

## వీధి కుక్కల బెడద తొలగించాలని వినతి

గొల్లపల్లి, ప్రభాతవార్త :



గొల్లపల్లి మండల కేంద్రంలో వీధి కుక్కల బెడదతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బయటకి వెళ్లాలంటే భయం భయంగా వెళ్తున్నారని కుక్కలను సంరక్షణ కేంద్రానికి తరలించాలని లేదా ఇతర ప్రాం తాలకు తరలించారని గ్రామానికి చెందిన యువ సబర్మతి యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు జిల్లా కేంద్రంలోని ప్రజావాణిలో అందించిన వినతి పత్రం లో కోరారు.మండల కేంద్రంలో కొద్ది రోజులుగా వీధి కుక్కల సంతతి పెరిగిందని దానివల్ల పిల్లలు, పెద్దలు బయటికి వెళ్లాలంటే భయపడు తున్నారన్నారు. రేబీస్ వ్యాధి వల్ల ఇటీవల పిల్లలు చనిపోయిన సంఘటనలు ఉన్నాయని అధికారులు స్పందించి వీధి కుక్కలను వాటి సంరక్షణ కేంద్రా నికి తరలించాలని బర్త్ కంట్రోల్ ఆపరేషన్ చేయడం వల్ల సంతతి పెరగడం ఆగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో యూత్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

-మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్



పెగడపల్లి,ప్రభాతవార్త:దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ రైతులకు సూచించారు. మండలంలోని నంచర్ల, పెగడపల్లి గ్రామాలలో సోమవారం సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. సందర్భంగా రాములు గౌడ్ మాట్లాడుతూ రైతులు తాము పండించిన వరి పంటను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని సూచించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ సత్తిరెడ్డి, నాయకులు వోరుదల శ్రీనివాస్, కడారి తిరుపతి, తడగొండ రాజు, పూసల తిరుపతి, చాట్ల విజయభాస్కర్, లక్ష్మీ రాజం, ఎల్లయ్య, సీతవోలు మధుకర్, గోపాల్ రెడ్డి, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో ఓపెన్ హౌస్

◆పాల్గొన్న 1000 మంది విద్యార్థులు

◆ద్యార్థులను ఆకట్టుకున్న డాగ్ స్క్వాడ్ ప్రదర్శన

**పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:**

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా రామగుండం పోలీస్ కమీషనరేట్ హెడ్ క్వార్టర్స్‌లో ఓపెన్ హౌస్‌ను సోమవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా సిపి అంబర్ కిషోర్ హాజరై పెద్దపల్లి డిసిపి కరుణాకర్, మంచిర్యాల డిసిపి భాస్కర్‌తో కలిసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. గోదావరిఖనిలోని వివిధ పాఠశాలల, కళాశాలల విద్యార్థినీ విద్యార్థులు దాదాపు 1000 మంది ఈ ఓపెన్ హౌస్ కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థినీ విద్యార్థులకు ప్రజా రక్షణ, భద్రతకు సంబంధించిన పోలీసు చట్టాలు, పోలీసు విధులపై, షీ టీమ్స్, భరోసా సెంటర్స్, కమ్యూనికేషన్ సిస్టం, ఫింగర్ ప్రింట్ డివైస్‌ల వల్ల కలిగే ఉపయోగాల గురించి అవగాహన కల్పించారు. బీడీ టీమ్ ఎక్విప్మెంట్, డాగ్ స్క్వాడ్, ట్రాఫిక్ ఎక్విప్మెంట్, రోడ్డు ప్రమాదాలు, స్పీడ్ లేజర్ గన్, ట్రాఫిక్ రూల్స్, ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు నిబంధనలు, సైబర్ నేరాలు, పోలీసులు ఉపయోగిస్తున్న సాంకేతికత, షీటీమ్, భరోసా, గంజాయి ఇతర మత్తు పదార్థాలకు సంబంధించిన కిట్, తదితర స్టాల్స్ ఏర్పాటు చేసి సంబంధిత అధికారులు సిబ్బంది విద్యార్థులకు పూర్తిస్థాయిలో వివరించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ పోలీసులు కేవలం నేరస్థులను పట్టుకోవడానికే కాదు, సమాజంలో శాంతి భద్రతలు, చట్టపరమైన అవగాహన పెంపు కోసం నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. ఇందులో భాగంగా ప్రతి విద్యార్థి పోలీస్ వ్యవస్థ ఎలా పనిచేస్తుందో, సమాజంలో



భద్రత ఎలా సాధ్యమవుతుందో తెలుసుకోవాలని సూచించారు. అనంతరం స్నిఫర్ డాగ్స్ తమ ప్రతిభతో ఆకట్టుకోగా, విద్యార్థులు ఆసక్తిగా వీక్షించారు. విద్యార్థుల్లో చట్టపరమైన అవగాహన పెంపు, పోలీస్ వ్యవస్థపై సానుకూల దృక్పథం కలిగించే లక్ష్యంతో కమీషనరేట్ పోలీస్ చేపట్టిన ఈ ఓపెన్ హౌస్ విద్యార్థులను ఉత్సాహపరిచింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ శ్రీనివాస్, ట్రాఫిక్ ఎసిపి శ్రీనివాస్, ఆర్ ఎసిపి ప్రతాప్, సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనా రెడ్డి, రామగుండం సిఐ ప్రవీణ్ కుమార్, కమ్యూనికేషన్ ఇన్స్పెక్టర్ రాం ప్రసాద్, ఐటి కోర్ ఇన్స్పెక్టర్ చంద్ర శేఖర్ గౌడ్, ఫింగర్ ప్రింట్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఆర్ఐలు దామోదర్ శ్రీనివాస్, వామన మూర్తి, శేఖర్, మల్లేశం, సంపత్, షీ టీమ్స్ ఎస్ఐలు, రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు పోచలింగం, ఆర్ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వేములవాడ ఆలయ అభివృద్ధి, విస్తరణ పనులను పరిశీలన

**వేములవాడ, ప్రభాతవార్త:**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో విటిఎడిఎ ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి, విస్తరణ పనులను జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ క్షేత్ర స్థాయిలో సోమవారం పరిశీలించారు. ఆలయ విస్తరణలో భాగంగా ప్రణాళిక ప్రకారం ఇప్పటి వరకు చేపట్టిన కూల్చివేత పనులను ఆలయ, ఆర్‌అండ్‌బి అధికారులు ఇన్‌ఛార్జి కలెక్టర్‌కు వివరించారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రచార రథం, ఆలయం ముందు రహదారి విస్తరణ, తదితర అభివృద్ధి పనులను పరిశీలించి, పనుల పురోగతిని సంబంధిత శాఖల అధికారులను ఆమె అడిగి తెలుసుకున్నారు. పనులను వేగవంతం చేయాలని సూచించారు. అనంతరం బద్ది పోచమ్మ ఆలయ విస్తరణ పనులను ఇన్‌ఛార్జి కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీ లించారు. ప్రగతిలో ఉన్న పనుల వివరా లను, కల్పించబోయే సౌకర్యాల గురించి సంబంధిత అధికారులు ఇన్‌ఛార్జి కలెక్టర్‌కు వివరించారు. సందర్శనలో ఈఓ రమాదేవి, ఆర్డీఓ రాధాబాయి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత, ఆర్‌అండ్‌బి ఈఈ నరసింహచారి, విటిఎడిఎ సిపిఓ అన్సారీ, నీటి పారుదల శాఖ ఈఈ కిషోర్, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, తహశీల్దార్ విజయ ప్రకాష్ రావు తదితరులున్నారు. అదేవిధంగా విటిఎడిఎ ఆధ్వర్యంలో జరు గుతున్న వేములవాడ గుడి చెరువు బండ్ అభివృద్ధి పనులను ఇన్‌ఛార్జి కలెక్టర్ పరిశీలించారు. నిర్మాణం పనులు ఎప్పుడు ప్రారంభించారో అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు జరిగిన పనులను పరిశీలించి, మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఇన్‌ఛార్జి కలెక్టర్ వెంట పర్యాటక సంస్థ ఎస్ఈ సరిత, విటిఎడిఎ అన్సారీ, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, తహశీల్దార్ విజయ ప్రకాష రావు తదితరుల్నారు.

# మాదక ద్రవ్యాలకు అలవాటు పడితే అన్ని అనార్థలే

**జిల్లా సీనియర్ సివిల్ జడ్జి (డిఎల్ఎస్ఏ) స్వప్నారాణి**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



మాదక ద్రవ్యాలకు అలవాటు పడితే అన్ని అనార్థలేనని జిల్లా సీనియర్ సివిల్ జడ్జి (డిఎల్ఎస్ఏ) స్వప్నారాణి అన్నారు. సోమవారం పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయ ఆవరణలో జిల్లా నశాముక్త్ భారత్ అభియాన్ కమ్యూనిటీ ఎడ్యుకేటర్ శ్యామల ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాలతో కలిగే నష్టాలపై అవగాహన కల్పించేలా ముగ్గుల పోటీలు నిర్వహించారు. మహిళలు డ్రగ్స్ మూలంగా సమాజంలో కోల్పోతున్న జీవితాలకు అద్దం పట్టేవిదంగా వేసిన రంగవళ్ళులు చూపరులను అలరించాయి. ఈ సందర్భంగా ముఖ్య అధితిగా జిల్లా సీనియర్ సివిల్ జడ్జి (డిఎల్ఎస్ఏ) స్వప్నారాణి హాజరై మాట్లాడారు. మాదక ద్రవ్యాల రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు సంఘటితంగా పోరాటం చేయాలని, భవిష్యత్ తరాలకు డ్రగ్స్ మహమ్మారి నుండి విముక్తి కలిగించాలని అన్నారు. యువత చెడు వ్యసనాలకు ఆకర్షితులై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, డ్రగ్స్ భూతాన్ని కూకటి వేళ్ళతో పెకిలించి భావితరాలకు మాదకద్రవ్యాల రహిత సమాజం కోసం పాటుపడాలన్నారు. అనంతరం డ్రగ్స్ మహమ్మారి నష్టాలపై వేసిన ముగ్గులను పరిశీలించి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జనరల్ స్పెషలిస్ట్ సుచరిత, మెప్మా ఇన్చార్జి టిఎంసి స్వప్నతోపాటు మెప్మా మహిళా సిబ్బంది పాల్గొన్నారు.

# అమ్మవారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్

**వేములవాడ, ప్రభాతవార్త:**

హైదరాబాద్ జూబ్లీ హిల్స్ నియోజక వర్గంలోని ఎర్రగడ్డ డివిజన్‌లోని శ్రీశ్రీశ్రీ బంగారు మైసమ్మ అమ్మవారిని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సోమవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరినీ చల్లంగా చూడాలని వేడుకున్నారు.



# పారదర్శకంగా మద్యం దుకాణాల టెండర్ లక్కీ డ్రా

**-కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:**




మద్యం దుకాణాల టెండర్ లక్కీ డ్రా పారదర్శకంగా నిర్వహించామని కలెక్టర్ పమేలా సత్పతి స్పష్టం చేశారు. జిల్లాలో 2025 2027 సంవత్సరం వరకు కొనసాగనున్న మద్యం షాపుల టెండర్ల ఓపెన్ డ్రా ప్రక్రియ కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆధ్వర్యంలో సోమవారం జరిగింది. జిల్లాలో మొత్తం 94 మద్యం దుకాణాలకుగాను గీత కార్మికులకు 17, ఎస్సీలకు 9 రిజర్వేషన్ ప్రకారం కేటాయించారు. సెప్టెంబర్ 26వ తేదీన టెండర్ నోటిఫికేషన్, అప్లికేషన్లు స్వీకరణ మొదలుపెట్టి దరఖాస్తులు అక్టోబర్ 23వ తేదీ వరకు స్వీకరించారు. మొత్తం 2,730 దరఖాస్తులు వచ్చాయి. డిసెంబర్ 01 వ తేదీ నుంచి నూతన లైసెన్సులతో మద్యం దుకాణాలు కొనసాగనున్నాయి. కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ అధికారి వి. శ్రీనివాసరావు, ఎక్సైజ్ సీఐలు, ఎస్ఐ లు పాల్గొన్నారు.

# జిల్లాలోని మద్యం దుకాణాల లైసెన్స్ దారుల ఎంపిక

**-డ్రా పద్ధతి ద్వారా ఎంపిక చేసిన కలెక్టర్**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



జగిత్యాల జిల్లా కలెక్టర్ సమక్షంలో జగిత్యాల విరూపాక్షి గార్డెన్‌లో ఎ 4 దుకాణాల వైన్ షాపుల కోసం డ్రా నిర్వహించారుఎ 4 దుకాణాల మద్యం దుకాణాల కోసం లాట్ల డ్రాను సోమవారం జగిత్యాల జిల్లా కలెక్టర్ సమ క్షంలో జగిత్యాల పట్టణంలోని విరూపాక్షి గార్డెన్ లో నిర్వహించారు. డ్రా నిర్వహణ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీస్ లు పెద్ద ఎత్తున బందోబస్తు చర్యలు చెపట్టారు. రాష్ట్ర ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్ , జగిత్యాల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, దరఖాస్తులు గత నెల 26 నుండి ఈ నెల 23 వరకు జగిత్యాల లోని ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్‌లో స్వీకరించబడ్డాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూజిల్లాలో మొత్తం 71 మద్యం దుకాణాలకు డ్రా నిర్వహిస్తుండగా, 1966 దరఖాస్తులు వచ్చాయని వెల్లడించారు. 71 మద్యం దుకాణాలలో ఎస్ సి సామాజిక వర్గానికి 8, గౌడ వర్గానికి 14, ఓపెన్ కేటగిరీలో 49 మద్యం దుకాణాలు కేటాయించడం జరిగిందని వివరించారు. ఎంపికైన నూతన నిర్వాహకులు డిసెంబర్ 1 నుండి కొనసాగుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రొహిబిషన్ , ఎక్సైజ్ సూపరింటెండెంట్ సత్యనారాయణ , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు ప్రభుత్వం

**రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూం**

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు ప్రభుత్వమని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. అంతర్గాం మండలంలోని పొట్యాల, మద్దిర్యాల, పాలకుర్తి మండల కేంద్రంలో రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే సోమవారం ప్రారంభించారు. రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. రైతుకు మేలు చేసే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు విక్రయించి మద్దతు ధర పొందాలని అన్నారు. దళారులకు విక్రయించి మోసపోవద్దని సూచించారు. ప్రతిపక్షాలు కాంగ్రెస్ ప్రభుత్వంపై చేస్తున్న అసత్యపు ఆరోపణలను నమ్మవద్దని అన్నారు. రైతుల సంక్షేమానికి ఎల్లవేళలా కట్టుబడి కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి మనాలీ ఠాకూర్, అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలున్నారు.



# నేత్రదానంతో ఇద్దరు అంధులకు వెలుగులు ప్రసాదించవచ్చు

**సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:




నేత్రదానంతో ఇద్దరు అంధులకు వెలుగులు ప్రసాదించవచ్చని సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి అన్నారు. గాంధీ నగర్ ఎండి2 క్వార్టర్‌లో నివసించే కాకి సీతారత్నం (77) మరణించగా కుటుంబ సభ్యులు సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేత్రదానం చేశారు. సోమవారం సీతారత్నం సంస్మరణ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి మృతురాలి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. బంధు మిత్రులకు నేత్ర, అవయవ, శరీర దానాలపై అవగాహన కల్పించారు. అనంతరం నేత్ర దాత కుటుంబ సభ్యులు భర్త సత్యనారాయణ, కొడుకు రాంబాబు, కూతుర్లు వెంకటలక్షి ్మ, సుజాత అభినందన జ్ఞాపిక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కమాన్పూర్ లైన్స్ క్లబ్ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, గంధం సాంబ శివ నాయుడు, సదాశయ ఫౌండేషన్ కోశాధికారి చంద్రప్రకాష్, బాధ్యులు రాజ మహేందర్ రెడ్డి, ముఖ్య సలహాదారులు నూక రమేష్, కార్యదర్శి భీష్మాచారి, ప్రచార కార్యదర్శి కే.ఎస్.వాసు, సలహాదారులు లగిశెట్టి చంద్రమోళి, మారెల్లి రాజిరెడ్డి, పెద్దపెల్లి జిల్లా మహిళా అధ్యక్షురాలు వెల్ది కవిత, కాలనీ పట్టణ అధ్యక్షులు అనంతరాములు కమాన్పూర్ లైన్స్ క్లబ్ కార్యదర్శి నల్లవెల్లి శంకర్, కోశాధికారి డాక్టర్ విజయకుమార్, అభినందించారు. సీతారత్నం అకాల మరణం పట్ల ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

# ఓపెన్ హౌస్‌లో పాల్గొన్న గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు

గోదావరిఖని, ప్రభాతవార్త:




పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా రామగుండం కమిషనరేట్‌లో సోమవారం నిర్వహించిన ఓపెన్ హౌస్‌లో గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ఎన్‌సిసి క్యాడెట్స్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీసులు షీ టీమ్ స్టాల్, టాఫిక్ కంట్రోల్ స్టాల్, హోమ్ వోట్ స్టాల్, సైబర్ క్రైమ్ సెక్యూరిటీ స్టాల్, బందోబస్త్ స్టాల్, డ్రగ్ ఎవేర్నెస్ స్టాల్, ఫింగర్ ప్రింట్ స్టాల్, డాగ్ ట్రైనింగ్ స్టాల్ వారికి వివరించారు.

# రైతులు జాగ్రత్తగా ఉండాలి

**వరి కోత పనులు వాయిదా వేసుకోవాలి**

**భారీ వర్షాలు కురిసే అవకాశం**

**జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**అధిక వర్షాలు ఉన్నందున రైతులు జాగ్రత్తగా ఉంటూ వరి కోతలు వాయిదా వేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ పేర్కొన్నారుజిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయం, ఉండి సోమవారం జిల్లా అధికారి భాస్కర్ మాట్లాడుతూమొంథా తుఫాను ప్రభావంతో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా వాతావరణ శాఖ (ఐఎండి) భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. ఈ నేపథ్యంలో రైతులు మరియు వరి కోత యంత్రాల (హార్వెస్టర్) యజమానులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.జిల్లాలో వర్షాలు విస్తారంగా కురిసే అవకాశం ఉన్నందున, ఇప్పటికే పంటలు కోతకు సిద్ధంగా ఉన్న రైతులు తాత్కాలికంగా కోత పనులను వాయిదా వేసుకోవడం ద్వారా ధాన్యం నాణ్యతను కాపాడుకోవాలని సూచించారు. అలాగే వర్షాలు తగ్గిన తరువాత మాత్రమే కోత పనులు ప్రారంభించాలన్నారు.రైతులు వాతావరణ సూచనలను గమనిస్తూ వ్యవసాయ శాఖ సూచనలను పాటించాలన్నారు.

# రైతుల అప్రమత్తంగా ఉండాలి

**రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

అకాల వర్షాలు ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి పేర్కొన్నారు..సోమవారం పత్తి , ధాన్యం, మొక్కజోన్న వంటి పంటల కొనుగోలు పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించిన మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి,తుమ్మల నాగేశ్వర రావుతుఫాన్ కారణంగా కురిసే అకాల వర్షాలతో పంట నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు పాటించాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి సోమవారం హైదరాబాద్ నుంచి పత్తి , ధాన్యం, మొక్కజోన్న వంటి పంటల కొనుగోలు పై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు, సీఎస్ కే. రామ కృష్ణారావు, ఇతర రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి జగిత్యాల సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే 2 రోజుల పాటు తుపాన్ ప్రభావంతో మన రాష్ట్రంలో అకాల వర్షాలు కురిసే అవకాశం ఉందని అన్నారు. . .మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ తుఫాన్ ప్రభా వంతో రాబోయే 2 రోజుల పాటు తూర్పు తెలంగాణ ప్రాంతంలో భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున పంట కోతలు వాయిదా వేయాలని మంత్రి రైతులకు విజ్ఞప్తి చేశారు. కోతలు చేసిన మొక్కజోన్న, వరి వంటి పంటలు నాణ్యతా ప్రమాణాలు ఉంటే వెంటనే కాంటా వేసి కొనుగోలు చేయాలని, పంట తరలింపుకు వాహనాల సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు.



# నూతన ఎంపిడివోగా బాధ్యతల స్వీకరణ

చెన్నారావుపేట, అక్టోబర్ 27, ప్రభాతవార్త



చెన్నారావుపేట మండల నూతన ఎంపిడివోగా వెంకటసాయిశివానంద్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇటీవలే ఇక్కడ ఎంపిడివోగా పనిచేసిన శ్రీవాని పదోన్నతిపై జిల్లా కేంద్రానికి వెళ్లారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం నూతన ఎంపిడివోల నియామకంలో బాగంగా చెన్నారావుపేటకు నూతన ఎంపిడివో వెంకటసాయిశివానంద్‌ను నియమించింది. కలెక్టర్ ఆదేశాల మేరకు బాధ్యతలు చేపట్టారు. నూతన ఎంపిడివోను కార్యాలయం సిబ్బంది, ఉపాధిహామి ప్రస్తుత ఏపీడి శ్రీవాణి, పంచాయతీ కార్యదర్శులు ఎంపిడివోకు బోకే అందించి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ పర్వీన్, జూనియర్ అసిస్టెంట్ అనిల్, టైపిస్టు రజిత, హౌజింగ్ ఏఈ భవ్య, పంచాయతీ కార్యదర్శులు గొడిశాల వికాస్‌గౌడ్, శ్యామ్, శ్రీనాథ్, నిట్టు, చేరాలు, మహేష్, ప్రమీళ, అనిత, మమత తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

చెన్నారావుపేట, అక్టోబర్ 27, ప్రభాతవార్త



మండలంలోని కాల్‌నాయక్‌తండా గ్రామంలో మృతుడి కుటుంబానికి దాతలు ఆర్థిక సహాయం అందించారు. గ్రామానికి చెందిన జోగ్య ఇటీవలే మృతిచెందారు. ఈ మేరకు స్థానికులు, యువకులు మృతుని కుటుంబాన్ని పరామర్శించి తమవంతు సహాయంగా 11300రూ. అందించి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో గుగులోతు కిషన్, బాదావత్ వీరన్న, భూక్య రమేష్, బానోతు వీరు, గుగులోతు తిరుపతి, గుగులోతు లచ్చిరామ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# లిక్కర్ లక్కీడ్రా లో దంపతులకు వరించిన అదృష్టం

నర్సంపేట, అక్టోబర్ 27, ప్రభాతవార్త



2025-27 నూతన మధ్యం పాలసీలో భాగంగా సోమవారం నిర్వహించిన లక్కీడ్రాలో నర్సంపేటకు చెందిన దంపతులు గంప రాజేశ్వర్ అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. గంప రాజేశ్వర్‌గౌడ్ ఆయన సతీమణి గంప సాంబలక్ష్మిలకు షాపు నెంబర్-5, 38 షాపులు లక్కీడ్రాలో వరించగా మరో షాపు తమ అనుచరుడి పేరుతో లక్కీ డ్రాలో పొందాడు. మూడు షాపులు రావడంతో దంపతులతో పాటు తమ కుటుంబ సభ్యులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# రామన్నపేటలో యువతి అదృశ్యం

చందుర్తి అక్టోబరు27: ప్రభాతవార్త:



చందుర్తి మండలం రామన్నపేట గ్రామానికి చెందిన ఏరెడ్డి అక్షయ (21)అనే యువతి అదృశ్యమైనట్లు చందుర్తి ఎస్సై రమేష్ సోమవారం తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం యువతి ఈ నెల 24 ఇంజనీరింగ్ కాలేజీకి కరీంనగర్ కు వెళ్తున్నానని చెప్పి ఇంట్లో నుంచి వెళ్ళింది. ఇంటికి తిరిగి రాకపోవడంతో ఫోన్ చేస్తే ఫోన్ స్విచాఫ్ వచ్చింది. తల్లిదండ్రులు బంధువులకు ఫోన్ చేసిన ఆచూకీ లభ్యం కాలేదు.తన కూతురు అదృశ్యమైనట్లు తండ్రి శ్రీనివాసరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జిల్లెల రమేష్ తెలిపారు.

# నిర్దాక్షిణ్యంగా బాలికపై దాడి

**నిందితుడికి 10 ఏళ్ల జైలు శిక్ష**

**పోక్సో, ఎస్సీ, ఎస్టీ చట్టాల కింద తీర్పు..**

**కోర్టు ముందు నిలబడలేని వాస్తవాలు**

కొడిమ్యాల, ప్రభాతవార్త:

మానవత్వం మర్చిపోయి మైనర్ బాలికపై లైంగిక దాడి చేసిన నిందితుడికి కోర్టు కఠిన శిక్ష విధించింది. ఈ ఘటన కొడిమ్యాల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. నిందితుడు లంక దాసరి మల్లేశం (30) అనే వ్యక్తి 2021లో ఒక మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడగా బాధితురాలి కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోక్సో చట్టం, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేశారు. అప్పటి డీఎస్పీ ప్రకాష్ ఆధ్వర్యంలో దర్యాప్తు చేసి పబ్లిక్ ప్రాసిక్యూటర్ మల్లేశం గౌడ్ కోర్టులో సాక్ష్యాధారాలను బలంగా సమర్పించారు. విచారణ అనంతరం గౌరవ న్యాయమూర్తి 1వ అదనపు జిల్లా !! సెషన్స్ జడ్జి శ్రీ నారాయణ నిందితుడిని దోషిగా తేల్చి 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ. 25,000 జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. ఈ కేసు విజయవంతంగా ముగియడంలో డీఎస్పీ ప్రకాష్, సీఎంఎస్ ఎస్ఐ శ్రీకాంత్, కోర్ట్ కానిస్టేబుల్ కె.వి.సాగర్, సీఎంఎస్ కానిస్టేబుల్స్ రాజు నాయక్, ఎం.కిరణ్ కుమార్ లు కీలక పాత్ర పోషించారు. వీరిని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ అభినందించారు.

# ఆగ్రో ఫారెస్ట్రీ మోడల్ ప్లాంటేషన్‌ను ప్రారంభం

**మొక్కలు నాటిన సింగరేణి డైరెక్టర్**



**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 1 ఏరియాలో ఆగ్రో ఫారెస్ట్రీ మోడల్ ప్లాంటేషన్‌ను ప్రారంభించిన సంస్థ డైరెక్టర్ పిపి కొప్పుల వెంకటేశ్వర్లు శనివారం ప్రారంభించారు. సింగరేణి ఆర్జీ 1 జీఎం డి.లలిత్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక రాపిడ్ గ్రావిటీ ఫిల్టర్ బెడ్, జిడికె 1, 3వ ఇంక్లయిన్ సమీపంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ సింగరేణి బొగ్గు తీసే క్రమంలో భాగంగా కొంత పర్యావరణ విధ్వంసం జరుగుతుంటుందని, దానికి ప్రత్యామ్నాయంగా విరివిగా మొక్కలు నాటి సింగరేణిలో పర్యావరణ పరిరక్షణకు ఎంతో ప్రాముఖ్యతను ఇచ్చి ఇప్పటికే సుమారు 15 వేల హెక్టార్లలో సుమారు 7 కోట్ల మొక్కలతో చెట్లను నాటి వనాలను ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూజిఎం చంద్రశేఖర్, ఫారెస్ట్ డిపార్ట్మెంట్ డిజిఎం బానోత్ కర్ణ, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, అశోక్ రావు, వర ప్రసాద్, బ్రహ్మజీ రావు, లక్షి ్మరాజు, హన్మంత రావు, సెక్యూరిటీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా ఉంటా.. పల్లెపల్లెకు ప్రణవ్..

## కార్యక్రమంలో చెక్కుల పంపిణీ..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త;;;

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలోని గ్రామాలలో ఉన్న సమస్యలే ప్రధాన ఎజెండాగా ప్రతి గ్రామగ్రామం పర్యటించి, ప్రజల నుండి సమస్యలు అడిగి తెలుసుకుంటానని, అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటానని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ అన్నారు. సోమవారం ఇల్లందకుంట మండలంలోని రాచపల్లి, మల్లన్నపల్లి, బూజునూర్, వంతడుపుల, చిన్నకొమిటిపల్లి, టేకుర్తి పాతర్లపల్లి, బోగంపాడు, మర్రివానిపల్లి, మల్యాల, లక్ష్మాజిపల్లి, వాగోడు రామన్నపల్లి, కనగర్తి, శ్రీరాములపల్లి గ్రామాలలో ప్రణవ్ సుడిగాలిలా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామాలలో నాయకులు, గ్రామస్తులు, కార్యకర్తలతో కలిసి సమావేశాలు ఏర్పాటు చేసారు. గ్రామాలలో సమస్య పరిష్కారంలో ఎక్కడ రాజీ పడవద్దని, సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ప్రణవ్ అన్నారు. పల్లెపల్లెకు ప్రణవ్ కార్యక్రమంలోభాగంగా సిఎంఆర్ఎఫ్ చెక్కులను ఆరు లక్షల 28వేల విలువ చేసే 19 చెక్కులను ఆయా



గ్రామాలలోని లబ్దిదారులకు అందజేసారు. చెక్కులు తీసుకున్న లబ్దిదారులు వెంటనే ఆయా బ్యాంకులలోని వారి ఖాతాలలో డిపాజిట్ చేసుకోవాలని ప్రణవ్ విజ్ఞప్తి చేసారు. అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ రేపు జరగబోయే స్థానిక ఎన్నికలలో అనుసరించవల్సిన వ్యూహాలపై దిశ నిర్దేశం చేసారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి, రెండు సంవత్సరాలు పూర్తి కావస్తుందని, ఈ రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు, సబ్బండ వర్గాల ప్రజలకు అండగా నిలిచిందన్నారు. గ్రామాలలో, పట్టణాలలో 10ఏళ్ల నుండి ఇందిరమ్మ ఇండ్లు ఉచిత సన్నడియ్యం, రుణమాఫీ, 200 యూనిట్ల ఉచితి విద్యుత్, ఆరోగ్య శ్రీ లాంటి పెంపులాంటి పథకాలు ప్రజల్లో ప్రభుత్వానికి మంచి పేరు తీసుకువచ్చిందన్నారు. అంతే కాకుండా అర్హులైన పేదలందరికి నూతన రేషన్ కార్డులు, నెంబర్ అడిషన్స్, మహిళలకు ఉచిత బస్సు పాస్ సౌకర్యం కల్పించడం కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి లబ్ది చేకురిందన్నారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఈ పథకాలన్నింటిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని ప్రణవ్ బాబు విజ్ఞప్తి చేసారు. ఎక్కడ కూడా గ్రామాలలో కోవర్టు రాజకీయాలు గ్రూప్ రాజకీయాలకు తావు లేకుండ కష్టపడి పనిచేస్తే ఐదు మండలాలలో ఎంపి, ఎమ్మెల్సీ, ఎన్నికల్లో ఏ విధంగా జిల్లాలో మొదటి స్థానంలో నిలిచిమో.. రేపు రానున్న స్థానిక పోరులో హుజురాబాద్ గడ్డపై కాంగ్రెస్ పార్టీ శ్రేణుల కృషితో కాంగ్రెస్ జెండాను ఎగురవేస్తామని ప్రణవ్‌బాబు ధీమా వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్ది కుమార్, పొనగంటి మల్లయ్య, సుంకరి రమేష్, ఎక్కటి సంజీవరెడ్డి, గూడెపు సారంగపాణి, రామారావు, అన్నం ప్రవీణ్, సాయిని రవి, రమేష్, మహిళా నాయకులు కోడెం రజితతో పాటు పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు వందలాది మంది పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి 50వేల విరాళం

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండలంలోని మర్రిపెల్లి గూడెం గ్రామ పరిధి జుజునూరిపల్లి గ్రామంలోని అభయ ఆంజనేయ స్వామి దేవాలయ నిర్మాణం, గ్రామదేవతల ప్రతిష్టాపన కార్యక్రమానికి మర్రిపల్లిగూడెం మాజీ సర్పంచ్ పోరండ్ల రజనీ రమేష్ రూ. 50 వేల 116 నిర్మాణ కమిటి సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2017 మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పరిపాలనలో తాను సర్పంచ్ గా విధులు నిర్వహిస్తున్న సమయంలో ఆంజనేయ స్వామి ఆలయానికి రూ. 12 లక్షల నిధులు ప్రభుత్వం మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు. కమిటి సభ్యులు ఆలయ నిర్మాణం కోసం చేసినటువంటి కృషి మరువలేని అన్నారు. భవిష్యత్తులో ఆలయ అభివృద్ధి కోసం తమవంతు సహాయ సహకారాలు అందజేస్తామని అన్నారు. సహకారం అందించిన మాజీ సర్పంచ్ కుటుంబ సభ్యులకు కమిటి సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# ప్రజా సౌలభ్యంకై ఇసుక రీచ్ లు ఇచ్చారు....

## అమలు మరిచారు...

వీణవంక, ప్రభాత వార్త:

అక్రమ ఇసుక రవాణా ను అరికట్టి పేద, మధ్య తరగతి ప్రజల అవసరాల కోసం ప్రభుత్వం ఇటీవల మండలములో పోతిరెడ్డిపల్లి, కొండపాక, కోర్కల్ గ్రామాల్లోని మానేరు వాగులకు ఇసుక రీచ్ లకు అనుమతి మంజూరీ చేసిన



నేటి అమలు కాలేదని మండల ప్రజలు కోరుతున్నారు. వీణవంక మండలం లోని చల్లూరు, మల్లారెడ్డి పల్లి మానేరు నుండి ఇసుక రీచ్ లు గత మూడు సంవత్సరాలుగా కొనసాగుతున్నాయి. హుజురాబాద్ డివిజన్ పరిధిలోని కేశవపట్నం, సైదాపూర్, హుజురాబాద్ మండలాల్లోని ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకొని గత జూన్ నెలలో మైనింగ్, పంచాయితీ, మినరల్ డెవలప్ అధికారులతో సమావేశం నిర్వహించి, వీణవంక మండలంలోని కొండపాక, కోర్కల్, పోతిరెడ్డిపల్లి గ్రామాలకు రీచులు మంజూరి ఇచ్చి నేటి అమలు కాక పోవడంతో ఇందిరమ్మ గృహాల దార్లు, తదితరులు ఇసుక కోసం ఇబ్బందులేదుర్కొంటున్నామని, సంబంధిత అధికారులు స్పందించి వెంటనే ఇసుక సరఫరా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

-- అక్రమ ఇసుక రవాణా కు చెక్...

వీణవంక మండలంలోని పై గ్రామాల రీచ్ ల నుండి ఎలాంటి అక్రమ ఇసుక రవాణా జరుగకుండా సిసి కెమెరాలతో పాటు రెడ్డిపల్లి చెక్ పోస్ట్ నుండి గస్తీ మొబైల్ టీం ను ఏర్పాటు చేసినట్లు మైనింగ్, రెవెన్యూ అధికారులు సోమవారం తెలిపారు.

## 156 పశువులకు టీకాలు

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలంలోని కనపర్తి గ్రామంలో గాలి కుంటు వ్యాధి నివారణ



టీకాల కార్యక్రమంలో సోమవారం 156 పశువులకు టీకాలు వేసినట్లు వీణవంక సెక్టార్ పశు వైద్యాధికారి డా. శ్రీకాంత్ తెలిపారు. కాగా ఈ కార్యక్రమం నవంబర్ 15 వరకు కొనసాగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అభిలాష్ రెడ్డి, విఎల్ఓ లు స్వప్న, భాగ్య, గోపాల్ మిత్రులు బాపు రావు, సురేష్, రాజేందర్, శంకర్ లు పాల్గొన్నారు.

# మానకొండూర్ వైన్స్ లో అక్రమ మద్యం..

మానకొండూర్: ప్రభాతవార్త :

కొత్త మద్యం దుకాణాల కేటాయింపు ముసుగులో మద్యం వ్యాపారులు అక్రమాలకు తెర లేపారు.పాత దుకాణాలను నడుపుతున్న మద్యం వ్యాపారులు విక్రయంలో వారి కోటా పూర్తి అయినప్పటికీ అక్రమంగా మద్యం దిగుమతి చేసుకుని విక్రయిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు.కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండల కేంద్రంలో ఉన్న ఓ వైన్స్ లో సోమవారం అక్రమ మద్యం డంపు చేసినట్లు విశ్వసనీయంగా తెలిసింది.మానకొండూర్ వైన్స్ కు సంబందించి కోటా పూర్తి కాగా సోమవారం మరో లోడు మద్యం దిగుమతి అయింది.దిగుమతి అయిన మద్యం గురించి ఆరా తీయగా అక్రమ మద్యాన్ని దిగుమతి చేసుకున్నట్లు తెలిసింది.అక్రమంగా మద్యం దిగుమతి చేసుకుని ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నట్లు మద్యం ప్రియులు ఆరోపిస్తున్నారు.మద్యం దుకాణంలో కొనుగోలు చేసిన రాయల్ గ్రీన్ మద్యం సీసాపై ఉన్న క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేయగా వైన్స్ కు సంబందించిన వివరాలు రావడం లేదు.అనుమానంతో మరికొన్ని సీసాలను స్కాన్ చేయగా వాటి వివరాలు రావడంతో అనుమానాలకు బలం చేకూరుతోంది.అక్రమ మద్యం దిగుమతిపై తిమ్మాపూర్ ఎక్సైజ్ అధికారులను సంప్రదించగా అధికారులు సమాధానం ఇవ్వకుండా దాటవేశారు.అక్రమ మద్యం దిగుమతిపై అధికారులు చర్యలు తీసుకోవాలని మద్యం ప్రియులు కోరుతున్నారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం

## ప్రభుత్వ మద్దతు ధర క్వింటాల్ 2400

చిగురుమామిడి, ప్రభాత వార్త :

చిగురుమామిడి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర మార్క్ ఫెడ్ కరీంనగర్ జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ ఆధ్వర్యంలో మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాన్ని హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ జంగ వెంకటరమణా రెడ్డి గార్లు కలిసి సంయుక్తంగా ప్రారంభించారు. వీరు మాట్లాడుతూ మొక్క జొన్నలు



నాణ్యత ప్రమాణాల ఆధారంగా ఎండబెట్టి, పూర్తిగా శుభ్ర పరిచి ప్రభుత్వ కేంద్రానికి తీసుకు వచ్చి కనీస మద్దతు ధర క్వింటాలు ఒక్కంటికి రూ :2400 పొందాలన్నారు. కేంద్ర నిర్వాహకులు రాగుల శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ రైతు పట్టా పాస్ బుక్,ఆధార్ కార్డు,బ్యాంకు ఖాతా జిరాక్స్ పత్రాల తో బాటు పంట ధ్రువీకరణ పత్రం కూడా వెంట తీసుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎం రమేష్, ఎంపీడీఓ టీ విజయ్ కుమార్, ఎం ఏ వో మల్లేశం, ఎస్సై ఆర్ సాయికృష్ణ, నాయకులు చిటుమల్ల శ్రీనివాస్, చిటుమల్ల రవీందర్, పూల లచ్చిరెడ్డి, ముద్రకోల రాజయ్య, పుదరి వేణు గోపాల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, సింగిల్ విండో డైరెక్టర్లు, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు. మొక్కజొన్నల కొనుగోలు కేంద్రం ఏర్పాటు పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ యొక్క కేంద్రం మండలం లోని పదిహేడు గ్రామాలలో ఉన్న రైతులు వినియోగించుకోవటానికి అనుకూలంగా ఉండబోతుంది.

# ఘనంగా వడ్లూరు విజయ్ కుమార్ జన్మదిన వేడుకలు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

హుజురాబాద్ మొదటి మున్సిపల్ చైర్మన్ గా పని చేసిన వడ్లూరు విజయ్ కుమార్ సేవలు అద్వితీయమని మానవ విలువల పరిరక్షణ జాతీయ అధ్యక్షులు, ప్రజాకవి నాగుల సత్యం గౌడ్ అన్నారు. సోమవారం హుజురాబాద్ పట్టణంలోని అవంతి కన్వెన్షన్ హాల్ లో మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్లూరు విజయ్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు తినిపించారు. ఆయనను శాలువాతో సత్కరించి జ్ఞాపికను బహుకరించారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ హుజురాబాద్ పట్టణాన్ని అందరి సహకారంతో సుందరంగా తయారు చేశానని అన్నారు. తన హయాంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్మన్ గా హుజురాబాద్ పట్టణాన్ని ఎంతో అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే మంచి పేరు తెచ్చుకోవడం గర్వకారణం పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు రుద్రారపు రామచంద్రం, సిపిఐ నాయకులు శ్రావణ్, మలుగూరి ప్రభాకర్, బొడ్డు సంజయ్, తునికి వసంత్, నందగిరి శ్రీనివాస్, బాబురావు, వెంకటస్వామి, సాయిల రాజు, జడల సమ్మయ్య, బండ నవీన్, ఇప్పలపల్లి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభను విజయవంతం చేయండి

*నేలకోండపల్లి, అక్టోబర్ 27 ప్రభాతవార్త:*

సిపిఐ శతాబ్ది వేడుకల సందర్భంగా డిసెంబర్ 26న ఖమ్మం లో జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాడనికి పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నాటి భానుప్రసాద్ పిలుపు నిచ్చారు. సోమవారం నేలకొండపల్లి లోని కర్నాటి కృష్ణయ్య భవన్ నందు సిపిఐ మండల కౌన్సిల్ , ముఖ్య కార్యకర్తల సమవేశంను రాయల



మాధవరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో భానుప్రసాద్ మాట్లాడుతూ సిపిఐ వందేండ్ల చరిత్రను, నిర్వహించిన ఉద్యమాలను చేపట్టిన ప్రజా పోరాటాలను వాడవాడలో, గడప గడపకు తీసుకెళ్లాలన్నారు. యువతరంలో ఉద్యమ స్ఫూర్తిని రగిలించడమే శతాబ్ది ఉత్సవాల ముగింపు లక్ష్యమన్నారు. అఖిలభారత స్థాయి సిపిఐ 100 ఏళ్ల ముగింపు ఉత్సవాలను మన ఖమ్మం లో నిర్వహించుకోవడం మనందరి అదృష్టమని అన్నారు. డిసెంబర్ 26న జరిగే శతాబ్ది ఉత్సవాలు ముగింపు సభకు అన్ని వర్గాల ప్రజలు హాజరై చరిత్రలో నిలిచిపోయేలా విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో మండల సిపిఐ కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు, జిల్లా కౌన్సిల్ సభ్యులు కనకబండి సీతారాములు, మండల సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్, కార్యవర్గ సభ్యులు కర్నాటి నళిని రాణి, పాలపాటి అశోక్, కౌన్సిల్ సభ్యులు పోలంపల్లి నారాయణ, చావా గణపతి, తమ్మిశెట్టి మమత, ఎస్.కె సత్తార్, వల్లాల కృష్ణ, బాలిన కృష్ణంరాజు, అలేటి మహేష్, మేకల పుల్లయ్య, కాశాబోయిన అయోధ్య తదితరులు పాల్గొన్నారు.

## కవి వీరబాబుకు మాతృ భాషాశ్రీ సేవా పురష్కారం

*నేలకొండపల్లి, అక్టోబర్ 27 ప్రభాతవార్త:*



అనాసాగారం గ్రామానికి చెందిన కవి చిలకబత్తిన వీరబాబుకు తెలుగు మాతృ భాషా శ్రీ సేవా పురష్కారంను అందించారు. తెలుగు కళారత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ, తెలుగు బాష కల్చరల్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ కవి సమ్మేళనంను నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో చిలకబత్తిన వీరబాబుకు అవార్డును అందించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జీ తుంబూరు దయాకర్ రెడ్డి, నిర్వహకులు ఉషారాణి, యం.వి.రత్నం తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులకు సవాలుగా మారిన అక్రమ ఇసుక రవాణా

*వీణవంక, ప్రభాత వార్త:*

వీణవంక మండలంలోని కొండపాక మానేరు వాగు నుండి అదే గ్రామానికి చెందిన ట్రాక్టర్ల యజమానులు రోజుకు వందల ట్రిప్పులు తరలిస్తూ అమ్మి సొమ్ము చేసుకొంటున్న ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతున్న వాటిని పట్టుకోవడంలో పోలీసులు గస్తీ తిరుగుతున్న దొరకపోవడం పోలీసులకు సవాలుగా నిలిచిందని ప్రజలు చర్చించుకుంటున్నారు.

## ప్రతి విద్యార్థి చదవాలి..

### కార్యక్రమం ప్రారంభించిన ఎంఈవో

*కూసుమంచి, అక్టోబర్ 27 (ప్రభాతవార్త) :*

ప్రతి విద్యార్థి చదవాలి (ఎవ్రీ ఛైల్డ్ రీడ్స్) కార్యక్రమాన్ని కూసుమంచి మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో ఎంఈవో బీవీ రామాచారి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ..ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రాష్ట్రంలోని ప్రభుత్వ




పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియంలో విద్యాబోధన చేస్తుందన్నారు. ప్రతి విద్యార్థి తమలోని సామర్థ్యము బయటికి చదవగలిగితేనే వారికి ఉపయోగం అన్నారు. కొద్దిమంది విద్యార్థులు ముభావస్వభావంతో ఉండడం వల్ల వారి భావాలు వ్యక్తపరచడంలో ఇబ్బందులు తలెత్తుతాయన్నారు. విద్యార్థిదశలోనే ప్రభుత్వం అందిస్తున్న ఉచిత ఇంగ్లీష్ మాధ్యమంలో బయటికి చదవగల గాలన్నారు. అప్పుడే వారిలోని లోపాలు, నైపుణ్యత ఉపాధ్యాయులకు తెలుస్తుందన్నారు. అప్పుడు వారిలో లోపం సరిచేయడానికి అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు టీ భాస్కర్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, హైస్కూల్ ఉపాధ్యాయులు బీ బాబూరావు, సీఆర్పీలు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి నృత్య పోటీలలో ప్రసంగి డాన్స్ స్టూడియో ఘన విజయం

*జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:*

సన్‌షైన్ కల్చరల్ అకాడమీ 25వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన రాష్ట్ర స్థాయి నృత్య పోటీలలో జమ్మికుంటకు చెందిన ప్రసంగి డాన్స్ స్టూడియో అండ్ ఫిట్‌నెస్ సెంటర్ విద్యార్థులు అద్భుత ప్రతిభను



ప్రదర్శించి పలు విభాగాలలో విజయాలను సాధించారు. ప్రసంగి, స్నికితలు కలిసి ప్రదర్శించిన సీనియర్ డ్యూయెట్ నృత్యం ప్రథమ బహుమతిని సాధించారు. అదే విధంగా స్నికిత పాల్గొన్న జూనియర్ సోలో డాన్స్ విభాగంలో ద్వితీయ బహుమతితో పాటు నగదు బహుమతి ని కూడా అందుకుంది. అకాడమీ డైరెక్టర్ గజ్జెల ధర్మేందర్ విజేతలను అభినందిస్తూ, యువ కళాకారులు సాంస్కృతిక రంగంలో ప్రతిభను మరింత అభివృద్ధి చేసుకోవాలని ప్రోత్సహించారు. జమ్మికుంట న్యూ మిలీనియం స్కూల్ చైర్మన్ ముసిపట్ల తిరుపతి రెడ్డి, ప్రిన్సిపాల్‌లు వరుణ్ రెడ్డి లియాప్రసంగి, నాట్య ప్రసంగి బృందాలకు ఈ విజయంపై హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

## బొల్లెపెల్లిలో అంగడి ప్రారంభం

*గూడూరు, అక్టోబర్ 27, ప్రభాతవార్త*

మండలంలోని బొల్లెపెల్లి గ్రామంలో ఇక నుండి కూరగాయల అంగడి కొనసాగనుంది. ఈ గ్రామంలో ప్రతి సోమవారం అక్కడి బస్టాండ్ సెంటర్‌లో కూరగాయల అంగడి నిర్వహించేందుకు గ్రామస్తుల ఆధ్వర్యంలో నిర్ణయించినట్లు గ్రామానికి చెందిన కృష్ణనాయక్ తెలిపారు. ప్రతి సోమవారం పలు ప్రాంతాల నుండి వచ్చే వ్యాపారులు వివిధ రకాల కూరగాయలను విక్రయిస్తారని, అంగడిని అభివృద్ధి చేసుకోవడానికి గ్రామ ప్రజలు సహకరించాలని కృష్ణానాయక్ కోరారు.

## నానో యూరియా పై రైతులకు అవగాహన

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*

హుజురాబాద్ మండలం కనుకుల గిద్ద గ్రామంలో సోమవారం నానో యూరియా వాడకం పై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సదస్సులో హుజురాబాద్ ఏడిఏ జి. సునీత, కృషి విజ్ఞాన కేంద్రం



ప్రధాన శాస్త్రవేత్త వెంకటేశ్వర రావు లు మాట్లాడుతూ రైతులు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానానికి తమ యొక్క అనుభవాన్ని జోడించి పంట సాగు చేస్తే మంచి ఫలితాలు పొందగలరని అన్నారు. పచ్చి రొట్ట ఎరువులు, నానో యూరియా వాడటం వలన రసాయన ఎరువులు అధిక మోతాదు వాడకుండా ప్రతి రైతు మంచి దిగుబడి సాధించవచ్చని తెలిపారు. ఖరీఫ్ పంటలో రైతులు యూరియా కొరత ఏర్పడినప్పుడు నానో యూరియా ను రైతులు విరివిగా వాడారని, దాని యొక్క ఫలితాలు ఆశాజనకంగా ఉన్నాయని, రైతులందరూ కూడా నానో యూరియా తమ యొక్క పంట కాలంలో వాడి మంచి ఫలితాలు సాధించాలని అన్నారు. ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారి సిహెచ్. భూమి రెడ్డి, ఇఫ్కో సంస్థ తెలంగాణ రాష్ట్ర మేనేజర్ కృపాశంకర్, ఇఫ్కో సేల్స్ మేనేజర్ బాలాజి, ఏఈఓ అనూష, రైతులు పాల్గొన్నారు.

## నిబంధనలు అతిక్రమించి ఆసుపత్రి నిర్మించొద్దు

*కొత్తగూడ, అక్టోబర్ 27, ప్రభాతవార్త*

నిబంధనలను అతిక్రమించి 30 పడకల ఆసుపత్రిని నిర్మించొద్దని తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు ఈక విజయ్ కుమార్ అన్నారు. సోమవారం కొత్తగూడలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగూడ కు మంజూరు చేసిన 30పడకల ఆసుపత్రిని హెచ్ డబ్ల్యు ఓ నిబంధన ల ప్రకారం జనావాసాల్లో, ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, మార్కెట్ పరిసర ప్రాంతాల్లో నిర్మాణం చేయకుండా ప్రత్యేక ప్రాంతం లో నిర్మాణం చేయాలని అన్నారు. నిబంధనలు పట్టించుకోకుండా మండల అధికారులు ప్రజల ఆరోగ్యంతో చలగాటం ఆడే విధంగా చర్యలు చేపట్టారని, ఆసుపత్రికీ వచ్చే రోగుల బారినుండి ఆయా ప్రాంతాలలో సంచరించే జనాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాల్సిన అధికారులే ఆ ఆలోచన చేయకుండా ఆసుపత్రిని హెచ్ డబ్ల్యు ఓ నిబంధనలకు విరుద్ధంగా అంగడి గ్రౌండ్ లో నిర్మాణం చేయడం కోసం శంకుస్థాపన చేశారని అన్నారు. మంత్రి సీతక్క కు తప్పుడు సమాచారం ఇచ్చి మండల అధికారులు ఇష్టా రాజ్యాంగా వ్యవహరించారని, ఇక్కడ ఆసుపత్రి నిర్మాణం చేస్తే ఇక్కడ నివాసం ఉంటున్న విద్యార్థి నీ, విద్యార్థులు,అధికారులు ఆసుపత్రి కి వచ్చే రోగులతో తీవ్రమైన ఇబ్బందులను ఎదురుకుంటారని, ఆసుపత్రిని వేరే చోటకు మార్పు చేసి నిర్మాణం చేపట్టాలని అన్నారు. రమేష్, కుంజ సతీష్, వజ్జ జయందర్, ప్రదీప్ , సంతోష్ లు పాల్గొన్నారు.

## ఉన్నతపాఠశాలను సందర్శించిన ఎమ్మీఓ

*గూడూరు, అక్టోబర్ 27, ప్రభాతవార్త*

గూడూరు బాలుర ఉన్నత పాఠశాలను ఎమ్మీఓ రవికుమార్ సోమవారం సందర్శించారు. పాఠశాల ప్రాంగణంలో ఉన్న పాతబావిబొంద నుండి వస్తున్న నీటి వరద కారణంగా ప్రాంగణం బురదమయంగా మారి మూడు మాసాలుగా ఉపాధ్యాయులు, విద్యార్థులు పడుతున్న ఇబ్బందుల నేపథ్యంలో సోమవారం 'వార్త' దినపత్రికలో 'ఈ దుస్థితిని పట్టించుకునే వారే లేరా!?' అన్న శీర్షికన ప్రచురితమైన కథనానికి స్పందించిన ఎమ్మీఓ అదేరోజు పాఠశాలను సందర్శించి అక్కడ నెలకొని ఉన్న పరిస్థితి పరిశీలించారు. బురదమయంగా మారిన ప్రాంగణం వల్ల తాము, విద్యార్థులు పడుతున్న ఇబ్బందుల గురించి ఉపాధ్యాయులు ఈ సందర్భంగా ఎమ్మీఓకు వివరించారు. అనంతరం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ ప్రాంగణంలో ఉన్న పాతబావి బొందను పూడిస్తే తప్ప ఈ సమస్య పరిష్కారమయ్యే పరిస్థితి లేదని, అవసరమైన చర్యల నిమిత్తం ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తామని తెలిపారు. ఈలోగా తాత్కాలిక చర్యల నిమిత్తం పంచాయతి ప్రత్యేకాధికారిని సంప్రదించాలని పాఠశాల హెచ్ఎంకు సూచించినట్లు ఎమ్మీఓ తెలిపారు.